PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD

ఆంధ్రపత్రిక

FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO.

ANDHRA PATRIKA - Regd. No. H/HD 221 — Licenced to post -Without prepayment — హైదరాబాదు — శుక్రవారం — 18-11-83 — సంపుటం: 70 — సంచిక: 224 — పుటలు: 8 — వెల: 50 పైసలు: — ★ HYDERABAD EDITION

ఆంధ్రపత్రిక
చందా వివరాలు

	ఏజెంటు ద్వారా రూ. పై.	రోజు ద్వారా రూ. పై.
1 మాసం	15-40	17-30
3 మాసములు	46-20	51-90
6 మాసములు	92-40	103-80
1 సంవత్సరం	184-80	207-60

చేప పిల్లలు అమ్మకము
మా వద్ద బొచ్చె, రాగండి (రాహు) 3" నుండి 5" వరకు మరియు విన్న సైజులవి లభించును.
వివరములకు:
R. V. ఫిషరీస్, గోనెపాడు,
కైకలూరు తాలూకా, పిన్: ఆఫీసు: 127 కైకలూరు.
నివాసం: 57 కలిదిండి

రాచమర్యాదలతో బ్రిటిష్ రాజదంపతులకు స్వాగతం

భారతదేశం ప్రగతికి ఎలిజబెత్ రాణి ప్రశంస

న్యూఢిల్లీ, నవంబర్ 17: బ్రిటిష్ రాణి ఎలిజబెత్ ఎనిమిదోరోజుల భారత పర్యటన గురువారం ప్రారంభమైంది. భారత ప్రజలు తనకు ఇచ్చిన అద్భుతమైన స్వాగతాన్ని చూసిన తరువాత ఆమె అనందించారు.

గురువారం మధ్యాహ్నం రాణి, తన భర్త ఫిలిప్ రాజకుమారుతోటి విమానం నుంచి దిగినప్పుడు వారికి అక్షరాలా రాజమర్యాదలే జరిగాయి. కప్పు మిరుమిట్లు గొలిపే స్వాగతమే లభించింది.

బ్రిటిష్ రాజదంపతులు మన దేశంలో రెండోరోజు అర్మాటం లేకుండానే గడిపిన అనంతరం ప్రధాని శ్రీమతి గాంధీ రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళి ఎలిజబెత్ రాణిని కలుసుకున్నారు, రాణి ద్వారంవరకు వచ్చి ఆమెకు స్వాగతం పలికారు. కొద్దినిముషాలు ముచ్చటించుకున్న అనంతరం ఇరువురు మొగల్ గార్డెన్‌లోకి వచ్చి ఫోటోగ్రాఫర్ల సౌకర్యం కోసం నిలబడ్డారు. వర్షాల అనంతరం వారు తిరిగి మొగల్ గార్డెన్‌లో కొద్దిసేపుతిరిగారు. ఈ సమయంలో ఫిలిప్ రాకుమారుడు సువిశాలమైన మొగల్ గార్డెన్‌లోనే బాహ్యాళికి వెళ్ళివచ్చారు.

రాత్రికి రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ రాణి గౌరవార్థం రాష్ట్రపతి భవన్‌లో విందు చేశారు. శాంతి, అవగాహన, సహకార సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా వినిపించడానికి ఉభయదేశాలు కలిసి పనిచేయాలని రాష్ట్రపతి, బ్రిటిష్‌రాణి ఈ సందర్భంగా తమ ప్రసంగాల్లో చెప్పారు.

రాష్ట్రపతి తన ప్రసంగంలో ద్వైపాక్షిక సంబంధాల గురించి, అంతర్జాతీయ పరిస్థితి గురించి కూడా ప్రస్తావించగా, బ్రిటిష్ రాణి తన ప్రసంగంలో ఇరుదేశాల మధ్య గల చారిత్రిక సంబంధాలు, వాటిని మరింత పటిష్టం చేయవలసిన అవశ్యకత గురించే ప్రధానంగా పేర్కొన్నారు.

ఎలిజబెత్ రాణి 22 ఏళ్ళక్రితం తాను కామన్‌వెల్త్ ప్రెస్ యూనియన్ ప్రతినిధులను కలుసుకునేందుకు ఏర్పాటు చేసిన విందుకు హాజరైనవుడు రాజదంపతులు విలేకరులతో ఎట్టి బెట్టూలేకుండా కలిసి మాట్లాడారు. ఒక్కొక్క విలేకరిని పేరుపేరున వారికి పరిచయం చేశారు 1961 నం. లో తాము భారతదేశం సందర్శించిన నాటి సంగతులను, భారత దేశంతో తమకున్న అనుభవాన్ని ఎలిజబెత్‌రాణి గుర్తు చేసుకున్నారు.

బ్రిటిష్ రాజదంపతులు రాష్ట్రపతిని కలుసుకుని అరగంటసేపు గడిపిన అనంతరం ప్రధాని శ్రీమతి గాంధీ రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళి ఎలిజబెత్ రాణిని కలుసుకున్నారు, రాణి ద్వారంవరకు వచ్చి ఆమెకు స్వాగతం పలికారు. కొద్దినిముషాలు ముచ్చటించుకున్న అనంతరం ఇరువురు మొగల్ గార్డెన్‌లోకి వచ్చి ఫోటోగ్రాఫర్ల సౌకర్యం కోసం నిలబడ్డారు. వర్షాల అనంతరం వారు తిరిగి మొగల్ గార్డెన్‌లో కొద్దిసేపుతిరిగారు. ఈ సమయంలో ఫిలిప్ రాకుమారుడు సువిశాలమైన మొగల్ గార్డెన్‌లోనే బాహ్యాళికి వెళ్ళివచ్చారు.

రాత్రికి రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ రాణి గౌరవార్థం రాష్ట్రపతి భవన్‌లో విందు చేశారు. శాంతి, అవగాహన, సహకార సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా వినిపించడానికి ఉభయదేశాలు కలిసి పనిచేయాలని రాష్ట్రపతి, బ్రిటిష్‌రాణి ఈ సందర్భంగా తమ ప్రసంగాల్లో చెప్పారు.

రాష్ట్రపతి తన ప్రసంగంలో ద్వైపాక్షిక సంబంధాల గురించి, అంతర్జాతీయ పరిస్థితి గురించి కూడా ప్రస్తావించగా, బ్రిటిష్ రాణి తన ప్రసంగంలో ఇరుదేశాల మధ్య గల చారిత్రిక సంబంధాలు, వాటిని మరింత పటిష్టం చేయవలసిన అవశ్యకత గురించే ప్రధానంగా పేర్కొన్నారు.

ఎలిజబెత్ రాణి 22 ఏళ్ళక్రితం తాను కామన్‌వెల్త్ ప్రెస్ యూనియన్ ప్రతినిధులను కలుసుకునేందుకు ఏర్పాటు చేసిన విందుకు హాజరైనవుడు రాజదంపతులు విలేకరులతో ఎట్టి బెట్టూలేకుండా కలిసి మాట్లాడారు. ఒక్కొక్క విలేకరిని పేరుపేరున వారికి పరిచయం చేశారు 1961 నం. లో తాము భారతదేశం సందర్శించిన నాటి సంగతులను, భారత దేశంతో తమకున్న అనుభవాన్ని ఎలిజబెత్‌రాణి గుర్తు చేసుకున్నారు.

బ్రిటిష్ రాజదంపతులు మన దేశంలో రెండోరోజు అర్మాటం లేకుండానే గడిపిన అనంతరం ప్రధాని శ్రీమతి గాంధీ రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళి ఎలిజబెత్ రాణిని కలుసుకున్నారు, రాణి ద్వారంవరకు వచ్చి ఆమెకు స్వాగతం పలికారు. కొద్దినిముషాలు ముచ్చటించుకున్న అనంతరం ఇరువురు మొగల్ గార్డెన్‌లోకి వచ్చి ఫోటోగ్రాఫర్ల సౌకర్యం కోసం నిలబడ్డారు. వర్షాల అనంతరం వారు తిరిగి మొగల్ గార్డెన్‌లో కొద్దిసేపుతిరిగారు. ఈ సమయంలో ఫిలిప్ రాకుమారుడు సువిశాలమైన మొగల్ గార్డెన్‌లోనే బాహ్యాళికి వెళ్ళివచ్చారు.

రాత్రికి రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్ రాణి గౌరవార్థం రాష్ట్రపతి భవన్‌లో విందు చేశారు. శాంతి, అవగాహన, సహకార సందేశాన్ని ప్రపంచవ్యాప్తంగా వినిపించడానికి ఉభయదేశాలు కలిసి పనిచేయాలని రాష్ట్రపతి, బ్రిటిష్‌రాణి ఈ సందర్భంగా తమ ప్రసంగాల్లో చెప్పారు.

రాష్ట్రపతి తన ప్రసంగంలో ద్వైపాక్షిక సంబంధాల గురించి, అంతర్జాతీయ పరిస్థితి గురించి కూడా ప్రస్తావించగా, బ్రిటిష్ రాణి తన ప్రసంగంలో ఇరుదేశాల మధ్య గల చారిత్రిక సంబంధాలు, వాటిని మరింత పటిష్టం చేయవలసిన అవశ్యకత గురించే ప్రధానంగా పేర్కొన్నారు.

ఎలిజబెత్ రాణి 22 ఏళ్ళక్రితం తాను

విమానాశ్రయంలో అధికార లాంఛనాలు పూర్తయ్యాక రాణి, కారులో రాష్ట్రపతి భవన్‌కు బయల్దేరి వెళ్ళారు. రాష్ట్రపతి భవనంలోని ద్వారకా మండిరంలో ఆమె బస చేశారు.

పాలం విమానాశ్రయం నుండి రాష్ట్రపతి భవన్ వరకు 16 కిలోమీటర్ల రోడ్డు పొడవునా స్వాగత తోరణాలతో అందంగా అలంకరించారు. కొన్ని ప్రధాన మార్గాలలో భారత త్రివర్ణ పతాకం పళ్ళకాన్ యూనియన్ జాక్‌ను ఎగురవేశారు.

తెలుపు నీలం కలిసిన మూడు నక్షత్రాల ప్రత్యేకజెట్ విమానం "ఆస్ట్రేలియా"లో బ్రిటిష్ రాణి వచ్చారు. ఆమె పువ్వుల డిజైన్లు ఉన్న తెల్లని దుస్తులు ధరించారు, తలపై టోపీ ఉన్నది.

ఆమెకు స్వాగతంగా 21 తుపాకులు పేల్చారు. త్రివిధదళాల వారు గౌరవ విన్యాసం జరిపారు.

గౌరవవిన్యాసాన్ని తిలకించాక ఆమె ప్రముఖులు పరిచయం చేయబడే భవనానికి వెళ్ళారు. అక్కడ మంత్రులు, శ్రీ రాజీవ్‌గాంధీ, ఇతర పార్లమెంటు సభ్యులు, దౌత్యవర్గాల వారు రాణికి, ఆమె భర్తకు పరిచయం చేయబడ్డారు.

ఈ కార్యక్రమం 20 నిముషాలసేపు పట్టింది. తర్వాత ఆమె కారులో రాష్ట్రపతి శ్రీ జైల్‌సింగ్‌తో కలిసి రాష్ట్రపతి భవన్‌కు వెళ్ళారు.

స్వాగతతోరణాలతోపాటు దేనట్లు రాజదంపతుల కాలూరు పెద్ద ఫోటోలు త్రోవ అంతటా అలంకరించబడి ఉన్నాయి.

ఈ రోజు ఢిల్లీలో ఎండగా, ఒక్కొక్కసారి ఉక్కపోస్తూ ఉన్నది. మధ్యాహ్నం 12 గంటలకు బయలుదేరుముందు ప్రధాని, రాజీవ్‌తో కలసి కారులో విమానాశ్రయానికి వచ్చారు.

పట్టపగలే ఢిల్లీలో బాంకు దోపిడి

న్యూఢిల్లీ, నవంబర్ 17: గురువారం మధ్యాహ్నం యిక్కడ దక్షిణ ఢిల్లీలోని పంజాబ్ నేషనల్ బాంకు సర్వోదయ ఎన్‌క్లేవ్ బ్రాంచి నుండి రు 7 లక్షలు ఎత్తుకుపోయి యువకులు 8 నిముషాల్లో పోలీసుకోయారు.

లేలికపసుపువర్ణంగు కారులో వీరు వచ్చారు. కొందరు కారులో కూర్చుని వుండగా, నలుగురు కారుదిగి వెళ్లారు.

బాంకు తలుపుల వద్దవున్న గార్డు మణిరామ్‌ను ఒకడు పిస్టల్ పిడెపతో పొడిచినాడు. దరిమిలా గార్డును బాంకులోపలికి ఈడ్చుకు పోయారు. ఒకడు బాంకు తలుపును కొద్దిగా తెరచి అక్కడే కాపలా నిలబడ్డాడు.

తక్కినవారు బాంకు లోపలికి వెళ్లి గార్డువద్ద నుండి లాక్కున్న 12 బోర్ డబుల్ బ్యారెల్ తుపాకితో బెదిరించి బాంకు సిబ్బంది నందరిని ఒక మూల కూర్చోబెట్టారు. వారిని ఒకడు కాపలా కాస్తుంటే తక్కిన ఇద్దరు క్యాషియర్‌ను క్యాష్ కౌంటర్ వద్దకు, సేఫ్‌వద్దకు తీసుకుపోయారు. క్యాష్‌కౌంటర్‌నుండి రు.1,69,500 వీడుజానుండి రు. 5,30,506 లు తీసుకున్నారు. రు. 118-50 పైసల విలువచేసే స్టాంపులు కూడా తీసుకున్నారు.

దోపిడి సమయంలో బాంకుకు వచ్చిన ఖాతాదార్లందరిని కూడా ఒక మూలన కూర్చోబెట్టి "నోరు మూసుకుని ఏడి వుండండి" అని బెదిరించారు.

అతిత్వరగా దోపిడీకార్యక్రమం జరిపి ముగించుకుని ఐయటకువెళ్లి తలుపులు వేసి ఐయటినుండి గడియపెట్టి కారులో వెళ్లిపోయారు. దరిమిలా కొద్ది క్షణాలకు బాంకుకు వచ్చిన ఒక స్త్రీ తలుపు తీసింది.

సీనియర్ పోలీసు అధికారులు బాంకు వద్దకువెళ్ళి చూచారు. దక్షిణ ఢిల్లీ పోలీసులంతా ఎలిజబెత్ రాణికి భద్రతా ఏర్పాటుమీద డ్యూటీలో వుండిగా ఈ దోపిడీ జరిగింది.

భర్తను చంపిన భార్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 17: రామచంద్రాపురం పోలీస్‌స్టేషన్ పరిధిలో కొండాపూర్ గ్రామంలో బ్రదుర్గన్ (35) అనే వ్యక్తిని అతని భార్య, ఆమె ప్రియుడు కలసి నేటి తెల్లవారుజామున గొడ్డలితో గాయపరచి హత్య చేశారు.

శ్రీ దుర్గన్ భార్య శ్రీమతి మురుగన్ (18) కు అదే గ్రామానికి చెందిన ఏసియన్ అనే 20 ఏళ్ళ యువకుడితో అక్రమ సంబంధం ఉన్నట్లు పోలీసులద్వారా తెలిసింది.

ఈ రెండు కుటుంబాలు పీ హోరు రాష్ట్రంనుండి ఏడాదిక్రితంవచ్చి కుందా పూర్ గ్రామంలో స్థిరపడ్డారు.

శ్రీ దుర్గన్, అతని భార్య గతరాత్రి గొడవపడినట్లు తెలుస్తోంది. దానితో గ్రామస్థ మురుగన్ తన భర్తను తన ప్రియుడి సహాయంతో హత్య చేసినట్లు తెలిసింది.

సదరు నిందితులను పోలీసులు అరెస్టు చేశారు. పోలీసు డెప్యూటీ సూపరింటెండెంటు శ్రీ దొరస్వామిరెడ్డి ఆధ్వర్యంలో రామచంద్రాపురం పోలీసు కనస్టేబుళ్ళు శ్రీ వెంకటరెడ్డి, సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ అశోక్ వర్మన్‌రెడ్డి తదుపరి దర్యాప్తు చేస్తున్నారు.



పంజాబ్‌లో సాయుధ దళాల ప్రత్యేక అధికారాలసక్రమవినియోగం: సేఠీహామీ

న్యూఢిల్లీ, నవంబరు 17: పంజాబ్, చండీఘర్ కేంద్ర పాలిత ప్రాంతాలను దళ్లోలిన ప్రాంతాలుగా ప్రకటిస్తూ, పంజాబ్‌లోని తీవ్రవాదుల దౌర్జన్య కార్యకలాపాలను ఎదుర్కొనేందుకు సాయుధ దళాలకు ప్రత్యేక అధికారాలు యిస్తూ రాష్ట్రపతి జారీచేసిన ఆర్డినెన్సు స్థానే ప్రతిపాదించిన మూడు బిల్లులను లోక్‌సభ గురువారం ఆమోదించింది.

ఈ బిల్లులపైన, వాటిని వ్యతిరేకిస్తు సి. పి. ఐ. సభ్యులు ప్రతిపాదించిన తీర్మానాలపైన మూడుగంటలు జరిగిన చర్చకు సమాధానమిస్తూ, దౌర్జన్య కార్యకలాపాలను అంత మొందించేందుకు గత్యంతరం లేక ప్రభుత్వం ఈ చర్యలు తీసుకోవలసి వచ్చిందని దేశీయాంగమంత్రి శ్రీ సేఠీ చెప్పారు

సాయుధ దళాలకు, పోలీసులకు యిచ్చబడిన ప్రత్యేక అధికారాలను అతి జాగ్రత్తగా, నిష్పక్షపాతంగా కనియోగించడం జరుగుతుందని మంత్రి సభ్యులకు హామీ యిచ్చారు. మూడు బిల్లులు చాలా చిన్న చర్యలన్నారు.

స్వర్ణదేవాలయంలోనూ, నానక్‌నివాస్‌లోనూ తీవ్రవాదులు దాచుకున్నారా అన్న విషయం చూడటానికి ఒక సంఘాన్ని నియమించాలన్న ప్రభుత్వ ప్రతిపాదనకు శిరోమణి గురుద్వారా శ్రీ బంధక్ కమిటీ నుండి ఇంతవరకూ ఎలాంటి సమాధానం రాలేదు.

దేశీయాంగమంత్రి శ్రీ పి. సి. సేఠీ ఈ విషయాన్ని రాజ్యసభ ప్రశ్నోత్తరాల సమయంలో వెల్లడించారు.

శ్రీ బంధక్ కమిటీకి చెందిన అయిదుగురు సభ్యులతోనూ మత సంస్థలతో సంబంధం లేని మరో అయిదుగురు సిక్కులతోనూ, మొత్తం 10 మంది సభ్యులతో ఈ బృందాన్ని ఏర్పాటుచేయాలని ప్రభుత్వం ప్రతిపాదించింది.

నేరస్థులుగా ప్రకటించబడిన 45మంది స్వర్ణదేవాలయంలోనూ, నానక్ నివాస్‌లోనూ దాక్కున్నారని శ్రీ సేఠీ రాజ్యసభకు తెలియచేశారు. వారి పేర్లుకూడా వెల్లడించారు.

ఈ 45 మంది జాబితాలో సిక్కు నాయకుడు శ్రీ జర్నైల్‌సింగ్ బిద్రన్‌వాలా పేరు లేదేమని ప్రశ్నించగా, అయనను యింతవరకూ ఏ కోర్టూ నేరస్థునిగా ప్రకటించలేదని శ్రీ సేఠీ అన్నారు. నేరస్థునిగా ప్రకటించవలసిందే కోర్టేనని ఆయన స్పష్టం చేశారు.

బింద్రన్‌వాలేను నేరస్థునిగా ప్రకటించవలసిందని ప్రభుత్వం ఏ కోర్టునైనా కోరిందా అన్న ప్రశ్నకు శ్రీ సేఠీ జవాబివ్వలేదు.

సిక్కుల మతవిశ్వాసాలను గౌరవించే నిమిత్తం స్వర్ణదేవాలయంలో ప్రవేశించరాదన్న ప్రభుత్వం నిర్ణయించిందనీ, అయితే ప్రవేశాన్ని నిరోధించేచట్టం ఏమీలేదని ఆయన అన్నారు.

తీవ్రవాదులను వెనుకనుండి నడిపిస్తున్నదెవరో ప్రభుత్వానికి తెలుసా అందుకు సంబంధించిన పూర్తి సమాచారం ప్రభుత్వంవద్ద వుందా అని శ్రీ కృష్ణసింగ్ ప్రశ్నించారు. ఈ సందర్భంగా ఆయన అమర్‌జిత్ కౌర్, తల్‌విందర్ సింగ్‌ల పేర్లను ప్రస్తావించారు.

తల్‌విందర్ సింగ్ పశ్చిమ జర్మనీలో వున్నారనీ, ప్రభుత్వం అతన్ని యిక్కడికి తీసుకువచ్చాలనుకుంటుందనీ

పశ్చిమజర్మనీలోని ఒక క్రిమినల్ కోర్టు కూడా అతడికి సంబంధం వుండటంతో అతణ్ని ఇక్కడికి వెంటనే తరలించడం సాధ్యంకాదనీ శ్రీ సేఠీ అన్నారు.

శాంతిభద్రతల పరిస్థితి మెరుగు

కొన్ని వర్గాలు ఆందోళన పంథాను అనుసరించిన గత కొద్దిరోజులలో దేశంలోని చాలా ప్రాంతాలలో పెద్దగా శాంతి భద్రతల సమస్య ఏమీ ఏర్పడలేదని, కొన్ని సందర్భాలలో రాష్ట్ర ప్రభుత్వాలు జరిపే ఆందోళనలే సమస్యలను తెచ్చిపెడుతున్నాయని దేశీయాంగశాఖ సహాయ మంత్రి శ్రీ ఆస్కర్ రాజ్యసభలో చెప్పారు.

2వ మంది యిచ్చిన సావధాన తీర్మానపు నోటీసుకు సమాధానమిస్తూ, అస్సాంలో తీవ్రవాదులను పట్టివేసేందుకు ప్రభుత్వం ప్రయత్నిస్తోందనీ, యితర ప్రాంతాలలోకూడా తీవ్రవాదుల కార్యకలాపాలను అరికట్టేందుకు కృతనిశ్చయంతో వుందని ఆయన అన్నారు.

ఆందోళనల నాయకత్వం సంఘ వ్యతిరేకశక్తులు, తీవ్రవాదుల చేతుల్లోకి పోయిందనీ, పంజాబ్, అస్సాంలో జరిగింది యిదేనని, ఈ రెండు రాష్ట్రాలలో యిప్పుడు పరిస్థితి మెరుగయిందని ఆయన చెప్పారు.

పంజాబ్ సమస్య పరిష్కారానికై చర్చలు జరపడానికి తలుపులు తెరచే వున్నాయని, అయితే ఆందోళన నాయకులు సహకరించడంలేదని శ్రీ ఆస్కర్ అన్నారు.

హైదరాబాద్‌కు నేడే రాణి రాక

హైదరాబాదు, నవంబర్ 17: ఎలిజబెత్‌రాణి, ఆమె భర్త ఫిలిప్స్ రాకుమారుడు శుక్రవారం భర్త రాత్రి యిక్కడకు వస్తున్నారు.

శ్రీలంక తమిళ నాయకులతో జి. పి. చర్చలు

న్యూఢిల్లీ, నవంబరు 17: శ్రీలంక తమిళుల నాయకులతో ప్రధాని ప్రత్యేక దూత శ్రీ జి. పార్థసారథి గురువారం ఇక్కడి చర్చలు జరిపారు.

శ్రీలంకలో తమిళుల సమస్య పరిష్కారానికి మధ్యవర్తిత్వం వహించడానికి భారత ప్రభుత్వం ప్రయత్నిస్తున్నది. గతవారం శ్రీ పార్థసారథి కొలంబో వెళ్లి శ్రీలంక అధ్యక్షుడు ఇతర ప్రభుత్వ నాయకులతో చర్చలు జరిపారు. ఆ చర్చల సందర్భంగా గోచరించిన కొన్ని ప్రతిపాదనల గురించి ఇప్పుడు శ్రీ పార్థసారథి తమిళ నాయకులతో చర్చలు సాగించారు.

తమిళ విద్యార్థి మోహన్ ప్రేంజ్ ప్రధాన కార్యదర్శి శ్రీ ఎ. అమృతలింగం లండన్ నుంచి, అధ్యక్షుడు శ్రీ శివసీతారం మద్రాసునుంచి, శ్రీలంక ప్రభుత్వంలో మంత్రిగావున్న శ్రీ యస్. తొండమాన్ కొలంబోనుంచి ఇందుకోసం ప్రత్యేకంగా ఢిల్లీ వచ్చారు.

సరిహద్దు గాంధీ డిటెన్షన్ పొడిగింపు

ఇస్లామాబాద్, నవంబరు 17: సరిహద్దు గాంధీ ఖాన్ అబ్దుల్ గఫార్ ఖాన్ నిర్బంధకాలాన్ని పాకిస్తాన్ సైనిక ప్రభుత్వం నిరవధికంగా పొడిగించినట్టు తెలుస్తున్నది.

దేశంలో ప్రజాస్వామ్య పునరుద్ధరణకు తొమ్మిది ప్రతిపక్ష పార్టీలు ఆగస్టు 14న ఉద్యమం ప్రారంభించిన కొద్ది రోజులకి శ్రీ గఫార్‌ఖాన్‌ను ప్రభుత్వం నిర్బంధించింది. మొదట ఆయనను ఒక వసతి గృహంలో వుంచారు. తర్వాత పెషావర్‌లోని ఆస్పత్రికి మార్చారు. శ్రీ గఫార్‌ఖాన్ వయసు 92 ఏళ్ళు.

కలెడోస్కోప్

టొమాటో కేజీ పావలాకి అమ్ముదామని వుంది, కానీ మా కేంద్రం అడ్డుపడుతోంది!

ప్రధానికి లోంగోవాల్ సవాల్

అమృత్‌సర్, నవంబర్ 17: పంజాబ్ సమస్యల పరిష్కారానికి చర్చలు తిరిగి ప్రారంభించేందుకు కొత్తగా చొరవ చేసేందుకు కేంద్రానికి అనర్హతలేదని అకాలిదళ్ అధ్యక్షుడు శ్రీ హరిచంద్ సింగ్ లాంగోవాల్ విలేకరులతో అన్నారు.

అకాలీలతో చర్చలకు సిద్ధమని హోంమంత్రి బుధవారంనాడు పార్లమెంటులో చేసిన పెద్దగ సమ్మతగినట్టులేదని రేపు దీనికి విరుద్ధమైన ప్రకటన ఆయనే చేయవచ్చని శ్రీ లాంగోవాల్ అన్నారు.

పంజాబ్ అట జరుగుతున్న ఆందోళనలు విదేశీ ప్రమేయం వున్నదని ప్రధాని చేసిన ప్రకటనపట్ల శ్రీ లాంగోవాల్ ఆగ్రహం వెలిబుచ్చారు. ఈ ఆరోపణ రుజువుచేయాలని, అలాచేసిన పక్షంలో తాను రాజీనామా చేస్తానని లేనిపక్షంలో ప్రధాని రాజీనామా ఇవ్వాలని ఆయన సవాలు చేశారు.

అకాలిదళ్ తన వైఖరిని తరచు మారుస్తున్నారనే ఆరోపణున్నకూడా ఆయన ఖండించారు. తమ డిమాండ్లు ఏమిటో ప్రధానికి ఏనాడో స్పష్టపరచినట్టు తెలిపామని ఆయన అన్నారు.

1981 నం. జూలై 26 న సిక్కు సదస్సులో ప్రకటించిన తమపార్టీ ఇప్పటికీ కట్టుబడి వున్నదనీ పాకిస్తాన్ పైవిధంగా తెలియచేసింది.

శ్రీ లాంగోవాల్ అన్నారు.

నిక్కులవట దేశ ప్రజల్లో వ్యతిరేక భావం సృష్టించే ఇలాంటి ప్రకటనలు చేయడానికి ప్రధాని, హోంమంత్రి పార్లమెంటును వినియోగించుకోవడం విచారకరమని ఆయన చెప్పారు, పంజాబ్‌లో దమనకాండ కొనసాగింపుకు ఇలాంటి ప్రకటనలు సాకుగా పనికివస్తాయనికూడా ఆయన అన్నారు.

సిక్కుల ప్రత్యేకస్వాతంత్ర్యతమైన షోరాటాన్ని ప్రధాని అప్రతిష్టపాలు చేస్తున్నారని శ్రీ లాంగోవాల్ పేర్కొన్నారు.

భారత్ ఆరోపణ: పాకిస్తాన్ ఖండన

ఇస్లామాబాదు, నవంబర్ 17: భారత్ (పంజాబ్) లో జరిగిన అల్లర్లలో తన కెలాంటి ప్రమేయంలేదని పాకిస్తాన్ ప్రకటించింది.

విదేశీ జోక్యంవల్ల భారత్ తీవ్ర పరిస్థితిని ఎదుర్కొంటోందని ప్రధాని శ్రీమతి గాంధీ చేసిన ప్రకటనను ఖండిస్తూ పాకిస్తాన్ పైవిధంగా తెలియచేసింది.

యుద్ధ విమానాల తయారీ: భారత్‌తో భాగస్వామ్యానికై బ్రిటన్, ఫ్రాన్స్ ఆలోచన

న్యూఢిల్లీ, నవంబర్ 17: చిరకరకం యుద్ధవిమానాలను, హెల్బరిక పరికరాలను ఉత్పత్తి చేయడానికి భారత్‌తో సాంకేతిక భాగస్వామ్యానికై బ్రిటన్, ఫ్రాన్సులు ఆలోచిస్తున్నాయని రక్షణమంత్రి శ్రీ వెంకటరామన్ – విలేకరులకు చెప్పారు. ఇందును విషయమై భారత్ నిర్మాణ ప్రయత్నాలు సాగిస్తాం దని తెలిపారు. ఇరు విమానాల రాకగురించి ముందుగా హెచ్చరించే సాధన సామగ్రి తయారీకి కూడా ప్రయత్నిస్తున్నామన్నారు. రాడార్‌లో గుర్తించడానికి ముందే ఇది జరుగుతుందని చెప్పారు.

బ్రిటన్, ఫ్రాన్సులతో వీటిగురించి తాము చర్చించామని, వారు సుముఖత వ్యక్తం చేశారని వెల్లడించారు. 155 ఎం. ఎం. ఆర్టిలరీ గన్స్, స్వీడన్ సహకారంతోను టాంక్‌బస్టర్స్ ఫ్రాన్సు సహాయంతోను తయారుచేయడం జరుగుతుంది, శ్రీ వెంకటరామన్ బ్రిటన్, ఫ్రాన్సు, స్వీడన్, ఆస్ట్రియాల పర్యటన ముగించుకు తిరిగి వచ్చారు. విమానదాడి హెచ్చరిక ఏర్పాట్లు మన దేశానికి తగినవని. అయితే అమెరికన్ బదాక్స్‌కున్న రేటా ప్రాసెసింగు సౌకర్యాలు వుండకపోవచ్చని అన్నారు.

ఈ సాధన సామగ్రికి తగు పేటెంటు ఆర్డర్, బోయింగ్ 707 గురించి అలాగే జరుగుతోందన్నారు. ప్రభుత్వ స్థాయిలో మిరేజ్-2000 విషయంలో ఇచ్చినట్లే పరపతి సౌకర్యాల విస్తరణ గురించి పరిశీలించడానికి ఫ్రాన్సు అంగీకరించిందని తెలిపారు. బ్రిటన్‌ను కూడా ఋణం కోసం అర్థించడం జరిగింది.

మల్టీరోల్ విమానాల తయారీకి ఫ్రాన్సులో జరిగిన వత్సంధం మేరకు వచ్చే ఏడాది జూన్‌వరకు భారత్‌కు అవకాశం కలదన్నారు. ప్రారంభంలో భారత్ 40 మిరేజ్‌లు కొనుగోలు చేస్తుందని చెప్పారు.

స్వీడన్, ఆస్ట్రియాలలో శ్రీ వెంకటరామన్ 155 ఎం. ఎం. తుపాకులు, రాడార్లకు సాంకేతిక సహాయం గురించి చర్చించారు.

వరద బాధితులకు సహాయం

21న హిందీ సినీనటుల కళాకారుల ప్రదర్శన

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాదు, నవంబర్ 17: రాష్ట్ర వరద బాధితుల సహాయంకోసం నిధులు సేకరించడానికి ఈనెల 21 సాయంత్రం ఇక్కడ హిందీ సినిమా కళాకారుల సంగీత కార్యక్రమం నిర్వహిస్తున్నారు. "హిమ్మత్‌వాలా" సినిమా విజయోత్సవాలను ఈ విధంగా మార్చారు. రాష్ట్ర సమాచార మంత్రి శ్రీ వెంకటరామ భోగయ్య హిందీ సినీనటులు శ్రీ జితేంద్ర గురువారం నాడు ఇక్కడి ఎర్రమంజిలేలోని ఈ విషయం చెప్పారు.

ఈ ఉత్సవంలో టికెట్ల ద్వారా వసూలయ్యే మొత్తాన్ని పూర్తిగా రాష్ట్ర వరద బాధితుల సహాయం కోసం విరాళమివ్వడానికి నిర్ణయించినందున, ఈనెల ఒకటవ తేదీ తెలుగుసినీ కళాకారుల కార్యక్రమానికి అందించిన విధంగానే దీనికి కూడా రాష్ట్రప్రభుత్వం తన సహకారం అందిస్తుందని మంత్రి చెప్పారు.

ఈ మొత్తం గాక బొంబాయిలోని సినీ కళాకారుల నుంచి విరాళాలుగా వసూలు చేస్తున్న మొత్తాన్ని కూడా వరద బాధితుల సహాయానికి ఇవ్వనున్నట్లు శ్రీ జితేంద్ర చెప్పారు.

"హిమ్మత్‌వాలా" సినీ విజయోత్సవాలకు టికెట్లు అమ్మి నిధులు సేకరించి ఇవ్వడానికి శ్రీ జితేంద్ర, ఆ సినిమా సమర్పించిన తెలుగు నటుడు శ్రీ కృష్ణ సంప్రదించి వ్యక్తం చేసినందుకు ప్రభుత్వం వారిని అభినందిస్తున్నదని మంత్రి అన్నారు.

లాల్ బహదూర్ స్టేడియంలో ప్రముఖ సంగీత దర్శకుడు శ్రీ బప్పీల హరి ఆధ్వర్యంలో జరిగే ఈ సంగీత విభావరిలో పాల్గొనవలసిందిగా ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావును ఆహ్వానించారు. శ్రీయుతులు రాజేష్‌ఖన్నా, జితేంద్ర, కృష్ణ, అమ్జాద్ ఖాన్, కాదర్ ఖాన్, శక్తికపూర్, అడుల్ గ్రోవిల్, అస్రాని, వహీదా రహమాన్, షబ్నా ఆజ్మీ, శ్రీదేవి, జయప్రద మొదలైన సుమారు 25 మంది కళాకారులు ఈ కార్యక్రమంలో పాల్గొంటారు. శ్రీ బాలసుబ్రహ్మణ్యం, ఇతర నేపథ్య గాయకులు పాల్గొంటారు.

ఈ కార్యక్రమానికయ్యే సుమారు రెండు లక్షల రూపాయల ఖర్చును వద్దాలయా సంస్థ భరిస్తుందని శ్రీ జితేంద్ర చెప్పారు.

అమెరికా-చైనా సైనిక సంబంధాలపై భారత్ నిరసన

న్యూఢిల్లీ, నవంబర్ 17 చైనా-అమెరికా సైనిక సంబంధాలను, బార్డర్ భద్రతపై వాటి ప్రభావాన్ని ప్రభుత్వం జాగ్రత్తగా కనిపెట్టి చూస్తున్నదని లోక్‌సభలో విదేశాంగ మంత్రి శ్రీ పి. వి. నరసింహారావు తెల్పారు.

చైనా-అమెరికాల మధ్య సైనిక సహకారం ప్రాథమిక దశలలో ఉన్నట్లు కనిపిస్తున్నదని ఆయన శ్రీ వి. వి. దేశాయి ప్రశ్నకు సమాధానంగా తెల్పారు.

అయితే అందించిన సమాచారాన్ని బట్టి ఈ సహకారం సైనిక ప్రతినిధి వర్గాల పరస్పరం పంపు కోవడం, ఉత్తర చైనాలో అమెరికా పర్యవేక్షణ సౌకర్యాలను కలిగించడం, అయితాల సేకరణ చెన్నాలకి అదిలాయించడమే చర్చలు జరుపుకోవడానికి దోహదంచేసినట్

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

ప్రజా పనులు (రహదారులు మరియు భవనముల) శాఖ

సూపరింటెండింగు ఇంజనీరు కార్యాలయము | ఆర్ & బి | నేషనల్ హైవేస్ సర్కిల్,
హైదరాబాద్ - 500 481

చిట్ టెండరు నోటీసు నెం. 14/83-84 **తేదీ 8-11-83**

ఈ దిగువ తెలిపిన పనులు చేయుటకు పనులకు ఎదురుగా తెలిపిన తరగతిలో రిజిష్టరైవున్న కాంట్రాక్టర్లు / పేరు గాంచిన సంస్థలు మరియు సూపరింటెండింగ్ ఇంజనీర్, ఎన్.హెచ్. సర్కిల్, హైదరాబాదు వారిచే అనుమతి పొందిన కాంట్రాక్టర్లనుండి వీరు సేసిన టెండర్లు సూపరింటెండింగ్ ఇంజనీరు (ఆర్ & బి) ఎన్. హెచ్. సర్కిల్, హైదరాబాద్ వారిచే లేదా వారిచే నియమింపబడిన ఏదేని అధికారిచే తీసుకొనబడును. అధికారం పొందిన టెండరుదారులు తమ సీలువేసిన టెండర్లను సూపరింటెండింగ్ ఇంజనీరు కార్యాలయం, ఎన్. హెచ్. సర్కిల్, హైదరాబాద్‌వద్ద ఉంచబడివున్న టెండరు పెట్టెలో 9-12-1983 వ తేదీనాడు సు. 3 గంటలకు లేదా అంతకుముందుగా దాఖలు పర్చవలెను. సదరు టెండర్లు అదే దినమున సు. 3-30 గంటలకు హాజరు కాగోరు టెండరుదారులు లేదా వారి అధికార ఏజంట్ల సమక్షంలో తెరువబడును.

క్రమ సంఖ్య	పనిపేరు	పని మనూరు విలువ	ధరావత్తు సొమ్ము: పనికి టెండరు పెట్టు సమయంలో 1½% నకు ధరావత్తు సొమ్ము రు.	ధరావత్తు సొమ్ము: అగ్రిమెంటు చేయుసమయంలో 1% నకు ధరావత్తుసొమ్ము రు.	ధరావత్తు సొమ్ము & టెండరు డాక్యుమెంట్ల ఖరీదును ఏ. ఇ. ఇ. వారి పేర్న చెల్లించ వలసినది
1	2	3	4	5	6
1.	ఎన్. హెచ్. 7, నాగపూర్-హైదరాబాద్ రోడ్ ఫ్లడ్ డామేజ్ రిపేర్లు (వరద వల్ల పాడైన బాటి మరమత్తులు) కి. మీ. 175.540 నుండి 180.000.	9.35	14,050	9.350	ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఎన్. హెచ్. కామారెడ్డి.
2.	డిటో కి. మీ. 180 నుండి 215	10.13	15,200	10,130	డిటో
3.	డిటో కి.మీ. 215 నుండి 230	10.95	16,450	10,950	డిటో
4.	డిటో కి.మీ, 230 నుండి 240	9.70	14,550	9,700	డిటో
5.	డిటో కి.మీ. 240 నుండి 250	8.80	13,200	8,800	డిటో
6.	డిటో కి.మీ. 250 నుండి 264	11.05	16,575	11,050	డిటో
7.	డిటో కి.మీ. 264 నుండి 290	11.50	17,250	11,500	డిటో
8.	డిటో కి.మీ, 290 నుండి 310	9.46	14,200	9,460	డిటో
9.	డిటో కి.మీ. 310 నుండి 327	9.92	14.880	9,920	డిటో
10.	డిటో కి.మీ. 327 నుండి 340	9.18	13,770	9.180	డిటో
11.	డిటో కి.మీ, 340 నుండి 359	12.75	19,125	12.750	డిటో
12.	డిటో కి.మీ. 359 నుండి 390	12.53	18,800	12,530	డిటో
13.	డిటో కి.మీ. 390 నుంచి 407	7.60	11,400	7,600	డిటో
14.	డిటో కి.మీ. 407 నుండి 440	7.85	11,775	7.850	డిటో
15.	ఎన్.హెచ్. 7 - హైదరాబాద్ - కర్నూలు రోడ్డునకు ఫ్లడ్ డ్యామేజ్ రిపేర్లు (వరదలో పాడైన బాటిని మరమ్మత్తు చేయుట) కి.మీ. 5/8 నుండి 45/0.	4.35	6.525	4,350	ఇ.ఇ/ఎన్. హెచ్. హైదరాబాదు.
16.	డిటో కి.మీ. 45.0 నుండి 80.0	6.70	10.050	6.700	డిటో
17.	డిటో కి.మీ. 80.0 నుండి 100.0	9.51	14.265	9.510	డిటో
18.	డిటో కి.మీ. 100.0 నుండి 120.0	6.68	10,020	6,680	డిటో
19.	డిటో కి.మీ. 120.0 నుండి 130.0	8.00	12.000	8,000	డిటో
20.	డిటో కి.మీ. 130.0 నుండి 140.0	6.00	9.000	6,000	డిటో
21.	డిటో కి.మీ. 140 నుండి 160.0	8.00	12,000	8,000	డిటో
22.	డిటో కి.మీ. 160 నుండి 202/6	8.85	13,275	8.850	డిటో

(ఎ) కాంట్రాక్టు స్వభావం - ఎల్. ఎన్.

(బి) టెండరు పెట్టుటకై అర్హులైన కాంట్రాక్టర్ల తరగతి: అయిటం నెం. 15కు మినహాయించి, మిగతా అన్ని అయిటము లకు తరగతి II మరియు అపైన & అయిటం నెం. 15 నకు III మరియు అపై తరగతి.

(సి) అదనపు సెక్యూరిటీ మరియు దరిమిలా సెక్యూరిటీ డిపాజిట్లు సొమ్ము: బిల్లుల నుండి 7½% రాబట్టుకోబడును.

(డి) పని పూర్తికి గడువు : 6 (ఆరు) నెలలు.

(ఇ) అమ్మకం పన్నుతో చేరి టెండరు డాక్యుమెంట్ల ఖరీదు : ఒక్కొక్కటి రు. 104-50.

(ఎఫ్) టెండరు షెడ్యూళ్ళకై దరఖాస్తులు అందుకోబడు ఆఖరు తేదీ : 30-11-1983.

(జి) టెండరు షెడ్యూళ్ళు జారీ చేయబడు తేదీ : 3-12-1983 & 5-12-83.

1. టెండరు డాక్యుమెంట్ల నమూనాకై దరఖాస్తులు సూపరింటెండింగ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి), ఎన్. హెచ్. సర్కిల్, ఎర్రమంజిల్ కాంపౌండ్, హైదరాబాదు - 400481 వారి చిరునామాకు పంపవలెను.

2. టెండరు డాక్యుమెంట్ల ఖరీదును ఈ క్రింది హెడ్ ఆఫ్ అకౌంటునకు ప్రభుత్వ ఖజానా యందుగాని, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్ లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా మరియు బాటి బ్రాంచీలయందు పైన చెప్పిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ (ఆర్ అండ్ బి), నేషనల్ హైవేస్ డివిజన్ వారి పేర్న జమకట్టి లేదా పైన తెలిపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగారి పేర్న ఏదైనా షెడ్యూల్డు బ్యాంక్ నుండి పొందిన డిమాండ్ డ్రాఫ్టు ద్వారా చెల్లించవచ్చును, సదరు చలాను లేదా డిమాండ్ డ్రాఫ్టును టెండరు షెడ్యూళ్ళకై పంపు దరఖాస్తునకు సరియైన విధంగా ఎండార్సు చేసి పంపవలెను, రొక్కము లేదా చెక్కులు అంగీకరింపబడవు.

హెడ్ ఆఫ్ అకౌంట్ :- "882 cash remittances and adjustment between officers rendering accounts the same A.G.P.W. remittance III other remittances (b) item adjustable by P. W. accounts towards cost of tender documents"

3. టెండరు షెడ్యూళ్ళకై పంపు ప్రతి దరఖాస్తుతోపాటుగా పైన తెలిపిన తరగతిలో రిజిష్టర్ కాంట్రాక్టరుగా రిజిష్టరైన నిదర్శనమును జతపరచి పంపవలెను.

4. ప్లానులు మరియు స్పెసిఫికేషన్‌లతో గల టెండరు డాక్యుమెంట్లు ఈ క్రింది సంతకందారువి కార్యాలయంనుండి పైన తెలిపిన తేదీలయందు కార్యాలయము పనిచేయు వేళలయందు పొందవచ్చును.

5. దరావత్తు సొమ్మును ఈ క్రింది తెలిపిన హెడ్ ఆఫ్ అకౌంటునకు పైన తెలిపిన విధంగా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ నేషనల్ హైవేస్ డివిజన్ వారి పేర్న స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాదు లేదా స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియానందు నందుగాని, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పరిధిలోనికి రాగల ట్రెజరీ లేదా సబ్ ట్రెజరీనందు గాని చెల్లించి పొందిన చలానుగాని, దరావత్తు డిపాజిట్టు క్రింద పైన తెలిపిన ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పేర్న చెల్లింపబడునట్లు ఏదైనా షెడ్యూలు బ్యాంకువై పొందిన డిమాండు డ్రాఫ్టునుగాని టెండరునకు జతపర్చి పంపవలెను, చెక్కులు అంగీకరింపబడవు,

హెడ్ ఆఫ్ అకౌంట్ :- 'K' and advances (b) deposits not bearing interest 884 Civil deposit amount towards E. M. D.

6. పైన తెలిపిన తేదీల తరువాత అందుకొనబడు దరఖాస్తులు గమనింపబడవు.

7. టెండరు షెడ్యూళ్ళు పోస్టు ద్వారా పంపబడవు. టెండరు షెడ్యూళ్ళు ఖరీదు క్రింద అందుకొనబడిన సొమ్ము ఎట్టి పరిస్థితులయందు తిరిగి చెల్లింపబడదు, లేదా తరువాత బిలువులకు లేదా ఇతర జమలకు సరిపెట్టబడదు.

8. టెండరు షెడ్యూళ్ళయందు స్పష్టపరచిన విధంగా దరావత్తు సొమ్ము డిపాజిట్‌ను సరియైన విధంగా లేకుండా అందుకొనబడు టెండరులు జాగ్రత్తగా తిరస్కరించబడును.

9. ఏదైనా అవాంతర పరిస్థితులలో టెండర్లు అందుకొనుటకు నిర్ణయించిన తేదీనాడు కార్యాలయం మూసివేయబడి నపుడు టెండర్లు తరువాత పనిరోజులలో నిర్ణీత వేళలలో అందుకోబడును.

10. ఇతర రాష్ట్రాలయందున్న అసక్తిగల టెండరుదారులు దరావత్తు సొమ్మును స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియాకు చెందిన ఏదైనా షెడ్యూల్డు బ్యాంక్ నుండి క్రాసుచేసిన డిమాండు డ్రాఫ్ట్ రూపంలో పైన చెప్పిన ఎగ్జిక్యూటివు ఇంజనీరు వారి పేర్న చెల్లించవచ్చును.

11. ఏ కారణం తెలియజేయకనే ఏ టెండరునైనా లేదా అన్ని టెండర్లను తిరస్కరించు అధికారం సూపరింటెండింగ్ ఇంజనీరు (ఆర్ అండ్ బి) ఎన్. హెచ్. సర్కిల్, హైదరాబాదు వారికి గలదు.

12. పైన చూపిన దరావత్తు సొమ్ము శాశ్వతాలిజైనది. అవసరమైతే అదనపు దరావత్తు సొమ్మును అగ్రిమెంటు చేయుటకు ముందుగా టెండరుదారుడు డిపాజిట్ చేయవలసి యుండును.

[సం] జి. అప్పారావు,
సూపరింటెండింగ్ ఇంజనీరు (ఆర్ & బి)
నేషనల్ హైవేస్ సర్కిల్, హైదరాబాద్

DIPR No. 2085/Ad1/C2/83

వనస్థలిపురంతొలిదశ మార్కెట్టులో నేబస్సులన్నీ ఆపాలి

హైదరాబాదు, నవంబర్ 17:

వనస్థలిపురం గృహ సముదాయం మొదటి దశలోని మార్కెట్ కాంప్లెక్స్ లోనే బస్సులన్నిటికీ ఆపాలని వనస్థలిపురం గృహాల కేటాయింపుదారుల సంఘం ఆర్. టి. సి అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నారు.

సంఘం కార్యదర్శి శ్రీ ఎస్. ఎన్. వారి ఒక ప్రకటనలో క్రింది విషయాలను తెలియజేశారు.

ఇటీవలి వరకు మొదటి దశలో ని మార్కెట్ కాంప్లెక్స్‌లోనే బస్సులను అపుతుండేవారు ఇదివనస్థలిపురం గృహాలలో ఉన్నవారికే కాకుండా పక్కనే ఉన్న కమలానగర్ కాలనీ, హైకోర్టుఉద్యోగులకాలనీ, ఇ. సి. ఐ. ఎల్. కాలనీ వాసులకు సాహెబ్ నగర్ గ్రామస్థులకు కూడా సదుపాయంగా ఉండేది.

కాని సచివాలయనగరకాలనీ ఎర్పడ్డాక పాత బస్సు స్టాప్ తగలకుండా కొన్ని బస్సులు వేశారు. ఈ కాలనీలో చాలా ఇళ్ళు ఇంకా ఖాళీగా ఉన్నాయి. పాతబస్ స్టాపుకు ఇది దూరంగా కూడా ఉంది. అందువల్ల సచివాలయనగర బస్సులు సాధారణంగా ఖాళీగా వెళ్తుంటాయి. పాత కాలనీలో మాత్రం బస్సులు క్రిక్కిరిసి ఉండటం వల్ల, ప్రయాణికులను ఎక్కించుకోకుండా వెళ్ళిపోతూ ఉంటాయి. బస్సు ట్రిప్పులు కూడా తక్కువగానే ఉంటాయి. తరచుగా రూట్లు మధ్యనమన్వయం లేదు.

ఆర్. టి. సి. యాజమాన్యం బస్సులన్నిటినీ మార్కెట్ కాంప్లెక్స్‌లోనే అపాలని నిర్ణయం తీసుకుని 3, 4 రోజులుగా అక్కడ బస్సులను ఆపడంతో వనస్థలిపురంవాసులు ఎంతో సంతోషించారు. కాని కొందరు వెనకటి ప్రకారమే బస్సులు సడపాలని ఆర్.టి.సి. యాజమాన్యానికి విజ్ఞప్తి చేయనున్నట్టు తెలియవచ్చింది.

అందువల్ల బస్సులన్నింటినీ మార్కెట్ కాంప్లెక్స్‌లోనే అపాలని, చెట్టు సమీపంలో బస్ స్టాండ్ నిర్మించాలని,ఎంట్రెన్స్ రోడ్డుపైన బస్సులన్నిటినీ నడపాలని ఆర్. టి. సి. అధికారులను కోరుతున్నాం.

కోటి నుండి అర్ధరాత్రి 12 గంటలకు ఆఖరి బస్సు వేయాలనికూడా ఆర్.టి.సి. అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం. ఈ బస్సు రాత్రి వనస్థలిపురం కాంప్లెక్స్‌లో ఆగి మర్నాడు ఉదయం 5-30 గంటలకు తిరిగి బయల్దేరాలి.

సంచార బస్ పాసు కౌంటర్‌ను తెరవాలని కూడా కోరుతున్నాం.

వ్యాను తో గూడ్సు రైలు ఢీ: జవాన్ మృతి

అహ్మదాబాద్, నవంబర్ 17:

మూడవ క్రికెట్ టెస్ట్ సందర్భంగా గుజరాత్ స్టేడియంలో ఇండో ఇస్రు ద్యూటికి వస్తున్న 20 మంది జవాన్‌ల వ్యానును గూడ్సురైలు గ్రద్దివేసింది, ఫలితంగా ఒక జవాన్ అక్కడికక్కడే మరణించాడు. మరో 11 మంది గాయపడ్డారు.

మెహసానా జిల్లాలోని ఉవర్సద్ గ్రామం దగ్గర కావలా మనిషిలేని లెవెల్ క్రాసింగ్ వద్ద సోమవారం ఉదయం ఈ ప్రమాదం సంభవించింది.

గాయపడిన వారిలో 8 మంది విద్యార్థులు యిక్కడి సివిల్ ఆస్పత్రిలో చేర్పాడు.

జీప్-ట్రక్కు ఢీకొనగా నలుగురు మరణం

రాజ్‌కోట్, నవంబరు 17:

గుజరాత్ గృహనిర్మాణ మండలికి చెందిన ఒక జీప్ మరో ట్రక్కు ఢీకొనగా నలుగురు మరణించారు. మగ్గురు గాయపడ్డారు. చోటిలా పట్టణం సమీపాన ఈ సంఘటన జరిగింది. గాయపడిన వారిని ఇక్కడ ఆసుపత్రిలో చేర్పారు.

చైనాలో మరో హరిశ్చంద్రుడు

బీజింగ్, నవంబరు 17:

భార్యతోసహా, నలుగురు ఆడవారిని పలుసార్లు అమ్మిన వైద్యుడి చైనాలోని ఒక జిల్లాకోర్టు 15 సంవత్సరాలు జైలుశిక్ష విధించింది.

అతనిభార్య కొన్నవారిని బెదిరించి తీయించి, తాను తనభర్తవద్దకు ప్రతిసారీ తిరిగి వచ్చేదట. అందుకు అతనికి 14 సంవత్సరాల జైలుశిక్ష విధించారు.

అయిదేండ్లలో ఆ భార్యా భర్తలు ఆ విధంగా 6000 యూ ఎస్ డి (3000 డాలర్లు) ఉత్తర, మధ్య చైనాలలో యువకులకు అమ్మి సంపాదించారట. అంతకుపేరు బీదాంగ్‌కుయి. ఉపాధ్యాయుడుగా పనిచూపిస్తానని మంచి మెగుణ్ణి చూచి పెండ్లాడినా ఆశచూపి ఈ అమ్మాయిల వ్యాపారం సాగించాడని "గువాంగ్ మింగ్" దినపత్రిక వెల్లడించింది.

దీపాలు వెలిగించకపోతేనిరాహారదీక్ష

నల్లగొండ, నవంబర్ 17:

నల్లగొండ పట్టణంలోని హరిజనవాడలైన మాధవనగర్, హనుమాన్‌రాంనగర్, సైదాబాదులోని గుట్ట ప్రాంతాల్లోని హరిజన వాడలలో విద్యుద్దీకరణ పథకాలను తయారుచేసి సంవత్సరమైనా విద్యుత్ కాలవాడు ఇంకా విద్యుత్ సరఫరా చేయనందుకు నల్లగొండ భారతీయ జనతా పార్టీ కాలు తన నిరసనను తెలియచేసింది.

ఒక వారం రోజులలో ఈ విద్యుదీకరణ పథకాన్ని చేపట్టనిచో నల్లగొండ విద్యుత్ కార్యాలయము ముందు రిలే నిరాహారదీక్షలు పూనుతామని రాష్ట్రీయ జనతా పార్టీ కార్యవర్గ సభ్యులు శ్రీ చింతా సాంబమూర్తి హెచ్చరించారు.

విద్యార్థులు కూడా శిబిరంలో పనిచేశారు. ఉస్మానియా విశ్వవిద్యాలయ జాతీయసేవా పథక పరిమళ్యలో అధికారి శ్రీ ఎ. ఎమ్. గోవర్ధన్ ప్రసంగిస్తూ విద్యార్థులలోసేవా, స్నేహ భావాలు, క్రమశిక్షణ భావాలు కల్గించటమే ఈ పథకం ఉద్దేశ్యమన్నారు. తొలుత పాయంత్రం కళాశాల సేవా పథక అధికారి శ్రీ జి. హన్మంతరావు స్వాగతం పలికారు. కళాశాల పథక అధికారి శ్రీ సి. కృష్ణమూర్తి వందన సమర్పణ చేశారు.

జాతీయ సేవా పథకం

నల్లగొండ నాగార్జునడిగ్రీ కళాశాల విద్యార్థులు 90 మంది 10రోజులపాటు జాతీయ సేవాపథకం క్రింద రు.5 వేల విలువగల ఫుట్‌బాల్ గ్రౌండును తయారుచేశారు. ప్రిన్సిపాల్ శ్రీ ఎ. జె. జోసెఫ్ శిబిరాన్ని ప్రారంభించారు. పాయంత్రం కళాశాల

వృత్తి పనివారికి ఋణాలు

బాంకుల నుండి ఋణాలు పొందిన వారు ఆ డబ్బును సక్రమపద్ధతిలో వినియోగించుకొని తిరిగి చెల్లించాలని, తద్వారా ఇతరులకు తిరిగి బాంకులు ఋణాలు యిచ్చి ఉపాధి కల్పిస్తాయని మునుగోడు సంచాయతీ సమితి అధ్యక్షులు శ్రీ కె. వి. గోపాలరావు ఇటీవల మునుగోడులో 47 మంది వృత్తి పనివారలకు ఒక లక్ష 10 వేల రూపాయల ఋణాలు పంపిణీ చేస్తూ విజ్ఞప్తి చేశారు.

సమగ్ర గ్రామీణ అభివృద్ధి పథకం ద్వారా మునుగోడు కెనరా బాంకు వారు ఈ ఋణాలను మంజూరు చేశారు.

కెనరా బాంకు మేనేజర్ శ్రీ సతీష్ బాబు స్వాగతం చెప్పారు.

విద్యార్థినులు ఎన్.ఎస్.ఎస్. శిబిరం

నల్లగొండ ప్రభుత్వ మహిళా కళాశాల 18 మంది విద్యార్థినులు జాతీయ సేవా పథక శీతాకాల శిబిరము ఇటీవల నిర్వహించి అర కిలోమీటర్ దూరంలోని కడవత్తి గ్రామంలో నిర్మించారు. నెల్లికుండ గ్రామంలో 118 మందికి టీకాలు వేశారు. ఈ శిబిరమును ఆటపీళాలు, ఆరోగ్య శాఖల సహకారంతో నిర్వహించారు. ఉన్నత విద్యాశాఖ రీజనల్ డైరక్టర్ శ్రీ టి. పూర్ణచందర్‌రావు, నల్లగొండ ఆర్.డి.ఒ, శ్రీ వడికుమార్ శిబిరాన్ని సందర్శించారు.

శిబిరాన్ని సేవాపథక రేంజి అధికారి శ్రీ కె. రాధాకిషన్‌రావు ప్రారంభించారు. ప్రిన్సిపాల్ శ్రీ యేసురత్న అధ్యక్షత వహించారు. సేవాపథక అధికార్లు శ్రీ ఎ. బాల్‌రెడ్డి, శ్రీమతి నయూర సుర్జ, శ్రీ పండరీనాథ్‌లు శిబిరం నిర్వహించారు.

నడిరోడ్డుపై కీచకీయం

తిరుపతి, నవంబరు 17:

స్థానిక గిరి పుత్రుడు చెందిన ఎ. నర్సు అనే యువకుడు సంజయ్‌గాంధి నగరానికు చెందిన సుబ్బమ్మ అనే ఇరవై రెండేళ్ల వివాహిత యువతిపై పట్టపగలే ఆదివారం దౌర్జన్యం జరిపినట్లు ఫిర్యాదు కావడంతో అతనిని డి. ఎస్. పి. అదేశాల మేరకు రిమాండ్‌కు పంపడం జరిగింది.

సుబ్బమ్మతన ఫిర్యాదులోపర్సు సైకిల్‌పై వచ్చి తన్ను అడ్డగించాడని, తన చేతులిని సరళులను గిరవాటు వేసాడని, తన పీర చింపి క్రింద పడవేసి జాకెట్టు కూడా లాగి వేసాడని, తను భయంతో కేకలు పెట్టగా ఇద్దరు వ్యక్తులు పరిగెత్తుకొని రాగా తనను వదిలి పెట్టలని వేడుకొన్నాడని పేర్కొంది. నర్సు అనేవాడు ఏది అత్యాచారానికి ప్రయత్నించినట్లు ప్రత్యక్ష సాక్షి ఎల్లయ్య తెలిపాడు.

ఈ సంఘటన పట్ల తిరుపతి ప్రజలు భయాందోళనలను వెల్లడిస్తున్నారు.

పుత్తూరు తాలూకాకు చెందిన వోవేటి నగరం జూనియర్ కళాశాలలో ఇంటర్ చదువుతున్న ఒక విద్యార్థినిని అదేకళాశాలలోఆమెతో పాటే చదువుతున్న నాగమణి అనే విద్యార్థి మానభంగం చేశాడన్న వార్త వెలుగులోకి వచ్చింది. దారిలో అడ్డగించి దౌర్జన్యం జరిపి తన శీలాన్ని నాగమణి దోచుకున్నాడని ఆమె ఏంతో వేదనతో చెప్పింది. వైద్య పరీక్షార్థం ఆమెను పుత్తూరు ఆసుపత్రికి పంపించారట. కేసు పరిశీలనలో వుంది.(క్ర)

పట్టాలిచ్చిన బూముల స్వాధీనంలో జాప్యం

బంటుమిల్లి, నవంబరు 17:

బంటుమిల్లి తాలూకా అర్తమూరు గ్రామంలో 1980లో భూపరిమితి చట్టం క్రింద మిగులుగుర్తించబడిన భూములను పంపిణీ చేయుటకుగాను యు. 2.26 సెంట్లు భూమిని షెడ్యూల్డు జాతులు, నిర్మూలజాతులకు చెందిన కొంతమందికి పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. అయితే సదరు భూమిని వారికి ఇంతవరకు విడగొట్టి స్వాధీనపర్చుట జరగలేదు. పెద్ద పర్యాయములు బంటుమిల్లి అసైన్డ్‌దారులకు, జరూబందు సదరుమను నందు జిల్లాకలెక్టరు, ఆర్. డి. వో. లకు అర్జీలు దాఖలు చేసినట్లుగా తెలియవచ్చింది.

సదరు భూమిని కొలిచి పట్టాలు పంపిణీ చేయబడిన వారికి అప్పగించుటకు 1981 మే నెలలో గ్రామకరణం, తాలూకా సర్వేయర్ ప్రయత్నించగా, అప్పటి సాగుదారు అభ్యంతరం చెప్పి నిలిపివేసుట జరిగినది. ఇంతవరకు పట్టాదారులకు పంపబడిన భూమిని విడగొట్టి స్వాధీనపర్చుట జరగియుండలేదు.

పైగా పెంటనే ఉన్నతాధికారులు జోక్యం చేసుకొని సదరు భూమిని జరూబందుదారులకు స్వాధీనపరచేటందుకు తగిన చర్యలు గైకొనవలసిందిగా స్థానిక ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు. (క)

సంగమేశ్వర గ్రామీణ బాంకు

మహబూబ్‌నగర్, నవంబరు 17

సంగమేశ్వర గ్రామీణ బ్యాంక్ 22వ శాఖకు అచ్చంపేట సమితిలోని ఉప్పునూతల గ్రామంలో జిల్లాకలెక్టర్ భట్టాచార్య ప్రారంభోత్సవం చేశారు. ఈ సభకు పార్లమెంటు సభ్యులు శ్రీ మలు అనంతరాములు అధ్యక్షత వహించారు.

అదేరోజు 23వ బ్యాంక్‌శాఖను బిజినేపల్లి సమితి గ్రామం అవంచలో జిల్లా పరిషత్తు అధ్యక్షులు గోపాల్‌రెడ్డి ప్రారంభించారు.శ్రీకృష్ణారెడ్డిమాట్లాడారు.

సంగమేశ్వర గ్రామీణ బాంక్ చైర్మన్ శ్రీ సర్వంహమూర్తి స్వాగతం పలికారు. వివిధ వృత్తుల వారికి 150 మందికి 8 లక్షలు పంపిణీ చేశారు.

పంజాబ్‌లో పాక్ ఆయుధాల పట్టివేత

లూధియానా, నవంబర్ 17

పంజాబ్‌లో తీవ్రవాదుల వద్ద పట్టుబడ్డ ఆయుధాలలో పాకిస్తానీ ఆయుధాలు కూడా ఉన్నాయని ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ పి. ఎస్. భిండర్ తెలియచేశారు.

వీటిలో సెల్ఫ్‌లోడింగ్ రైఫిళ్ళు స్టెన్ గన్‌లు కూడా ఉన్నాయని ఆయన విలేఖరులతో అన్నారు. తీవ్రవాదులను, సంఘవ్యతిరేక శక్తులను పట్టుకోడానికి జరిపిన దాడులలో పెద్దమొత్తాలలో ఆయుధాలు పట్టుబడ్డాయని వాటిలో పాక్ ఆయుధాలు కూడా ఉన్నాయని ఆయన చెప్పారు. పంజాబ్ పోలీసులను, కమ్యూనిటీసభ్యులను అభినందించారు. తీవ్రవాదులను అణచివేయడంలో పంజాబ్ పోలీసులు తమ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తున్నారన్నారు.

ఏజంట్లు కావలెను

మాటాప్ క్వాలిటీ రాయల్ టీ పాకెట్స్ 5, 10 న.పై.ల, సాంపిల్స్ విక్రయించుటకు రు. 500 ల డిపాజిట్టు కట్ట గల ఏజంట్లు కావలెను. 50 పై. స్టాంపు జతపరచి వ్రాయండి. Royal Products, Post Box No. 4649, Bangalor-560048.

అప్పులు

తనఖాలు / జాతకాలు/పూచీకత్తులతోనూ లేకుండగనే వివిధ వర్గముల క్రింద అప్పులు లభించును. ఇతర వివరములకు స్వంత అడ్రసు గల స్టాంప్డ్ కవరును జతపరచి ఇంగ్లీషులో వ్రాయండి.
Satna Syndicate Banker
Satna- 485001 (M.P.)

పేరు మార్పు

హైదరాబాద్, విద్యానగర్ నందు నివసిస్తూ, ఏ. జి. ఆఫీస్, హైదరాబాద్‌లో ఆడిటర్‌గా పనిచేస్తున్న, కాకయ్యతమాదడనైన కె.అదియ్య అను నేను(27నం.) నాపేరును అదిశేషుగా మార్చుకొనుచున్నాను,ఇకపైన పై పేరుతో వ్యవహరించగల నని ఇందుమూలముగా తెలుపడమైనది. —కె. అదియ్య.

ప్రకటన

గత రెండు వెలుగా నా తల్లిగారైన పోనురాజమల్లి సరస్వతమ్మగారికి నమస్కరించ వలసి వుండుచు అమె అస్వస్థ కాని, స్వల్పభుజ వగయురాలు కాని ఏమాయలూ కనిపించ అమ్మమ్మగారు చెల్లనేపడని ఉండు మహాశయులుగా తెలియజేయుచున్నాను నేని.

టి. సుబ్బారావు, తిరుమూర్తి ప్రకాశంజిల్లా
బాపట్ల, 14—11—83.

మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్

స్పెషల్ ఆఫీసర్ అండ్ మునిసిపల్ కమిషనర్ వారి కార్యాలయం, మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్, హైదరాబాద్.

నం. 23/UCD/D/83 తేది. 5-11-1983

నోటిఫికేషన్

నగరంలో గల వివిధ ప్రాంతాలలో వున్న 203 మురికివాడలను స్లమ్ ఇంప్రూవ్‌మెంట్ (ఎక్విజిషన్ అండ్ లాండ్) చట్టం 1956 యొక్క సెక్షన్ 3 (1) క్రింద మురికి ప్రాంతాలు (స్లమ్ ఏరియాలు)గా మునిసిపల్ కార్పొరేషన్ ఆఫ్ హైదరాబాద్ ప్రకటించింది. పైన చెప్పిన 203 మురికి వాడలలో యీ క్రింద తెల్పిన 49 మురికివాడలను పైన చెప్పిన చట్టంలోని సెక్షన్ 3 (2) క్రింద వెంటనే స్వాధీనం చేసుకొనుటకు ప్రతిపాదింపబడి, స్వాధీనంనకు సంబంధించిన నోటిఫికేషన్ ప్రచురింపబడనున్నది. ఈ నోటిఫికేషన్ ప్రచురించక పూర్వం మురికివాడ లోని ప్రధానమైన భాగంపైన అభ్యంతరాలు ఏవైనా వుంటే తెలుపవలసిందిగా యీ స్థలం యొక్క యజమానులుగా క్లెయిమ్ చేయు వ్యక్తులను మరియు ఆసక్తి గల వ్యక్తులను కోరుచు నం. 23/UCD/D/83 తేదీ 3-11-1983 నందు ఒక షోకాజ్ నోటీసు ప్రచురింపబడింది. ఈ మురికి వాడక్రిందకు వచ్చు స్థలమును క్లెయిమ్ చేయు యిటువంటి వ్యక్తులు లేదా యిటువంటి స్థలము విషయంలో ఆసక్తిగల వ్యక్తులు పై నోటీసు నందు తెలిపిన విధంగా తమ అభ్యంతరములను 21-11-1983 నాడు లేదా అంతకు ముందుగా యీ క్రింది సంతకందారునకు దాఖలు పర్చవలెను.

సర్కిల్-1 ఎం. సి. హెచ్.

రంగేశ్ విడ్కి (వార్డు 18 బ్లాకు 7) మూసానగర్ (16-7) కాలదేరా (16-8).

సర్కిల్-2

కేసరిబాగ్ (14-1) చందూలాల్ సమాధి (20-5) చుడిబజార్ (లక్ష్మీ నారాయణ దేవాలయం) (14-8), పాత ఫీల్‌ఖానా (15-1) ఉస్మాన్ షాహి (జె. పి. టి) (15-4) ఇన్సిలాల్ బండ (21-7)

సర్కిల్-3

ముగ్గు గూడేస్లు (1-3) అంజుమాన్ ఖుదాదుల్ ముస్లిమిన్ (2-4) సుందర్‌నగర్ 'ఏ' (3-2) సుందర్‌నగర్ 'బి' (3-2), ఇందిరానగర్, (చప్పల్‌బజార్) (3-2) ముత్యాలబాగ్ (3-6) వడ్డర్‌బస్తీ (1-2), తాళ్ళబస్తీ (కవాడిగూడ) (1-3) ఇందిరానగర్ (మహాత్మానగర్) (1-4) నాగమయ్య కుంట (1-9) అడిక్‌మెట్ (వడ్డర్‌బస్తీ) (1-9) వడ్డర్‌బస్తీ (హర్జల్ పెంట) (2-4) కవాడిగూడ (1-3) ఇందిరానగర్ బసంత్‌టాకీస్ (3-2)

సర్కిల్-4

లక్ష్మీనగర్ (డియాటాకీస్) (10-2) లక్ష్మీదాస్ గార్డెన్ (10-4) నయుడ్ అలీగూడ (12-1) గవనగర్ (13-1) అంబేద్కర్‌నగర్ (సంగమ్) (13-6) వీరనగర్ (10-1). డి. ఎస్. నగర్ (10-3) దేవిబాగ్ (11-6)

సర్కిల్-5

నెహ్రూనగర్ (6-1) హుమాయిన్ పాతిమానగర్ (8-3) వెంకటేశ్వరనగర్ (బండారాహిల్స్) (8-2) యూసఫ్‌గూడా (8-3) విరాట్‌నగర్ (8-1)

సర్కిల్-6

శ్రీరామ్ భాగ్యనగర్ (5-9)

సికింద్రాబాద్

భగవంతపురం స్లమ్ (1-11), ఎస్. వి. రంగమ్ బిల్డింగ్ (1-11) ఎరుకల బస్తీ (బేగంపేట) (1-11) సైడెన్‌బాగ్ (2-4) విక్టోరియాగంజ్ (5-1) ముస్లిమ్ వర్క్‌షాప్ (6-1) సాంబమూర్తినగర్ (7-3), శివనగర్ (8-1), మారేడుపల్లి వెస్ట్ (10-1), హమాల్‌బస్తీ (10-7), మిట్టగూడ (రైల్వే హాస్పిటల్) (12-10), దత్తర్ కాంపౌండ్ (11-1).

స్పెషల్ ఆఫీసర్,
మునిసిపల్

గుంటూరు మునిసిపాలిటి

ఇంజనీరింగు విభాగము

టెండరు నోటీసు

ఇ. టి. నెం. 13/83-84 తేది. 14-11-1983.

ఈదిగువ తెలుపబడిన పనులకు సీలువేసిన టెండర్లు ఆఫీసు వేళలయందు తేది. 23-11-1983సాయంత్రము 3 గంటల వరకూ మున్సిపల్ కమీషనరు గారిచే స్వీకరించ బడును. దేరోజు సాయంత్రము 4 గంటలకు పోజరై నట్టి టెండరు దారుల ఎదుట గాని లేక వారిచే నియమితులైన వారి ఎదుటగాని టెండర్లు తెరువ బడును.

మున్సిపల్ ఇంజనీరు కార్యాలయములో సదరు పనుల షెడ్యూల్సు కొరకు ఒక్కొక్క పనికెదురుగా చూపించిన విధముగా ఖరీదు డబ్బును మున్సిపల్ ట్రెజరీలో తేది. 19-11-1983 సాయంత్రము 1 గంట లోపల కట్టిన చలానా రసీదుతో అప్లికేషను ఫారములు తేది. 19-11-1983 సాయంత్రము 5 గంటల వరకు స్వీకరించబడును. సదరు షెడ్యూల్సు తేది. 21-11-1983 సాయంత్రము 5 గంటల వరకు యివ్వబడును.

టెండరు ధరావత్తు సొమ్మును లేదు. 22-11-1983 సాయంత్రము 1గంటలోపల మున్సిపల్ ట్రెజరీలో చెల్లించుకొనవలెను. టెండరు ధరావత్తు సొమ్మును చెక్కుల ద్వారా డ్రాఫ్టుల ద్వారా స్వీకరించ బడును. ధరావత్తు కట్టిన చలానాలు టెండరుతో జతపరచవలెను. అట్లు లేనిచో తిరస్కరించబడును.

ప్రతి టెండరుదారుడు ఇన్‌కంటాక్సు క్లియరెన్సు సర్టిఫికేట్టును యివ్వవలెను. లేదా ప్రస్తుత సంవత్సరమునందు ఈ ఆఫీసులో యిచ్చిన ఎడల ఏనందర్భమును నందు యిచ్చినది తెలుపవలెను.

మున్సిపల్ కౌన్సిలు వారుగాని లేదా కాంట్రాక్టు కమిటీ వారుగాని ఏకారణము తెలుపకనే అన్ని టెండర్లు గాని లేదా ఏ ఒక్క టెండరునైనా తిరస్కరించు అధికారము కలిగి యున్నారు.

వ.నెం.	పనిపేరు	ఎస్టిమేటు మొత్తం.	ధరావత్తు సొమ్ము	టెండరు షెడ్యూలు ఖరీదు.	పనిపూర్తి చేయు కాలము.
1.	2.	3.	4.	5.	6.
		రూ.	రూ.	రూ.పై	
1.	బ్రహ్మానంద రెడ్డి మున్సిపల్ స్టేడియం ఆట స్థలమును ఎత్తు చేసి వర్షపు నీరు పోవుటకు చుట్టూ పిట్టి కాలువలు త్రవ్విన పిమ్మట స్టేడియం వెనుక భాగము నుండి ముద్దపల్లి డొంకమందరి కాలువలు కలుపుటకు రివెటుమెంటుతో కాలువలు నిర్మించుట.	1,90,000	4,750	50-00	2 నెలలు
2.	20వ వార్డు పాత గుంటూరు ఎమరాతి నగరులో 1వ లైనుకు మోటలు రోడ్డు వేయుట.	30,700	768	15-30	2 నెలలు
3.	పాత గుంటూరులో గల హిందూ బరియల్ గ్రౌండుకు పోవుటకై మోటలురోడ్డు వేయుట.	16,300	408	10-20	2 నెలలు
4.	23వవార్డు పాత గుంటూరులో వీధికి తూర్పు భాగమునకు తారురోడ్డు వేయుట.	15,300	383	10-20	2 నెలలు
5.	వెంగళరావు నగరులో రిజర్వుడు స్థలము. నందు రేడియో రూపు కట్టుట.	12,500	313	10-20	2 నెలలు

(సం.) సి. కృష్ణస్వామి,
కమీషనరు
గుంటూరు మునిసిపాలిటి

ఆంధ్ర సచిత్ర వార పత్రిక చదవండి

నవంబరు 14వ తేదిన నెహ్రూ 94వ జయంతి సందర్భంలో ఢిల్లీ శాంతివనంలోని ఆయన సమాధిపై పూలమాలలు ఉంచుతున్న ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి.

పదవికోసం ప్రాకులాడను: సుంకర

అగ్గిరుమ్మపేట, నవంబరు 17 కృష్ణా జిల్లాకు మొదటి విడతగా రు. 82 లక్షలు, తదుపరి రెండు సమాడు దఫాలుగా రు.80 లక్షలు తుఫాను నిధులు వస్తాయని వాటితో పాటు ఎన్.ఆర్.ఇబి. నిధులు ఒక కోటి 70 లక్షల రూపాయలు గ్రామీణ ఉపాధికల్పన కార్యక్రమం క్రింద రు. 2.40 కోట్లు వస్తాయని జిల్లా ఎరియా అధ్యక్షుడు శ్రీ సుంకర సత్యనారాయణ నిన్న ఇక్కడ చెప్పారు.

చిల్లకల్లు పంచాయితీ సమావేశంలో శ్రీ సుంకర పాల్గొన్నారు. సమితి అధ్యక్షుడు శ్రీ కె. శేషగిరిరావు, వివిధ గ్రామాల సర్పంచ్‌లు తమ గ్రామాల అవసరాలను గురించి ఆయనకు అడిగారు. వాటిలో రక్షిత నీటి సరఫరా, ప్రాథమిక పాఠశాల భవనాలు, రోడ్ల నిర్మాణం, విద్యుచ్ఛక్తి సంఖ్యకు సరిపడ ఉపాధ్యాయుల నియామకం ముఖ్యమైన అంశాలు వున్నాయి.

పెద్దపల్లి, ఎమర్రూరు ఉప ఎన్నికల గురించి ఆయన అభిప్రాయం అడుగగా, పెద్దపల్లిలో కులతత్వం, డబ్బు పెద్ద పాత్ర వహించి కాంగ్రెసు (ఐ) కి ఈ సీటు తప్పి పోయిందని, ఎమర్రూరులో కూడా కాంగ్రెసు (ఐ) డబ్బు ప్రభావం వల్ల తెలుగు దేశం అభ్యర్థికి పెద్ద మెజారిటీ రాలేదన్నారు.

సినీ స్టారుకి అని ఎన్. టి. ఆర్. మద్దతిస్తున్న 100 ఏళ్ల చరిత్రగల కాంగ్రెసు (ఐ) నాయకులు ఎమర్రూరులో సినీ నటి జయసుధచేత ఎన్నికల ప్రచారం చేయించడం చాలా సిగ్గు పడాల్సిన విషయం అని శ్రీ సత్యనారాయణ అన్నారు.

కృష్ణాజిల్లా పరిషత్‌లో ప్రవేశ పెట్టబడిన అవిశ్వాస తీర్మానం గురించి అడుగగా, నేను పదవి కోసం ప్రాకులాడటం లేదు. అందరూ నన్ను ఎన్నుకొంటే నేను చైర్మెనుగా వున్నాను. ఎన్నుకొంటే దిగిపోతాను. పదవి వున్నా లేకపోయినా ప్రజాహిత కార్యక్రమాలలో పాల్గొంటాను అని ఆయన చెప్పారు.

నిన్న ఇక్కడకు 5 కి. మీ. దూరంలోని షేర్ మహమ్మద్ పురంలో అగ్గిరుమ్మపేట కాలేజీ వారు ఏర్పాటు చేసిన ఎన్. ఎస్. ఎస్. శిబిరం ముగింపు సమావేశంలో ముఖ్య అతిథిగా శ్రీ సుంకర పాల్గొన్నారు. సభకు ప్రిన్సిపాల్ శ్రీ విశ్వేశ్వరయ్య అధ్యక్షతవహించారు. (ఇ)

జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థకు ఆరిక ఇబ్బందులు

హైదరాబాద్, నవంబర్ 17:

జాతీయ ఖనిజాభివృద్ధి సంస్థ (ఎన్. ఎం. డి. సి.) గత రెండేళ్ళలో లాభాలు సంపాదించినప్పటికీ వర్తమాన సంవత్సరంలో పరిస్థితి ఏమాత్రం బాగుండలేదని సంస్థ అధ్యక్షుడు శ్రీ పి. సి. గుప్తా విలేకరులకు తెలియజేశారు.

ఎన్. ఎం. డి. సి. పని చేయడం ప్రారంభించి 25 ఏళ్ళు పూర్తయింది. ఈ కంపెనీ ముఖ్యంగా ముడి ఇనుమును ఎగుమతి చేస్తుంది.

కంపెనికి 1981-82లో రూ 380 కోట్లు, 1982-83లో రూ 13.97 కోట్లు నికరలాభం వచ్చిందని, దీనితో 1981లో పేరుకు పోయిన నష్టం రూ 22.94 కోట్లు ఉండగా అది 1983 లో రూ 5.17 కోట్లకు తగ్గిందని శ్రీ గుప్తా తెల్పారు.

కాని 1983-84లో పరిస్థితి కాస్త మారైందని, అందుకు కారణం జపాను ముడి ఇనుముకు చెల్లించే ధరను 12.9 శాతం తగ్గించడమేనని ఆయన చెప్పారు. ప్రపంచ దేశాలన్నిటిలోకి జపాను, భారత్ నుండి ముడి ఇనుమును ఎక్కువగా దిగుమతి చేసుకుంటుంది.

ప్రపంచంలో ముఖ్యంగా జపాన్‌లో ఉక్కుపరిశ్రమలో మాంద్యం ఏర్పడటంవల్ల ఎగుమతులు కొంతతగ్గాయని శ్రీ గుప్తా తెల్పారు. ఎన్. ఎం. డి. సి. ముడిఇనుము గనుల ఉత్పత్తిశక్తి కోటిటన్నులకుపైగా ఉండగా గతికొద్ది సంవత్సరాలలో ఎగుమతులు ఈ మొత్తంకన్నా చాలా తక్కువగా ఉన్నది.

1983-84 సంవత్సరానికి చేతిలో ఉన్నఎగుమతి కాంట్రాక్టులు 60 లక్షల టన్నులకన్నా తక్కువే. ఇది కంపెనీ ఆర్థిక పరిస్థితిని బాగా దెబ్బతీసుకున్నది.

వచ్చే ఒకటిరెండేళ్ళలోకూడా పరిస్థితి ఆశాజనకంగా కనిపించడంలేదని శ్రీగుప్తా తెల్పారు.

కంపెనీకి నష్టాలు రావడానికి మరొక కారణం ధరలనిర్ణయంలో ప్రభుత్వం అవలంబిస్తున్న విధానమని ఆయన చెప్పారు.

ముడిఇనుము ఎగుమతులపై రైలు రాయితీలు, రేవుఛార్జీలు, ఎగుమతిసుంకం. లోహాలు, ఖనిజాల వ్యాపారసంస్థలఛార్జీలు పోగా మిగతాడబ్బు మాత్రమే తమకంపెనికి మిగుతుందని శ్రీ గుప్తావివరించారు. ఈ డబ్బు లాభాలమీద అటుంచి కంపెనీ కార్యకలాపాలకయ్యేఖర్చును భరించడానికే చాలదన్నారు.

పారిశ్రామిక ఉత్పత్తుల ఖర్చు ధరల బ్యూరో నిపార్సు చేసిన ప్రామాణికమైన ధరలను ఎన్. ఎం. డి. సి. కి చెల్లించాలని కేంద్ర ప్రభుత్వం ఇటీవల చేసిన నిర్ణయం పట్ల అయిన సంతృప్తిని వ్యక్తం చేశారు. ఈ నిర్ణయాన్ని అమలు పరిస్తే రానున్న సంవత్సరాలలో కంపెనికి ఆర్థికంగా మంచి ఫలితాలు రాగలవన్నారు.

కంపెనీ విశాఖపట్టణం ఉక్కుకార్మాగారానికి అవసరమయిన ముడి పదార్థం డోలమైట్‌ను ఉత్పత్తి చేయనున్నదని ఆయన తెలియ జేశారు.

ఆంధ్ర ప్రదేశ్‌లో అనంతపురం జిల్లాకు చెందిన వజ్రకరూర్‌లో, కృష్ణా జిల్లా నందిగామలో కర్నూలు జిల్లా రాచర్లలో ఎన్. ఎం. డి. సి. ప్రస్తుతం ప్రజల కొరకు అన్వేషణ జరుపుతున్నట్లు ఆయన చెప్పారు.

రైతులకు సహకార బ్యాంకుల మంజూరులో జాప్యం నివారణకు జానారెడ్డి విజ్ఞప్తి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 17:

సహకార సంస్థల ద్వారా రైతులకు ఇస్తున్న రుణాలలో జరుగుతున్న జాప్యాన్ని రూపుమాపడానికి గల మార్గాలను అన్వేషించవలసిందిగా సహకార, వ్యవసాయశాఖల మంత్రి శ్రీ కె. జానారెడ్డి ఆ శాఖలోని సిబ్బందికి సూచించారు.

రైతులకు సకాలంలో అప్పు అందకపోతే అది నిరుపయోగమని మంత్రి అంటూ, రుణ మంజూరులో జాప్యం చేయరాదు, రైతులను పదే పదే తిప్పడం వల్ల అతనికి శ్రమ, డబ్బు వృధా కాగలదని, ఏ లక్ష్యంతో తక్కువ వడ్డీకి రుణాలు ఇస్తున్నామో అది నెరవేరదని ఆయన అన్నారు.

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర సహకార యూనియన్ కార్యాలయ ప్రాంగణంలో ఏర్పాటుచేసిన 30 వ అఖిల భారత సహకార వారోత్సవాలను శ్రీ జానారెడ్డి సోమవారం ప్రారంభించారు. ఈ వారోత్సవాలు ఈనెల 14 నుండి 20వ తేదీ వరకు జరుగుతాయి.

ఈ సమావేశానికి రాష్ట్ర కార్మికశాఖా మంత్రి శ్రీ ఎం. రామచంద్రరావు అధ్యక్షత వహించారు.

శ్రీ జానారెడ్డి తమ ప్రసంగాన్ని కొనసాగిస్తూ, ప్రజాస్వామిక గ్రామీణ అభ్యుదయానికి సహకార ఉద్యమం వునాదివంటి దన్నారు. సహకార ఉద్యమాన్ని పెద్ద ఎత్తున రాష్ట్రంలో వ్యాపింప చేయడానికి ప్రభుత్వం సంసిద్ధంగా వున్నదన్నారు

గ్రామాలలోని సమస్యలను ప్రభుత్వం ద్వారానే గాకుండా సహకార రంగం ద్వారా పరిష్కరించుకోవచ్చునని మంత్రి అంటూ అందుకు అందరూ కృషిచేయాలన్నారు.

సహకార ఉద్యమ లక్ష్యాలను ప్రజలకు తెలియజెప్పవలసిన అవసరత ఎంతైనా ఉన్నదన్నారు.

మంత్రి శ్రీ రామచంద్రరావు తమ అధ్యక్షోపన్యాసంలో సహకార ఉద్యమం ప్రజల ఉద్యమమని అధికారులు ప్రజలకు తెలియజేయాలన్నారు.

రాష్ట్ర సహకార యూనియన్ మాజీ అధ్యక్షుడు శ్రీ జి. చంద్రశేఖరనాయుడు పౌర సరఫరాల సంస్థ, పౌర సరఫరాల శాఖ రాష్ట్రంలో సహకార ఉద్యమాన్ని బూనీ చేశాయని వివర్శించారు. రాష్ట్ర సహకార యూనియన్ వంటి మాతృ సంస్థను రాజకీయాలకు దూరంగా ఉంచాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

సహకార రంగం ద్వారా రైతులకు ఇస్తున్న స్వల్పకాలిక రుణాలు రైతులకు సకాలంలో అందడంలేదనీ శాసన సభ్యురాలు కుమారి కాంత్రగడ్డ ప్రసూన చెప్పారు.

మాజీ పార్లమెంటు సభ్యుడు శ్రీ కోట పున్నయ్య చిత్తశుద్ధి పున్నప్పుడే సహకార ఉద్యమ లక్ష్యం నెరవేరుతుందన్నారు.

సికిందరాబాదులోని కృష్ణి సూపర్ మార్కెట్ మేనేజింగ్ డైరక్టర్ శ్రీమతి లలితాగిర్: వ్యవసాయ, గ్రామీణాభివృద్ధి జాతీయబాంక్ జనరల్ మేనేజర్ శ్రీ ఎస్. ఆర్. కె జైదీ కూడా ప్రసంగించారు.

హైదరాబాదు జిల్లా సహకార కేంద్ర బాంక్ అధ్యక్షుడు శ్రీ ఎస్. సాయిరెడ్డి సహకార వారోత్సవ ప్రత్యేక సంచికను విడుదల చేశారు.

ఐ. సి. ఎ. కార్యవర్గ సభ్యుడు పండే శాన్ని సహకార సంఘాల రిజిస్ట్రార్ శ్రీ ఎస్. కె. అరోరా, రాష్ట్రపతి, ప్రధాని తదితరుల సందేశాలను రాష్ట్ర సహకార యూనియన్ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శ్రీ టి. రామసుబ్బారావు చదివారు.

రాష్ట్ర సహకార యూనియన్ అధ్యక్షుడు శ్రీ పి. వి. మోహన్ స్వాగతం చెప్పారు సహకార శిక్షణా కేంద్రం ప్రిన్సిపాల్ శ్రీ కె. నరసింహారెడ్డి వందన సమర్పణ చేశారు.

"మైనారిటీల విద్యా సంస్థ" నిర్వచనం: హైకోర్టు భావం

హైదరాబాదు, నవంబర్ 17:

భాషరీత్యా గాని మతరీత్యా గాని అల్పసంఖ్యాక వర్గంగా వున్నవారు నెలకొల్పే విద్యా సంస్థలు రాజ్యాంగ పరంగయిన రక్షణ కోరాలంటే వాటిని నెలకొల్పిన వ్యవస్థాపకుల అసలు ఉద్దేశం ఏమిటో తెలియడం అవసరమని హైకోర్టు న్యాయమూర్తి శ్రీ పి. ఎ. చౌదరి తీర్పునిచ్చారు. ఇప్పటివరకు మైనారిటీ వర్గంకు చెందిన వారు నెలకొల్పిన ఏ విద్యాసంస్థ అయినా మైనారిటీల విద్యా సంస్థగా భావించబడుతూ వచ్చింది. రాజ్యాంగం 30(1) అధికరణం కొన్ని రక్షణలు వాటికి ప్రసాదిస్తున్నది. మైనారిటీలు స్వయంగా వాటిని నిర్వహించుకోవచ్చు.

కార్నాకాలోని సంపి కాలేజ్ ఆఫ్ కామర్స్ ఇన్‌ఛార్జి క్రిస్పిసాలుగా నియామకానికి శ్రీ సి. ఎన్. ప్రసాద్ ఒక రిట్ దాఖలు చేశారు. ఉన్నత విద్యా శాఖా డైరెక్టర్ ఇదివరలో కళాశాల యాజమాన్యానికి ఇచ్చిన ఆదేశాలను దురభిప్రాయదారు పేర్కొన్నారు.

రిట్ ను యాజమాన్యం సవాలు చేసింది. ఇది మైనారిటీల విద్యాసంస్థ గనుక డైరెక్టర్ ఆదేశాలు అమలు పరచనవసరం లేదని వాదించింది. కాని న్యాయమూర్తి ఈ వాదన త్రోసివుచ్చారు. అధికరణం 30(1) గురించి వేరే అర్థం చెప్పారు.

మైనారిటీలు "తమకిష్టం వచ్చిన" విద్యా సంస్థను ఏర్పాటు చేసుకొని నిర్వహించుకోవచ్చని ఈ అధికరణం చెబుతున్న ఆ పదానికిగల అర్థం గురించి మరీ నొక్కి చెప్పారాయన తెలిపారు. మైనారిటీ విద్యా సంస్థ పెట్టి సాధారణ సెక్యులర్ విద్య బోధిస్తున్నారా, యావత్తు సమాజానికి సేవ చేస్తున్నారా, అదే వ్యవస్థాపకుల లక్ష్యమా లేక పలానా మైనారిటీ వర్గమునకు విద్యా ఆర్థిక కార్యకలాపాలను పరిమితం చేయదలిచారా అనేది స్పష్టంగా తెలియాలన్నారు. మైనారిటీలు ఏ విద్యాసంస్థ పెట్టుకున్నా దానికి చట్టంనుంచి మినహాయింపు ఇవ్వవచ్చన్న భావం వ్యాపించడం దురదృష్టకరమని తీర్పులో పేర్కొన్నారు.

ఈ కళాశాల మైనారిటీ విద్యా సంస్థ కాదని న్యాయమూర్తి అభిప్రాయపడుతూ రిట్ దరఖాస్తు కొట్టివేశారు. డైరెక్టరు ఇచ్చినట్లు చెప్పబడుతున్న ఆదేశాలు చట్టపరమయినవి కావని అమలుకు వీలయిన పరిజ్ఞాన సంబంధమయినవి కూడాకావని స్పష్టం చేశారు.

సిమెంటు ధూళి ఆరోగ్యానికి హానికరం కాదట!

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

విజయవాడ, నవంబరు 17: కడచిన కొద్ది రోజులుగా విజయవాడలోని అన్ని ప్రాంతాల ప్రజలు సిమెంటు ధూళి వాత పడుతున్న విషయం తెలిసిందే. ఈ ధూళి గతంలో కొద్ది ప్రాంతాలకే పరిమితమయి వుండేది. పని గాలులు ప్రారంభించిన దరిమిలా ఈ ధూళి యిప్పుడు అన్ని ప్రాంతాలకు విస్తరించి, పెద్ద బెడదగా తయారయింది. ఈ సమస్య నివారణకు తాము తీసుకుంటున్న చర్యలను వివరించడానికి ఆంధ్ర సిమెంటు కంపెనీ అధినేతలు నిన్న సాయంత్రం ఏర్పాటు చేసిన పత్రికా గోష్ఠిలో వోక్తృత్వమియాన్ని చెప్పారు. అదేమిటంటే సిమెంటు ధూళి ఆరోగ్యానికి ఏ మాత్రం హానికరం కాదని. అదేమిటి ఈ ధూళివల్ల జనానికి టి. బి. మొదలయిన వ్యాధులు వచ్చే అవకాశం వుంది కదా అని విలేకరులు చెప్పినప్పుడు వారు భారత సిమెంటు పరిశోధనా సంస్థకు చెందిన డాక్టర్ పి. పి. విశ్వేశ్వరయ్య నివేదికను, విజయవాడ మెడికల్ మూవరింగ్ కంటెంట్ నివేదికను ఉటంకించారు. సిమెంటు ధూళి ఆరోగ్యానికి హాని కలిగించదని, సిమెంటు కర్మాగారాలలో ఎవి చేసే కార్మికులకు టి. బి. సోకిన పందర్భాలు చాలా అరుదని డాక్టర్ విశ్వేశ్వరయ్య తమ నివేదికలో చెప్పినట్లు ఫ్యాక్టరీ అధినేతలు తెలిపారు. సిమెంటు ధూళి వల్ల న్యూమోనియా గాని, ఆరోగ్యం చెడిపోదని విజయవాడ మెడికల్ మూవరింగ్ కంటెంట్ కూడా కితాబు యిచ్చినట్లు వారు పేర్కొన్నారు. ఆంధ్ర సిమెంటు కంపెనీ సిబ్బంది సంఘాలలో ఒక సంఘం అధ్యక్షుడయిన శ్రీ జి. సుబ్బారావు కూడా ఈ వాదనను సమర్థించారు. తమ సభ్యులలో ఎవరూ కూడా ధూళి వల్లగాని జబ్బు పడిన వారులేరని ఆయన ఘంటాపథంగా చెప్పారు. మరి ఈ ధూళి ఇల్లంతా, ఒడలంతా చుట్టివేసి తమ ఆరోగ్యాలు చెడిపోయే ప్రమాదం ఏర్పడిందని ఫిర్యాదుచేస్తూ విజయవాడ పౌరులు పోస్టుకార్డు విజ్ఞప్తులను మిల్లువారికి పంపిస్తున్నారు.



1977లో అప్పటి ముఖ్యమంత్రి శ్రీ జలగం వెంగళరావు అనంతపురానికి బస్ స్టేషన్ అవసరాన్ని గుర్తించి పునాదిరాయి వేశారు. ఇప్పటికీ అక్కడ ఆ రాయి తప్ప, ఇంతవరకు బస్‌స్టేషన్ అవతరించలేదు ఈ బస్ స్టేషనుకు ఏడేళ్ల శని దోషం ఉందేమో తెలియదు. మరో ఏడాదిగడిస్తే అదీ పోతుంది కదా అని పట్టణ ప్రజలు అంటూంటారు. ఆర్. టి. సి. వారికి అనంతపురం అంటే కోపం ఎందుకో కూడా అర్థంకాదు. ఇప్పుడు అన్నమీద ఆశలు ఏం అవుతాయో అని పౌరులు ఎదురుచూస్తున్నారు.

తప్పక చదవండి!

భారతి

సాహిత్య మాసపత్రిక

★

తెలుగువారి సంస్కృతికి ప్రతిబింబం

★

విడి ప్రతి రూ. 4-00

రు. 40,000 విలువచేసే బహుమతులు గెలవండి

మొదటి బహుమతి
కాలేజీ కాలేజీ సైకిల్ లేదా రు. 9000/- నగదు.
రెండవ బహుమతి
టూ-ఇన్-వన్ స్టీరియో లేదా రు. 4000/- నగదు.
110 కాన్సోలేషన్ బహుమతులు
(i) ఎటిస్ మిక్సర్ గ్రైండర్, తగ్గింపు ధర రు. 300/- లేదా
(ii) ఆల్ పర్పస్ ప్రెస్సర్ రు. 220/- లేదా
ఈ ప్రకటన ధ్యేయం అమ్మకాలను పెంచటం.
ఈ క్రింద మూడు పదునల్లో, ఏ పద్యమంది కూడా 57 పద్యపు పరంగా 15 నుంచి 23 వరకే అంకెలు వాడాలి.
10+23+16 = 57 ఉదాహరణకు
17 19 21
22 15 20
మూడు పేరువలపిందల్లా కలిపి పరంగా ఎటు చూసినా 60 పద్యపు పరంగా మూడు పదునల్లో 16 నుంచి 24 వరకూ అంకెలు వాడాలి.
నిబంధనలు:
ఒక కుటుంబం నుంచి ఒక ఎంట్రీ మాత్రమే అంగీకరిస్తాం. పరిష్కారాలు తెలపగానే వివేచనకు తెలియజేస్తాం. దూరమార్గం వారిది తుది నిర్ణయం. మా ఎంట్రీలను 10 రోజుల్లో పంపండి. మా చిరునామా ఇంగ్లీషులోగాని, హిందీలోగాని మాత్రమే వ్రాయండి.
PRIMIER ELECTRONICS
Post Box No. 2715, Karol Bagh, New Delhi-5

భాగ్యలక్ష్మి బంపర్ డ్రా టికెట్ కొనండి
వరద సహాయ నిధికి సహకరించండి

భాగ్యలక్ష్మి
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర లాటరీ
దీపావళి బంపర్ డ్రా!
30
బంపర్ బహుమతి: రూ. లక్షలు
ప్రత్యేక బహుమతి: రూ. 5 లక్షలు
5 మొదటి బహుమతులు: ఒక్కొక్కటి రూ. 1 లక్ష
మొత్తం బహుమతుల విలువ: రూ. 68,83,000
మొత్తం బహుమతుల సంఖ్య: 1,63,255
టిక్కెట్ వెల: రూ. 3/-
డ్రా తేది 23.11.83

ఆంధ్రపత్రిక

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు 1938 - 1972

గంటల పంచాంగం

శ్రీ రుధిరోద్గారినామ సం. కార్తీక శు. త్రయోదశి: శుక్రవారం

1983వ సం. నవంబరు 18 శుక్రవారం, శు. త్రయోదశి పా. 6.37, అశ్విని, తె. 4.31, వర్జ్యం: రా. 12.22 మొదలు 2.02 వరకు.

1983వ సం. నవంబరు 19 శనివారం, శు. చతుర్దశి: సా. 6.24, భరణి: తె. 4.51, వర్జ్యం: ప. 2.15 మొదలు 3.52 వరకు.

ఒరులేయవి యొనరించిన నరవర యప్రియము తనమనంబునకగు దా
నొరులకు నవి సేయకునికి పరాయణము పరమ ధర్మపథములకెల్లన్.
[మహాభారతము]

శ్రీ రుధిరోద్గారినామ సం. కార్తీక శు. త్రయోదశి: శుక్రవారం

శ్రీమతి శాలినీతాయి పాటిల్ గెలుపు

మహారాష్ట్ర ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి శాలినీతాయి పాటిల్ సాంగ్లీ ఉప ఎన్నిక ద్వారా లోకసభకి ఎన్నుకోబడ్డారు. ఈ స్థానం ఇంతకి ముందు ఆమె భర్త గెలిచినదే. ఆయన మమారు లక్షా అరవయి ఏడు వేల వోటుల మెజారిటితో గెలిస్తే ఈమె ముప్పయి ఆరు వేలకి కొంచెం తక్కువ మెజారిటితో గెలిచారు. శ్రీమతి శాలినీతాయి పాటిల్ ఒక వలుకుబడిగల రాజకీయవాదిగా పేరు పొందారు. ఆమె లోకసభకి ప్రవేశించటం మహారాష్ట్ర అసమ్మతి వాదులకి కొందరికి ఇష్టం లేదని కొన్ని వార్తలు సూచించాయి. ముఖ్యమంత్రి శ్రీ పాటిల్ వ్యతిరేకులలో ప్రముఖులు శ్రీయుతులు అంతూలే, ఆదిక్, భోసన్‌లే వగయిరాలు ఉన్నారుట. వీరి వర్గాలు ఎన్నికలో శ్రీమతి పాటిల్‌కి వ్యతిరేకంగా పనిచేసినట్లు ఆరోపణలు వెలువడ్డాయి. ఎవరు ఏమి చేసినా ఆమె మాత్రం లోకసభకి ఎన్నిక అవగలిగారు. ఆమె కొత్త ఢిల్లీలో ఉంటే ఆమె భర్త శ్రీ పాటిల్ పరిస్థితి కొంచెం మెరుగు పడుతుందని అనుకోవాలి. ఒకప్పుడు మహారాష్ట్రలో రాజకీయాలు నిలకడగానే ఉండేవి. శ్రీ యశ్వంతరావు చవాన్ తరువాత ముఖ్యమంత్రిగా ఉన్న కీ. శే. వసంతరావు నాయక్ కూడా ఎక్కువగా ఒడుదుడుకులు లేకుండానే పాలించారు. శ్రీమతి గాంధీ, ఆమె కుమారుడు కీ. శే. సంజయగాంధీ ముఖ్యమంత్రుల పదవులలో వ్యక్తిత్వం ఉన్నవారు లేకుండా చెయ్యటం మొదలు పెట్టినప్పటి నుంచీ మహారాష్ట్ర రాజకీయాలు మారిపోయాయి. మార్పు మంచికి వచ్చిందని అనటానికి కూడా వీలు లేదు. శ్రీ శంకర్‌రావు చవాన్ అనంతరం మహారాష్ట్ర ముఖ్యమంత్రి పదవి విలువ బాగా తగ్గిపోయిందనే అనాలి. శ్రీ అంతూలే హయాము అవినీతికి పేరుపొందింది. శ్రీ బోనస్‌లే పరిపాలన నవ్వుల పాలయింది. శ్రీ వసంతదాదా పాటిల్ మహారాష్ట్ర రాజకీయాలలో బాగా పేరుమోసినవారు. ఆయనకి అక్కడి సహకార చక్కెర ఫ్యాక్టరీలని నడిపేవారి మద్దతు బాగా ఉన్నట్లు చెప్పబడుతూ ఉంటుంది. ఇటీవలే మహారాష్ట్రలో మరొక పరిణామం వస్తున్నట్లు కూడా చెప్పబడుతోంది. ఆ రాష్ట్రంలో మరాఠా కులానికి చెందినవారి పలుకుబడి అధికం. శ్రీ పాటిల్ ఈ కులానికి చెందినవారే. ఆయనని పడగొట్టటం మరాఠాలకి అవమానం అన్న నినాదం ఒకటి బయలుదేరినట్లు కొన్ని వ్యాఖ్యలు సూచించాయి. ఇదంతా ఎంతవరకు నిజమో చెప్పటం కష్టం కాని కొందరు మరాఠా ప్రముఖులు అసమ్మతి వర్గంలో చేరారనటంలో సందేహం లేదు. శ్రీ అంతూలే వీరందరికీ నాయకత్వం వహించినట్లు చెప్పబడుతూ ఉంటుంది. ముఖ్యమంత్రి శ్రీ పాటిల్ ఆరోగ్యం అంత బాగా లేకపోవటంచేత ఆయన తమ వ్యతిరేకులని తగినంతగా అదుపులో పెట్టలేక పోతున్నారుట. ఆరోగ్యం చెడిపోతే ముఖ్యమంత్రి పదవిని నిర్వహించటం కష్టమే. కాంగ్రెసు (ఇందిర) పార్టీకి శ్రీమతి గాంధీ ఏకైక నాయకురాలయినా సరే ఆమె రాజకీయ పక్షంలో ముఖ్యమంత్రులు విపరీతంగా మారిపోతూ ఉంటారు. శ్రీ పాటిల్‌కి తమ సతీమణి బాసట ఎంత ఉన్నప్పటికీ ఆయన తక్కిన కాంగ్రెసు (ఇందిర) పార్టీకి చెందిన ముఖ్యమంత్రులు గురి అయ్యే ప్రమాదాలకి గురికాక తప్పదు. త్వరలోనే శ్రీ పాటిల్‌కి వారసులు ఎవరు అన్న ప్రశ్న అధికంగా వినపడినా ఆశ్చర్యం లేదు. కాంగ్రెసు (ఇందిర) పార్టీలో సంస్థాగత ఎన్నికలు జరగటం లేదు. కొందరు వ్యక్తుల ఇష్టాయిష్టాలనిపట్టి ముఖ్యమంత్రులు మొదలయినవారు మారిపోతున్నారు. ఈ పరిస్థితి మారగలదని ఆశించాలి.

వల్లూరు ప్రజలచే బస్సుల ఘెరావో

తెనాలి, నవంబరు 17 తెనాలి సమీపాన గల వల్లూరువద్ద నిన్న బుధవారం 9 గంటలయింది ఆర్.టి.సి. బస్సులను ఆగ్రహించిన సుమారు 500 మంది ఆపివేశారు.

నిన్న సాయంత్రం 3 గంటలు అయినా బస్సులను నడుపు నీయలేదు గ్రామస్తులు. సోలీసులు వచ్చినా వారి సమస్య పరిష్కారం కానిదే మేము బస్సులను నిలిపివేస్తామని నట్టుబట్టారు. బస్సులను వారి వూరిలో ఆపడం లేదని ప్రయాణికులు చాలా ఇబ్బందికి గురిఅవుతున్నారని, అక్కడదిగేవారు ఉంటేతప్ప నిలపడం లేదని లగేజీనిఎక్కించుకోవడం లేదని వాటి విషయాన్ని అధికారులకు ఎన్ని ఫిర్యాదులు చేసినా పట్టించుకో లేదని వారు అంటున్నారు. (క).

అక్రమవ్యాపారి అరెస్టు

ఏలూరు, నవంబరు 17 తాడేపల్లిగూడెం తాలూకా అంతపల్లి గ్రామానికి చెందిన ప్రగళ్ళపాటి బుచ్చయ్య అను కిరాణా షాపు వీరు కిసనాయిలు టీలు రూ. 1.98 పైసలకు అమ్ముతున్నారని టీలు 5 రూపాయిలకు అమ్ముతుండగా నిఘా విభాగం అధికారులు అరెస్టు చేసినట్లు సూచనలు పంపి, దర్యాప్తు జరుపుతున్నట్లు జిల్లా కలెక్టరు శ్రీ ఎస్. లక్ష్మీ నారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. (వి)

ఆహార కర్రీని అరికట్టడం అసాధ్యమా?

ఆహార వస్తువులు, పదార్థాలను కల్తీ చేస్తున్న కారణంగా దేశం పలుప్రాంతాలలో అనేక కొత్తవ్యాధులు ప్రబలి ప్రజలను పీడిస్తున్నాయి. పత్రిక మార్గాలద్వారా జాతీయాలను అర్థించడానికి కొందరు వ్యాపారులు పూనుకోవడం వల్ల ఇటీవల ఆహార కల్తీసమస్య ఉధృతరూపం దరించింది.

మార్కెట్‌లో లభ్యం అయ్యే ప్రతి ఏడు ఆహార వస్తువులలోను, ఒకటి కల్తీచేయబడుతున్నట్లు పరిశోధనల ద్వారా వెల్లడయింది. పాలు, వాటి ఉత్పత్తులు, వంటనూనె, వనస్పతి, పప్పుదినుసులు, ఆహార ధాన్యాలలో ఎక్కువశాతం కల్తీ జరుగుతున్నట్లు కేంద్ర ఆరోగ్య శాఖా సంస్థ విడుదలచేసిన నివేదికలో పేర్కొనబడింది.

1971 లో దేశంలోని ప్రయోగశాలల్లో 1లక్ష 50వేల ఆహార నాణ్యతకు కల్తీ పరీక్షలు చేయగా 1975నాటికి వాటిసంఖ్య 1లక్ష 97 వేలకు పెరిగి, 1980 నాటికి 1 లక్ష 28వేలకు తగ్గింది. 1971 – 74 సంవత్సరాల మధ్య 20 నుంచి 21 శాతం, 1975–78ల మధ్య 14.7 శాతం, 1980లో 13శాతం ఆహార నాణ్యతకు కల్తీ చేయబడినట్లు కనుగొనబడింది.

ఉత్తర ప్రదేశ్, తమిళనాడు, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్‌లలో ఆహారకల్తీ ఎక్కువగా జరుగుతున్నది. కల్తీని నిరోధించడానికి ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు కట్టుదిట్టమైన చర్యలు తీసుకోనకారణంగా ఆ సమస్యను అంతమొందించడానికి వీలు పడడంలేదు.

మధ్యప్రదేశ్‌లో విస్తారంగా సంభవిస్తున్న 'శేనరిషపు'మూలంగా ఆ రాష్ట్రంలో ప్రతి సంవత్సరం వేలాదిమంది కాళ్ళు చేతులు పోగొట్టుకుంటున్నారు. గత సంవత్సరం అధిక సంఖ్యలో మరణిస్తున్నారు. గత సంవత్సరం సెప్టెంబరులో శేషరాష్ట్రంలోని పైపీడిలో కల్తీ సారాయి త్రాగి సుమారు 85 మంది అస్వస్థులు కోల్పోయారు. కొన్ని ప్రాంతాలలో ప్రజలువున్న పాత్రలలో కలుషితమైన నీళ్లు, రాగి రేకులు, దాడిన బ్యాటరీలు, తుమ్మబంగారంవంటి హానికరమైన పదార్థాలతో సారాయి తయారుచేయబడుతున్నట్లు అధికారులు తెలియజేశారు.

ఆహార కల్తీ నిరోధక చట్టం(1954)ను కఠినతరంగా అమలుపరచడానికి రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు తీసుకోవలసివుంది. ఆ చట్టంలో పూర్తిగాఇందించిన నిబంధనలను ఉల్లంఘించే సంస్థల యజమానులను, వ్యక్తులను ప్రత్యేక కోర్టులముందుహాజరుపరచి శిక్షలు వేయాలి.

ఆహార తనిఖీ అధికారులు ప్రయోగశాలలకు పంపిన అనేక ఆహారనాణ్యతలో కల్తీ చేయబడలేదని కనుగొనబడిన సందర్భాలలో సిబ్బంది అనేక సమస్యలను ఎదుర్కొనవలసి వస్తున్నది. సిబ్బందికి భద్రత కల్పించే కార్యక్రమాలను నిర్వహించవలసి వుంది. అంతేకాక, కల్తీలను కనుగొనే ఆధునిక యంత్రాలు, పరికరాలు వారికి పరహరాచేయాలి.

కొన్ని సందర్భాలలో ఉత్పత్తి కేంద్రాలలో జరిగిన ఆహార కల్తీవల్ల దోషులు తప్పించుకుని చిల్లర వర్తకులు శిక్షలకు లోనవ్వడం జరుగుతున్నది. దీన్నుంచి సీసాలద్వారా సరఫరా అవుతున్న నూనె, ఆహార పదార్థాలు భారతీయ ప్రమాణాల సంస్థ పరీక్షలు చేసిన అనంతరం మార్కెట్‌లో అమ్మకానికి అనుమతించాలి.

కొన్నిరకాల క్రిమి సంహారక మందుల వల్ల ఆహారధాన్యాలు కలుషితం అవుతున్నట్లు తేలింది. పండ్లపొలాల స్వాధీనిక పరిస్థితులుకూడా విషపూరిత ద్రావణాలు మిశ్రమమవుతున్నట్లు పరిశోధనలు తెలుపుతున్నాయి.

వ్యవసాయశాఖ నిర్వహించి భూసారపరీక్షలు నిర్వహించి అయా ప్రాంతాలలోని భూములకు అనువుగావుండే పంటలనుగురించి రైతులకు సూచించాలి. విషపూరితద్రావణాల శక్తిని తగ్గించడానికి పద్ధతులు తీసుకోవడంతో పాటు, మంచి నిర్మాణాలను రైతులకు సరఫరా చేయవలసివుంది.

వ్యాపారులు, వినియోగదారుల మధ్య సత్సంబంధాలను ఏర్పరచడానికి పట్టణ, గ్రామప్రాంతాలలో వినియోగదారులసంఘాలను ఏర్పాటు చేయాలి. ఆహారకల్తీలను అరికట్టడానికి వర్తక సంఘాలు పాటుపడవలసి వుంది.

శేషలం శాసనాధికారాలా ఆహారకల్తీ సమస్యను స్వస్తిచెప్పడం అసాధ్యం. విద్యాకార్యక్రమాలనునిర్వహించి వ్యాపార దృష్టితోకాక, సేవా దృక్పథంతో వ్యాపారులు, ఉత్పత్తిదారులు ప్రవర్తించునట్లు చేయవలిగినవారు కల్తీపెనుభూతం మన సామాజిక వ్యవస్థనుంచి అదృశ్యమవుతుందని నిస్సందేహంగా చెప్పవచ్చును.

—రావుల శ్రీరామచంద్రమూర్తి

కంబదూరు ప్రశస్తి

అనంతపురం జిల్లాలో క్రొత్తగా ఏర్పాటైన తాలూకాలలో కంబదూరు ఒకటి.

దీనిని పూర్వం "కమలదూరు" అని పిలిచేవారు.

ఇక్కడ మల్లేశ్వరస్వామి ముఖమంటపం కప్పు మీద "కమలము" అత్యద్భుతముగా చిత్రించబడినందున ఈ గ్రామము కమలదూరు అయినదనీ, క్రమముగా కమలదూరే కంబదూరు అయినదని జనశ్రుతి.

కంబదూరులోమూడు దేవాలయాలు ప్రాధాన్యత సంతరించుకున్నవి. వీటన్నిటిలో జైన చిహ్నములు స్పష్టముగా గోచరమవుతున్నవి. రెండు పూజార్హతలేనివై త్యజించబడినవి.

మల్లేశ్వరస్వామిఆలయాన్ని స్థానికులు చోళ దేవాలయమందురు. కానీ జైనిని బట్టి దానిని తూర్పు చాళుక్యుల నిర్మాణంగా చారిత్రకులుగుర్తించినారు.

ఈ ఆలయం కొంత స్వటికంవంటి రాతితోనూ, కొంత నల్లరాతితోనూ నిర్మించబడింది.

మల్లేశ్వరస్వామి ఆలయంలోని శివలింగం చాలపెద్దది. ఈ ఆలయ ప్రాంగణంలోనే పార్వతి, వీరభద్ర, గణేశులకు చిన్న మందిరాలు వున్నవి.

జైన బస్తిపేరిటగలదేవాలయంలో దిగంబర జైన శాఖకు చెందిన తీర్థంకరుని నగ్న విగ్రహమున్నది.

శాలివాహన శకం 1434లో శ్రీకృష్ణదేవరాయలు ఇక్కడ ఆలయానికి దానమిచ్చినట్లు శాసనమొకటి తెలుపుచున్నది. శ్రీకృష్ణదేవరాయం ప్రతినిధి విధుపణ్ణ యాజై వరహాలు నిచ్చినట్లుమరొకశాసనం పేర్కొన్నది.

ప్రముఖ విమర్శకులు శ్రీ రాళ్ళపల్లి అనంతకృష్ణ శర్మ జన్మస్థలమైన "రాళ్ళపల్లి" ఆంధ్రదేశంలోని ఏకైక హరిహరనాథ దేవాలయముగల "తూముకుంట" కంబదూరునమీపంలో వున్నవి.

—రావినూతల శ్రీరాములు.

తెలుగు

టీచర్‌గా నియమించండి

ఆర్యా, 1975సంవత్సరము నుండి మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రమునందు అనియత విద్య ప్రారంభించినారు. అప్పటి నుండి ఇప్పటి వరకూ పని చేయుచున్నవి అనియత విద్యాకేంద్రములు. అనియత విద్యాకేంద్రములో పనిచేయుచున్న ఇన్‌స్ట్రక్టర్‌కు నెలకు గౌరవ వేతనము 50 రూ॥లు చొ॥న 1979 సెప్టెంబరు వరకు ఇచ్చినారు. మరల 1980 నవంబరు నుండి నెలకు 104గౌరవ వేతనము ఇచ్చుచున్నారు. అయితే అనియతవిద్యాకేంద్రములలో పని చేయుచున్న వారికి కూడా ఏకోపాధ్యాయునకు ఉన్నంత పనిఉన్నది. వీరిని కూడా ఎలిమెంటరీస్కూల్సులో టీచరుగా నియమించవలసి ఉన్నది.

పి. రాజేంద్రప్రసాద్, అధ్యాపకుడు, నాన్‌ఫార్మల్ ఎడ్యుకేషన్ సెంటర్, భోగిరెడ్డిపల్లి 521131. (కృష్ణా).

మనవి

ఆర్యా, నిన్న మొన్నటి భారీ వర్షాలకి, వరదలకి పట్నాలు పట్నాలే నీటిలో మునిగిపోయాయి, ఐనా యీ రోజునఏలూరు కాలువలోనీరులేదంటే ఆశ్చర్యంగా వుందోచ్చును. ఇది పచ్చి నిజం. ఏలూరు పట్టణంలో వున్న పంపుల చెరువుల్లో వున్ననీరు సుమారు 3 లక్షల మందికి మూడు రోజులకి మించి సరిపోదని ప్రజలు భయపడుతున్నారు.వెంటనే కృష్ణ కాలువకి నీరు ఒదలాలని యిరిగేషన్ సర్కిల్ అధికార్లకు నా మనవి.

తూర్పు లాకుల దగ్గర గోదావరి కాల్వలో నుంచి, వాటిని పంపుల చెఱువుల వద్దు యింజన్ల ద్వారా తోడించి పంపుల చెరువుల్లోకి మళ్ళించి మంచినీటిని పౌరులకి సరఫరా చేయమని ఏలూరు పురపాలక సంఘానికి నా మనవి.

పి. ఎస్. వరప్రసాదరావు,ఏలూరు రోడ్, హనుమాన్ జంక్షన్.

ఇబ్బందులు

ఆర్యా, కలిదిండి ప్రాంతంలో రోడ్లు మరీ అధ్వాన్న స్థితియందున్నవి. గత రెండు నెలలలో ఆర్.టి.సి. బస్సు పడిపోవుట కూడా జరిగినది. ప్రయాణీకులు చాలా యిబ్బందులకు గురి అవుతున్నారు.

ఎన్. కృష్ణ, కలిదిండి—521344.

పరిసంగము

ఆర్యా, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణ దినోత్సవం సందర్భముగా ముఖ్యమంత్రి గారు రాష్ట్ర ప్రజలకు "సందేశం" ఇస్తూ చేసిన ప్రసంగము వింటుంటే రేడియోలో సినిమా డైలాగులలోకూడినసదీపాత్రాభినయంవింటున్నామా! అన్నట్లుగా ఉంది. తన సాటి ముఖ్య మంత్రులు ఏలా ప్రసంగము ఇచ్చేది కాస్త గమనించి నేర్చుకోండి! ఎక్కడైన తన ప్రసంగములో మాటి మాటికీ ఇది తెలుగు గడ్డ,ఇదితెలుగు నేల అంటాడు. ఇది తెలుగు గడ్డ తెలుగు నేల కాదు అని ఎవడు అన్నాడు?

కె. సి. రామమూర్తయ్య, సంధ్యాల రోడ్, మైదుకూరు.

మరలా రోడ్లు నిర్మించాలి

ఆర్యా, మన ఆంధ్రప్రదేశ్‌లో తాలూకాలలోను గ్రామాలలోను రోడ్లు సరిగా లేనందు వలన అందరికీ ఇబ్బందుగానే యున్నది. అటు ప్రభుత్వము ఇటు ప్రజలు ఈ బాధలను పడేకన్నా కొంత నిధిని కేటాయించి మరలా రోడ్లు నిర్మిస్తే బాగుంటుంది.

చుండి వెంకటసుబ్బారావు, నిమ్మరాజు వెంకట సుబ్బారావు, మైలవరం. (కృష్ణా)

కోరిక

ఆర్యా, ఆంధ్రప్రదేశ్ పబ్లిక్ సర్వీస్ కమీషన్ వారు జూలై 17, 1983న ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో లెక్చరర్ల ఉద్యోగముల నియమాకము నకు వ్రాత పరీక్ష నిర్వహించినారు. 25 రోజుల క్రితము సైన్స్ సబ్జెక్టుల ఫలితాలు ప్రకటించడం జరిగింది. కాని సోషల్ సబ్జెక్టు. తెలుగు, ఇంగ్లీషు సబ్జెక్టుల ఫలితాలు ఇంత వరకు ప్రకటించక పోవటము వల్ల ఇది ఎన్నో అనుమానాలకు దారి తీయుచున్నది. ప్రభుత్వము వారు సాధ్యమయినంత త్వరలో పై సబ్జెక్టుల ఫలితాలు ప్రకటించవలసిందిగా కోరుచున్నాను.

పి. నారాయణరెడ్డి,57/66ఇ,పోర్టు, కర్నూలు.

సూచన

ఆర్యా, వేషధారణ, నటనా చాతుర్యము వాక్చాటితనములతో, అధికారము నకు వచ్చిన మన ముఖ్యమంత్రిగారు తన స్వార్థ పరాయణత్వమునకు, ఇహలోక చింతనా రాహిత్యమునకు సూచనగా తన సన్యాసి వేషధారణతో హిందువుల మనస్సుల నాకొట్టుకున్నారు. అట్లే ఇరానీ వేషధారణ చేసి ఉరుదూలో తన వాక్చాతుర్యమును చూపిన యెడల హైదరాబాదులోని ముస్లిము సోదరులు శాంతచిత్తులై శాంతికి దోహదం చేయవచ్చునేమో!

చావలి వేంకట మారుతీ రత్న ప్రకాష్, నాజరుపేట, తెనాలి.

బాధాకరం

ఆర్యా, ఈ సంవత్సరం పదవ తరగతి పబ్లిక్ పరీక్షలకు పాఠశాల నుండి వెళ్ళు విద్యార్థులకు ఇంటర్నల్ యసెస్‌మెంట్ అను పేరుతో ఎనిమిది తొమ్మిది పది తరగతుల్లో స్కూలు పరీక్షలో వచ్చు మార్కులను కలుపుతామంటున్నారు. ఆ మార్కులలో కనీసపు మార్కులు రాకపోతే పరీక్ష ప్యాస్ చేయననటం చాలా బాధాకరంగా ఉంది.

వి. రాంబాబు, గంధారిగూడెం, పయా దూబచర్ల.

యుద్ధకాండ

మూలిబోల పద్మనాభస్వామి

60 వ సర్గ

—: అదేమీ కాదు :—

వనో దేవకృతం కించి
ద్భయమస్తి కదాచన
మానుషా న్నో భయం రాజన్!
తుములం సంప్రవర్తతే 72

అదేమీ కాదు. దేవతలవల్ల మనకి కించిత్తు భయం లేదు, రాదు. ప్రస్తుతం మహాంతమైన భయం మనుష్యుల వల్ల .....

న దైత్యదాన వేభ్యోవా
భయమస్తి హి తాదృశం
యాదృశం మానుషం రాజన్!
భయమస్యాను పస్థితమ్ 73

ఇప్పుడు మనుష్య సంబంధంగా వచ్చిన ఆపద ఎలాటిదంటే ఏనాడూ ఎక్కడా దైత్యదానవుల వల్ల కూడా రాలేదు, రాబోదు.

వానరైః పర్వతాకారైః
లంకేయం పరివారితా
సీతాహరణ సంతప్తా ద్రామాన్న
స్తుములం భయమ్ 74

వానరులు కొండల్లాగా ఉన్నారు. లంకకి చుట్టూ ఉన్నారు. ఇదంతా సీతాదేవిని అపహరించి తీసుకు రావడం మూలాన ఆ రాముడు ఉడికిపోతూ వానర సైన్యముతో మన లంకని కదియం కట్టాడు.

ఏకేన వానరేణేయం పూర్వం
దగ్ధా మహాపురీ
కుమారో నిహత శ్చాక్షః
సానుయాత్ర స్సకుంజరః 75

ఇంతకు ముందు ఒక్క వానరుడు వచ్చి యీ లంకా మహాపురాన్ని కాల్చి దుమ్మురేగ గొట్టాడు. అక్ష కుమారుడు అనుచరులతో గజ సైన్యముతో సహ ఆ కోతి చేతుల్లో దారుణంగా కన్నుమూశాడు.

స్వయం రక్షోధిపశ్చాపి
పౌలస్త్యో దేవకంటకః
మృతేతి సంయుగే ముక్తో
రామాజ్జాదిత్య వర్చసా 76

ప్రస్తుతం మన రాజు లంకేశ్వరుడు దేవదానవ గణాలకు కక్కుల కిళ్ళం. యుద్ధానికి వెళ్ళి అఖండ తేజస్కుడైన రామునిచే చావుదెబ్బతిని చచ్చిన పీనుగా! పోరా! అని అనిపించుకుని బ్రతికి బయటపడి లంకలోకి పారిపోయి పడ్డాడు.

[సశేషం]

దినఫలం

18-11-1983 శుక్రవారం
శక సం 1905–కార్తీకం – 27

* మేషం : ఇటీవల జరుగనిఒకానొక పని ఈ దినం సానుకూలం కాగలదు. చిన్నదో, పెద్దదో ప్రయాణం కూడా చాల మంది విషయంలో చెప్పదగిన అంశం.
* వృషభం : ధనలబ్ధి గల దినం. వ్యవహార పరిష్కారానికి అనుకూల సమయం. అధికారుల ఆదరణకుసడవ కాశమున్నది.
* మిధునం : గ్రహించండి, వ్యవహార రంగాన పరులకు ఉపకరించు విషయంలో మీ శ్రద్ధాసక్తులు నల్గురు చేత ప్రస్తుతింపబడతాయి.
* కర్కాటకం : దూర బంధువులు యింటికి రానున్నారు. చాల మందికి ప్రయాణంలో అనుకూలత చేకూర గలదు
* సింహం : చాల కాలంగా అందని ద్రవ్యం ఈ దినం అందడం అవసరాలు తీరటం గమనింపదగినఅంశం అధికార రీత్యా మీకు అనుకూల వార్త అందుతుంది.
* కన్య : కాని వారిని ఒక కంట గమనించి మెలగాలి. వ్యవహారం ఏదయినా పరిష్కరింపబడవలసిఉంటే సకరంగా నెరవేరుతుంది.
* తుల : గ్రహించండి. మీలో పట్టుదల అధికం కావటంలో ఒకానొక విషయం అనుకూలం కాకపోవటం, తద్వారా విరోధం ఏర్పడటం గమనించగలరు.
* వృశ్చికం : మీ యాలోచనలు సత్ఫలదాయకాలు. మీ శ్రద్ధాసక్తులు ఉద్యోగ సంపాదనకో ధన సంపాదనకో దారి ఏర్పరుచుతాయి. వ్యాపారం యథాతథమే.
* ధనుస్సు : అయిన వారితో గాని, మిత్రులతో గాని చికాకు ఏర్పడ వచ్చు. క్రయ విక్రయాలలో లాభించే మార్గమున్నది. ఉద్యోగ యత్నం కూడా సానుకూలమే.
* మకరం : అధికార వర్గం వలన మీకేదో మేలు చేకూరనున్నది. రాజకీయంగా కొందరకు అనుకూలమే. బంధు విరోధం రాకుండా చూచుకోవాలి.
* కుంభం : మీ దారికి అడ్డు తగిలే వారున్నారు.మీఆరోగ్యంలోస్వల్పంగా లోపం ఏర్పడనున్నది. ఇతరుల చేత చిక్కిన ధనం అందటం అవసరాలు తీరటం చెప్పదగిన అంశం.
* మీనం : ప్రజా రంగంలో మీకు పేరు రాగల అవకాశాలుంటాయి.రచనా విధానంలో గౌరవాధిక్యతకు అవకాశమున్నది. సూతానాంశాలుగ్రహిస్తాయి.

విద్వాన్ కోటసత్యరంగయ్యశాస్త్రి

రు. 50 లక్షలతో కృష్ణానది పడమర కరకట్ట వెడల్పు

తెనాలి, నవంబరు 17 : కృష్ణానదికి పడమట భాగాన గల కరకట్టను 50 లక్షల రూపాయల ఖర్చుతో వెడల్పు చేసి తారు రోడ్డు వేసి వాహనాల ప్రయాణాలకనువుగా చేయబడుతుందని దుగ్గిరాల శాసన సభ్యులు శ్రీ యం. వి ఎస్. కృష్ణారెడ్డి ఇక్కడకు పదివైళ్ళ దూరంలో అల్లూరు శిబిరం ఆలపాటి వారిపాలెం గ్రామంలో చెప్పారు.

గ్రామంలో 43వేల రూపాయల ఖర్చుతో ఏర్పాటు చేసిన 36 విధి దీపాల వద్దకానికి శ్రీకృష్ణారెడ్డి ప్రారంభోత్సవం చేశారు.

శ్రీ కృష్ణారెడ్డి తన ప్రసంగాన్ని కొనసాగిస్తూ కృష్ణానది పడమర వైపున ఉన్న కరకట్టను వెడల్పు జేసి తారు రోడ్డు వేయుటకు ఒక గ్రామీణ పథకం అల్పనా పథకం క్రింద 25 లక్షల రూపాయలు జిల్లా కలెక్టరు శ్రీ ఎ.నరసింహారావుగారు జూరు చేశారని, మరో 5 లక్షల రూపాయలు ఇదే పథకం క్రింద కేటాయించి వలసిదిగా మంగళగిరి, తుళ్ళూరు పంచాయితీ సమితులకు ఆదేశాలిచ్చారని తెలిపారు.

వల్లభాపురం గ్రామం వద్ద పంటపొలాల రేవర్లో కాలువపై నిర్మించి అనటి మండికొల్లూరు వరకూ కాల్వకు కుడి వైపున ఉన్న కట్టను పటిష్టపరచడానికి చెరువులకు అవసరమైన 20 లక్షల రూపాయలు ఈ ప్రాంతప్రజలు విరాళంగా ఇవ్వనలసి వున్నదనీ, ఈ రోడ్డు పూర్తి అయితే ఈనాటి తాలూకాలోని అనేక గ్రామాల రైతులు తమ పొలాలకు పంటలు అందని లోని సహకార చక్కెర ఫ్యాక్టరీ దగ్గర సామాన్యం గుండా చేరే వీలుకలుగుతుందనీ తెలిపారు. ఇదేకాకుండా రేవర్లో మండి వెళ్ళి వాడకు అతి దగ్గర రవాణా మార్గం కూడా ఏర్పడుతోందని ఆయన చెప్పారు.

విద్యుత్ శాఖ డివిజనల్ ఇంజనీర్ శ్రీ కె. ప్రభాకర్ రావు ప్రసంగిస్తూ గ్రామీణ విద్యుద్దీకరణ కథకం క్రింద ఈ డివిజన్‌లో 70 లక్షల రూపాయల ఖర్చు కాగల ఎస్టిమేటస్ ప్రభుత్వానికి పంపబడ్డాయని, ఎస్టిమేట్లు పూర్తి కాగానే విద్యుత్ సరఫరా కావలసిన గ్రామాలకు వెంటనే సరఫరా చేయబడుతుందని చెప్పారు.

కొర్లపర గ్రామంలో 30 లక్షల రూపాయలఖర్చుతో ఎల్.స్పేస్ నిర్మించుటకు ఎస్టిమేట్లు పంపబడుతున్నాయని, ఈ ఎల్.స్పేస్ వల్ల చాల్పు ప్రక్కల గ్రామాలలో విద్యుత్ సరఫరా పటిష్టంగా ఉంటుందనీ చెప్పారు.

సభకు అధ్యక్షత వహించిన తెనాలి పంచాయితీ సమితి అధ్యక్షులు శ్రీ అవుతు రామిరెడ్డి ప్రసంగిస్తూ పేటలోగృహ నిర్మాణ పథకం ఈ సమితిలో సరళంగా జరుగుతూ ఉపయోగపడుతున్నదని చెప్పారు. నన్నపనేనివారి ట్రాన్ సర్కార్ సంగర్స్ అధ్యక్షులు శ్రీ ఆలపాటి ధర్మారావు, అసిస్టెంట్ డివిజనల్ ఎంట్రికల్ ఇంజనీర్ శ్రీ పి.విజయ్‌కుమార్, సమితి ఉపాధ్యక్షులు శ్రీ పరుచూరి సుబ్రహ్మణ్యం తదితరులు ప్రసంగించారు. గ్రామ సర్పంచ్ శ్రీ కె. అర్జునరావు వందన సమర్పణ చేశారు. (క)

వన్యప్రాణి సప్తాహం: పోటీలలో హోంసైన్సు విద్యార్థినుల ప్రతిభ

హైదరాబాద్, నవంబరు 17 : వన్యప్రాణిసప్తాహం సందర్భంగా ఆటవీశాఖరాష్ట్ర స్థాయివ్యాసరచన పక్షోత్సవ పోటీలను ఇంగ్లీషు తెలుగు హిందీ ఉర్దూ భాషలలో నిర్వహించింది. ఇందులో జూనియర్ డిగ్రీకళాశాలల విద్యార్థి విద్యార్థినులు పాల్గొన్నారు. హైదరాబాద్ వనిత కళాశాల బాలికలు ఈ పోటీలలో ఎక్కువ ప్రతిభ చూపారు.ఇంగ్లీషు వ్యాసరచనపోటీలో ప్రథమ ద్వితీయబహుమతులు సావిత్రి రెడ్డి, శోభారెడ్డి గెల్చుకున్నారు. హిందీ వక్తృత్వ పోటీలో మొదటి బహుమతి రాధికాసింగ్, ఇంగ్లీషులో రెండో బహుమతి టి. అనురాధకు చెందింది.ముఖ్యమంత్రి శ్రీ ఎన్.టి. రామారావు స్వయంగా బహుమతి ప్రదానం చేసినందుకు విజేతలు ఆనందించారు.

సత్తుపల్లి పంచాయితీ నిర్ణయం

సత్తుపల్లి, నవంబరు 17: సత్తుపల్లి పంచాయితీ వారు విముక్తి కార్యక్రమం క్రింద ప్రభుత్వం వారు జారీ చేసిన ప్రకటన ప్రకారము మరుగుదొడ్లు నిర్మించుటనికై గృహ యజమానులకు ప్రకటన చేసింది. దాని ప్రకారం 300 గృహాల యజమానులకు మరుగుదొడ్లు నిర్మించదలచినట్లు పంచాయితీ కార్యనిర్వహణాధికారి శ్రీ కట్టా రామలింగేశ్వరరావు తెలిపారు. మరుగుదొడ్లు నిర్మాణములలో బావి, విద్యుత్ సౌకర్యాలు వున్నవారికి కొంత రాయితీ కూడా యివ్వనున్నట్లు తెలిపారు.

వరద నష్టంపై తప్పుడు సమాచారం: పట్వారీలకు సస్పెన్షన్

వరంగల్, నవంబరు 17 : ఇటీవల వరదల సందర్భంగా ఇళ్లు కూలిపోవడంగురించి తప్పుడు సమాచారం ఇచ్చినందుకు వరంగల్ తాలూకాలోని జగీరధపేట,కటంచర గ్రామాల పట్వారీలను, సిబ్బందిని గ్రామాల పేరు తొలగించి వేయడం జరిగింది. ఈ విషయాన్ని కలెక్టర్ శ్రీ పి. జేమ్స్ తెలియజేశారు.

వరంగల్ రెవిన్యూ ఇన్‌స్పెక్టర్, పట్వారీలు, ఎస్సైలు, ఎస్.ఐ.లు, ఆఫీసర్లు పై కూడా చర్యలు తీసుకుంటున్నట్లు ఆయన చెప్పారు. (వి)

పగటివేషగాండ్ర మీద వీడియోల దెబ్బ

పండ్యాల, నవంబరు 17 : గత దశాబ్దకాలం కంటే నేడు సినిమాలలో మారుతూ తారల సినిమా ప్రభంజనంలో ఇటువల వీడియోల విజృంభనంలో అసలు పగటి వేషదారుల జీవన మనుగడకే ముప్పుతాటిల్లిందని, నేడు సినీతారల ప్రఖ్యాత సినీనటుడు, ఎదుగుదు అయిన మెట కళాకారుడైన శ్రీ ఎన్. టి. రామారావు రాష్ట్ర ముఖ్యమంత్రిగా ఉండటం వల్ల వారు ఈ పగటి వేషదారుల దారుణమైన అధ్వాన్న జీవితం వెల్లవారుమన్నప్ప కళాకారులను అర్థం చేసుకోగలరనీ తమ పగటి వేషధరణి వల్ల లోజుకు తమ ట్రూపుకు రు. 100 నుంచి 150 రూకా రంగులకూ తిండి తీర్థాలకూ జరుపుతుందనీ వేషాలు వేసుకుని వూళ్లోకి వెడితే మీ కేమైంది? పనిపాటా చేసుకుని బ్రతకరాదూ అని కొందరు తమను నానా మాటలతో జబ్బంది పెడుతున్నారనీ తాము ఈ కళయందు వృత్తిగా జీవిస్తూ తమ పూర్వీకులూ కూచివూడి వేదాంతంరాఘవయ్య గారిని తదితర పెద్దల వద్ద శిక్షణా చేసి ఈ వృత్తి నాట్య కళయంద : కొంత ప్రావీణ్యం, నాటక వేషధారణ లాంటివి ధరించి జీవనంగా ఉంటూ గడుపుతున్న తమకు నేటి సినీ ప్రభంజనం వల్ల వీడియోల ప్రదర్శనల వల్ల జీవనవృతి పూర్తిగా దెబ్బ తిన్నదనీ, రోజూ వేషాలతో యాచన చేసుకుంటూ దాతలవద్ద ఎందా యాచనం వరకు రోజూ సమపార్జన చేసుకుని జీవించటం చేయుటం జరుగుతున్నదని ఇక్కడికి 4 కి. మీ. దూరంలోని పిన్నాపురం గ్రామానికి చెందిన పగటి వేషదారులైన గిణాయతి జంగాలవారి ట్రూప్ నాయకుడు శ్రీ వై. సిద్దయ్య, మేనేజర్ శ్రీ వై. పెద్దతింకరయ్యలు తెలిపారు.



తాము సంవత్సరంలో అరు మాసాలు ఈ చందాల భిక్షాటనావేశాలూకొన్నిట్రూపులుగా విడిపోయి కర్నూలు జిల్లాలోని కొన్ని మినహా గ్రామాలందు ఈ వేషధారణ వృత్తి పందు జీవనం గడుపుతున్నారనీ, ఈ సమూళ్లలో తమ భార్యాపిల్లలను, వృద్ధ కళాకారులైన తమ కుటుంబ పెద్దలను విడిచిపెట్టి వస్తున్నామని శ్రీ సిద్దయ్య తెలిపారు. ఒక్కొక్కరోజుకు రు. 50 రూపాయలు కనీసమంటూ పోటీలో వేషదారులు, రామాయణం గాథలోని ఒకసన్నివేశం. ఎరుసగా విశ్వామిత్రుడుగా శ్రీ వై. శంకరయ్య, లక్ష్మణుడుగా శ్రీ వై. సత్యనారాయణ, రామునుగా శ్రీ వై. శివలింగం, తాటకిగా శ్రీ వై. సిద్దయ్య, సీతగా శ్రీ వై. దత్తాత్రేయ, కిరాసురుడుగా శ్రీ వై. శ్రీనివాసులు. పాల్గొనినట్లుగా శ్రీ సరసింహులును ఇందులో చూడవచ్చు.

వసూలు కానప్పుడు ఆ రోజు పొట్ట గడపడం జీవనం దుర్భరమవుతుందనీ, తమలో నికటుంబ బలవారు అర ఎకరా, ఎకరా భూమి కలిగి ఉన్నారనీ, ఈ భూములో ఇటువల వేసిన పైరు భారీకుర్వాలవల్ల పాడై పోయి పూర్తిగా నష్టాలకుగురైనట్లవారు తమగోడుతెలిపారు.

1978లో తమ ట్రూప్‌కు చెందిన 60 కుటుంబాల వారికి ఒక్కొక్కరికి 0.3 సెంట్ల ప్రకారం ప్రభుత్వంవారు నివేశస్థలాలు యిచ్చి ఉన్నారనీ, తాత్కాలిక పూరిళ్ల నిర్మాణం కోసం రు. 200 గనక, బస్తాన్నర బియ్యం ప్రభుత్వంవారు సరాసరి పడ్డారనీ అయితే ఇటువల కురిసిన కుంభవృష్టికి తాత్కాలికంగా నిర్మించిన పూరిళ్లు నుట్టగోడలు శిథిలమయినాయనీ నివాసనయోగ్యంకాని ఈ పూరిళ్లలో తమ 60 కుటుంబాలవారు దాదాపు 300 మంది భార్యాపిల్లలూ, కుటుంబ పెద్దలూ తామూ అంతా నానా అగచాట్లకు గురవుతున్నామనీ వారు తెలిపారు. ఇట్టి పరిస్థితులలో గ్రామీణాభివృద్ధి పథకం క్రింద తమకు పక్కా గృహ నిర్మాణాలు చేపట్టటం వల్ల తమ జీవన మనుగడకు ప్రభుత్వం సహాయపడాలని మేనేజరు పెద్ద శంకరయ్య తెలిపారు.

సంవత్సరంలో అరు నెలపాటు వివిధ వేషధారణంతో ప్రేక్షకులను మెప్పిస్తూ చందాలు వసూళ్లను చేసుకుంటూ దుర్భర జీవనం గడుపుతున్న తమలాంటి పగటి వేష కళాకారులకు వృద్ధ కళాకారులకూ పెన్షను నెలకు రు. 100 చొప్పున ప్రతి పగటి వేష కళాకారులకు ఒక గుర్తింపు యిచ్చి ప్రభుత్వం ఆ రించి అలనాటి రాజులూ, సేవాజులను మారపించాలనీ, ముఖ్యమంత్రి కూడా ఒక సారి సినీ కళాకారుడే కాబట్టి కళాకారుల జీవితం ఎంత దుర్భరమైందో తెలిసే ఉంటుందనీ, పక్కా గృహ నిర్మాణం చేపట్టాలనీ నేడు ఈ సినీ ప్రభంజనంలో వీడియోల ప్రభంజనంలో తమ జీవనానికి దెబ్బతగిలిందనీ, ఆదరణ లేని బ్రతుకులుగా తాము దుర్భర జీవనం గడుపుతున్నామనీ వారు వాపోయారు.

—బి. మోహన్‌సింగ్.

ఖమ్మం రైలుస్టేషన్ దు స్థితి

ఖమ్మం, నవంబర్ 17 : తినదినాభివృద్ధి చెందుతున్న ఖమ్మం పట్టణంలో రైల్వేస్టేషను మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నట్లుగానే ఉంది.

ఖమ్మం నుండి అధిక శాతం వ్యాపారులు విజయవాడ, హైదరాబాదీలకు తరచుగా వెడుతుంటారు. ఈ ప్రాంతాలకు వెళ్లటానికి గోల్కొండ, కృష్ణా ఎక్స్‌ప్రెస్‌లు అనువైన రైళ్లు కాన ఈ రైళ్లు వేళల్లో విపరీతమయిన లద్దీ కనిపిస్తుంది. కాని ఈ రెండు రైళ్లు కేవలం ఒక్క నిమిషం మాత్రమే ఆగుతవి. ఈ ఒక్క నిముషంలోనె దిగేవారు దిగి, ఎక్కేవారు ఎక్కాలి. తప్పదు మరి. ఈ సమయాల్లో ఖమ్మం రైల్వేస్టేషన్‌లో దృశ్యం చాలా వింతగా కనిపిస్తుంది. ప్రయాణీకులు రైల్లో ఎక్కేందుకు తీవ్ర పోరాటం చేస్తున్నప్పుడు జేబుదొంగలు, ఎత్తుపుల దొంగలు వారి పని వాళ్లు చక్కబెట్టుకొనిపోతూంటారు. ఈ రెండు రైళ్లు ఆగే సమయం పెంచాలని ప్రజలు అనేక సారులు విన్నపాలు చేసినా బూడిదలో పోసిన పన్నీరే అయిందని బాధపడుతున్నారు.

ఇది ఇలా ఉంచి రైల్వేస్టేషనులోఎంక్వయిరీ కోసం ప్రత్యేకంగా ఎవరూ నియమించక పోవటం ఎంత విచారకరమో ఆలోచించండి. విచారణ అని మాత్రం రాసివుంది గాని. అక్కడ వివరాలు చెప్పేందుకు మాత్రం ఎవరూ ఉండరు. బయటి నుండి రైల్వే స్టేషనుకు పోస్టుచేసే రైళ్ల రాకపోకల వివరాలు కనుక్కుందామనే వారి బాధలు వర్ణనాతీతం. పోను మాత్రం బుకింగ్ ఆఫీసులో ఉంటుంది. అక్కడ బుకింగ్ క్లర్కు ఎవరి పనిమీద వారు చాలా బిజీగా ఉంటారు. పోను రాగానే వారు చేస్తున్న పని ఆపి ఎవరైనా దయార్ద్ర హృదయులు పోస్ట్ రిసీవర్ తీసి చెప్తే తప్ప అది అలాగే మోగుతూ ఉంటుంది. తమ పని తమకు ఉండగా ఈ ఎంక్వయిరీ అదనంగా వెట్టి చాకిరి చేస్తున్నట్లు కనిపిస్తుంది.

ఇక స్టేషనులో ప్రయాణికుల భద్రత, పర్సిల్ ఆఫీసుల పని తీరు వేరే చెప్పక్కర లేదు. స్నాక్స్ ఏషంట్లు, కప్పుల కంపెనీ, చేపల కంపెనీ వర్తకులు చాలవరకు అసంతృప్తి చెందుతున్నారు.

ప్రజల యిబ్బందులను గమనించి తగిన విధంగా రైల్వేస్టేషనులో మార్పులు చెయ్యటానికి అవకాశం అధికారులకు ఎంతైనా ఉంది.

—భవానీ సింగ్

ఆదర్శప్రాయమైన మహారాష్ట్ర ప్రత్తి సేకరణ పద్ధతి

[గత సంచిత తరువాయి]

4

అంతిమ ధర :— ఎంపిక ప్రత్తిని వేరు చేసి, దూదిని అమ్మి డబ్బు రాబట్టుకొనటానికి 10 నుండి 12 నెలల వ్యవధిపడుతుంది. సాధ్యమయినంత త్వరగా అంటే జూలై— ఆగస్టు మాసముల నాటికి అంతిమ ధరలను నిర్ణయించగలిగితే రైతులకు అదనపు ధర (బోనస్) సకాలంలో యివ్వటానికి వీలవుతుందని రాష్ట్ర ప్రభుత్వం బోనస్ వుండదు. 1980—81 సీజన్‌లో తెక్కలు చూసి 19.7 కిట్ల రూపాయలు మొత్తం బోనస్‌గా మిగిలిందని నిర్ణయించి రైతులకు ముట్టచెప్పినారు.

ఆర్థిక పరమైన ఫలితాలు :— 1973—74 మరియు 1977—78 సంవత్సరములలో పథకం అనుకూల లేదు. మిగతా సంవత్సరముల ఫలితాలు యీ క్రిందివిధముగా వున్నాయి.

మహారాష్ట్ర ప్రత్తి సేకరణ విధానము — కొన్ని ముఖ్యమైన ఫలితాలు:

సి. నెం.	విషయం	72—73	74—75	75—76	76—77	77—78	79—80	80—81
1.	సేకరించబడిన ప్రత్తి పరిమాణం కపాలు లక్షల క్వింటాళ్లలో.	57.8	91.00	43.00	40.00	48.2	89.4	65.8
2.	సేకరించబడిన ప్రత్తి విలువ గ్యారంటీ ధర కోట్ల రూపాయలు.	133.5	290.5	113.0	110.7	173.9	339.5	326.0
3.	సగటు ప్రత్తి క్వింటాలు ధర. రూ.	231	319	262	270	361	380	498
4.	సగటు ప్రత్తి క్వింటాలు అంతిమ ధర. రూ.	266	297	355	514	352	387	532
5.	నికర లాభం కోట్ల రూ.	22.2	20.2	41.5	100.0	1.8	10.2	19.6
6.	రైతులకు ముట్టజెప్పబడిన లాభం కోట్ల రూపాయలలో.	15.2	3.3	29.7	75.0	2.7	7.6	19.7
7.	ప్రైజ్‌స్టక్కుయేషను ఫండుకు జమ తీసివేత కోట్ల రూపాయలలో.	6.9	23.4	11.8	25.0	— 4.6	2.5	— 0.1

భావించి అందు కనుగుణమైన చర్యలుతీసుకుంటుంది. దూది జేజ్లను అమ్మగా వచ్చిన పైకం మరియు విత్తనాలు అమ్మగా వచ్చిన పైకం మొత్తాల నుండి ముడి ప్రత్తికను గలకు, శుద్ధిచేసి అమ్మటానికి అయిన ఖర్చును తీసివేయగా వచ్చు మొత్తాన్ని బోనస్ అంటారు. దీనిలో 75 శాతమును నెరయిటీ ప్రకారం రైతుకు అదనపుధరగా ముట్టచెప్పి మిగతా 25 శాతం అదనపు ధరను ప్రైస్ స్టక్కుయేషన్ ఫండుకు జమ కడతారు. పట్టం పట్టిన ప్రత్తి రకాలకు 1980—81 లో రు. 1127.91కోట్ల బకాయిలు రాబట్ట లద్దాయి.

ప్రైస్ స్టక్కుయేషన్ ఫండు క్రింద వుండే డబ్బు పథకం మన్నములకు గురైతే అదుకోడానికి ఉపయోగిస్తుంది. మరియు నిల్వ వున్నప్పుడు యీ మొత్తాన్ని కూడా వ్యాపారంలో ఉపయోగించు కొనడానికి వీలుగా చట్టంలో మార్పు చేసికొనుని రిజర్వు బ్యాంకు సూచించింది. అంతేకాక రాష్ట్ర ప్రభుత్వము నుండి ప్రత్తి ఉత్పత్తిదారుల నుండి మరియు యీ పథకం అమలులో పాల్గొంటున్న సంస్థల నుండి విరాళములు వసూలుచేసి మూల ధనాన్ని ఏర్పాటు చేయమని రిజర్వు బ్యాంకు సూచించింది. 1985 మార్చి 31 లోపల యిందు కొరకు రు. 25 కోట్లు విరాళమును యివ్వడానికి మహారాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి అందులో రు. 15 కోట్లు యిచ్చటికే జమ చేసింది. అలాగే 1980—81 లలో తాముయిచ్చిన ప్రత్తి విలువలో 1 శాతం చొప్పున యిచ్చిన మొత్తాలు రు. 2.63, రు. 2.25 కోట్లు రైతుల నుండి జమ పడ్డాయి. ప్రత్తిని యిచ్చిన రైతుకు యివ్వవలసిన పైకంలో సహకార సంస్థలకు కట్టవలసిన బకాయిలను జమ చేస్తారు. ప్రత్తి విలువలో సగం లోపు మాత్రమే బకాయిల క్రింద కట్టుకోవచ్చు. బకాయిలలో 2/3 వంతు స్వల్ప మరియు మధ్య కాల పరిమితి అప్పుల బకాయిలను 1/3 వంతు దీర్ఘకాలం అప్పు బకాయిల క్రింద రాబట్టుతారు.

వినియోగించు పరిశ్రమలను స్థాపించే నిమిత్తం షేర్ కాపిటల్ కొరకు యీ నిధిలో నుండి 50 శాతం ఉపయోగించవచ్చు.

(ఇంకా వుంది)

—నడ్డే శోభనాద్రీశ్వరరావు

(మాజీ శాసన సభ్యుడు, అధ్యక్షుడు, ఆంధ్రప్రదేశ్ కేపిన్ సమ్మేళన్)

గరికపాడు వ్యవసాయ క్షేత్రం ప్రగతి

జగ్గయ్యపేట, నవంబరు 17: విజయవాడ—హైదరాబాద్ జాతీయ రహదారిపై కృష్ణా, నల్గొండ, జిల్లాల సరిహద్దు స్థలమైన పాలేరు వద్ద గరికపాడు గ్రామంలో ప్రభుత్వ ప్రాజక్టు అభివృద్ధిపరియు ప్రదర్శన క్షేత్రమూ వుంది క్షేత్రనిర్వాహకుడు, డిప్యూటీ డైరెక్టర్ శ్రీజే. కోటేశ్వరరావు సీనియర్ సైంటిస్ట్ డా. యం. నాగేశ్వర రెడ్డి ఆ క్షేత్రమంతా చూపి అదిఅందిస్తున్న సేవలను వివరించారు.

కృష్ణా జిల్లాలో నాగార్జునసాగర్ ఎడమ కాలువ ఆయకట్టుభూములలో వివిధ పైర్లు సాగు పద్ధతులనురూపొందించుటకు, పైర్ల ప్రదర్శన క్షేత్రములను ఏర్పాటుచేసి రైతులకు చూపి తెలియు తెప్పుటకు గాను, కృష్ణా జిల్లా జగ్గయ్య పేట తాలూకా గరికపాడు గ్రామంలో 1963లో రాష్ట్ర వ్యవసాయశాఖ 110 ఎకరాలలో ప్రాజెక్టు అభివృద్ధి ప్రదర్శన క్షేత్రమును స్థాపించింది. నేటికి ఈ క్షేత్రం 20 విండ్రు సంవత్సరాలను పూర్తి చేసుకొంది.

ఆయకట్టు ప్రాంతములలోని భూముల లక్షణములను, నీటి వసరులను పరిగణలోనికి తీసుకొని, అనువైన పంటల మార్పు పద్ధతులనురూపొందించుట, వివిధ పైర్లకుఅవసరమైన నీటి పరిమాణములను నిర్ణయించుట, రసాయనికపు పెరువుల వాడకములను నిర్ణయించుట ఆయకట్టులోని భూసారం లక్షణముల సమస్యలకు నివారణ చర్యలు సూచించుట, అనువైన కొత్త పరివంగడములనుత్పత్తి చేయుట ఈ క్షేత్ర లక్ష్యములు.

పై లక్ష్యముల సాధనకు జరిపిన కృషి మరియు నిర్వహించ బడిన ప్రదర్శనా క్షేత్రముల ఫలితములను ఆధారము చేసుకొని ఈ క్షేత్రము వారు ఆయకట్టుప్రాంత రైతులకు గురించి కొన్ని సూచనలు చేశారు.

ఆయకట్టు ప్రాంతానికి జూలై మాసం నుండి, మార్చి నెలాఖరు వరకు పారుదలకొచ్చే నీటిలో ఎర్రపల్లో 2 పంటలు పండించుట లాభదాయకము

ఈ ప్రాజెక్టుక్రింద భూమిసాగుకు ముఖ్య ఆధారం పాలేరు మీద కాచారం ఛానలుద్వారా నీటిని 20 హెచ్. పి. మోటారు ద్వారా తోడుకొని పొలాలకు అందించుట, రెండవది నాగార్జున సాగర్ ఎడమ కల్వల 19వ వేజరు ద్వారా నీటిని వినియోగించుకొని సాగుచేయుట అయితే ఈ రెండో పద్ధతిలో నీరు అన్ని సమయాల్లో అత్యం కాకపోవడం వల్ల దానిని చాలా తక్కువగా ఉపయోగించుచున్నారు.

మొత్తం క్షేత్రం 44 హెక్టార్లకు గాను 7 హెక్టార్ల భూమి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ విశ్వవిద్యాలయము వారి నీటి వినియోగ యోజనాన్యాయ పథకమునకు, ఎప్పు దినములు మానెగింజల అభివృద్ధి పథకము పరిశోధనకు కేటాయించబడినది. మిగతా 12 హెక్టార్ల భూమి, రోడ్లు, అఫీసు మరియు నివాస గృహములు, తోటలుమరియు పశువులమేతకు కేటాయించ బడినది. మిగిలిన 25 హెక్టార్ల భూమిలో 9నర హెక్టార్లలో మాగాణి పంటలు అగా ఏరి, 15నర హెక్టార్లలో మెట్ట పంటలు పండిస్తున్నారు.

ఈ సంవత్సరము ఏరిలో 2 విధాల్లో 4 రకాల పంటలు పండిస్తున్నారు. ఒకటి మిడ్ టర్మ్ డ్యూరేషన్ అనగా ఇంటిలో పంట 125—135 రోజుల్లో వస్తుంది. ఇందులో జి.ఇ.టి.75:75 మరియు నేతారు. రెండవది షార్ట్ డ్యూరేషన్ అనగా 110—115 రోజుల్లో వస్తుంది. ఇందులో 14:46 జిఇటి 14:44 నేతారు.

అంతేకాక పరిశోధన నిమిత్తం ఇక్కడ అంచెలవారీ నాట్ల పద్ధతి ప్రవేశ పెట్టారు. ఇందులో జనవరి 15 నుండి సెప్టెంబరు 15 వరకు వివిధ ప్లాట్లలో 15 రోజుల వ్యవధిలో మేరుమేరుగా నాట్లువేసి, పనియాయంలో నాటిన విత్తనాలు ఎంచి ఫలితాలు ఇస్తుయో పరిశీలిస్తారు. నీటివల్ల పనియాయంనాట్లకు, మొక్కల పెరుగుదలకు అనుకూలంగా ఉంటుందో తెలుస్తుంది.

ఎరిపంటపై 2పంటల మీద ఎకరానికి 50 నుండి 60 బస్తాల వరకు ధాన్యం దిగుబడి ఉంటుంది. అంటే ఎకరానికి సుమారు 5600 రూపాయలు లభిస్తాయి. ఎకరానికి వ్యవసాయపు ఖర్చులు రూ. 3000 ఉంటాయి.

మెట్ట పంటలయిన మినుములు సెలక్షన్ 295 విత్తనం (80—85 రోజులు) పెసలు పిఎమ్:ఎస్ —4 (65 రోజులు) శనగలు ఐఎమ్:ఆర్ టి—67 (80 రోజులు), వేరుశనగ టి. ఎమ్ బి—2 కందిరి—3 జి—11 ఎన్‌బి—268 రకాలు పండిస్తున్నారు.

ఈ క్షేత్రంలో భూసార పరీక్షా పరిశోధనా శాల కలదు. దీనిలో ఏరైతు:కైనా వారి వారి ప్రాంతాల్లోని మట్టినమూనాలను ఉచితంగా పరిశీలించి, ఏస్థాయిలకు ఏ ఎరువులు, ఏ మోతాదులో చేయవలయునో చేయవలసిందీ సిఫార్సు చేయుదురు. ఇచట ఏడాదికి 8 వేల నమూనాలను పరీక్షించ వలసిఉండగా అంచనాలకు మించిన రీతిలో పరీక్షకు నమూనాలు వస్తున్నవి. అన్నిటినీ పరిశీలించి సలహా లివ్వడం జరుగుతున్నదని తెలిపారు.

క్షేత్రము ఉన్న సిబ్బందితోనే ఎక్కువగా నడుస్తున్నదని, అయితే ఉండవలసిన సిబ్బంది కంటే కొందరు తక్కువగా ఉన్నారని, కొన్ని ఇతర సౌకర్యాలుకూడా లోపించాయని, అవన్నీ కూడా లభ్యమయితే ఇంకా ఉత్తమరీతిలో ఈ క్షేత్రాన్నిఆదర్శంగానిర్వహించగలవనిడిప్యూటీ డైరక్టర్ అన్నారు. ఉదాహరణకు ఎలుగుబంటి వ్యవసాయాధికారులకు గాను క్షేత్రంలోఉద్దరే ఉన్నారు. ముగ్గురు సబ్ ఆసిస్టెంట్లు 3 గాను ఒకరు, నలుగురు ఫీల్డ్‌అసిస్టెంట్లకు గాను ఒకరు, పరిశోధనా శాలలో ముగ్గురు వ్యవసాయాధికారులకు గాను ఇద్దరేకక్కడఉన్నారు. ప్రస్తుతానికి ఇచ్చిట ఉన్న 4 బలల దుక్కి ఎద్దులు వయసుడిగి ఎక్కువ పని చేయలేకుండా ఉన్నవి. వాటికి తోడు 3 బలల కొత్త ఎద్దులు సమకూర్చాలి. వాతావరణపరిశోధనాగారాన్ని, వాతావరణ పరిశోధనా శాఖ వ్యవసాయ డైరక్టర్, వ్యూనే వారి సూచనల మేరకు పూర్తిస్థాయికి అభివృద్ధి చేయాలి. ఈ ప్రాంతంలో విద్యుచ్ఛక్తికి అరచుగా అంతరాయం కలుగుతుంది. కాబట్టి ఈ క్షేత్రానికి ఒకకెవిఎ ఎసిడిజెల్ జనరేటర్ సమకూర్చడం ఎంతైనా అవసరం. ఉన్న రెండువ్యవసాయ ట్రాక్టర్లలోను ఒకటి పూర్తిగా పని చేసే స్థితిలో లేదు. దానిని మరమ్మత్తు చేసినారల సడపడం వల్ల చాలా మేలు కలుగుతుంది. ఈ క్షేత్రానికి పూర్తిగా ఉండే షెడ్ మరమ్మత్తుకు కూడా నీలుతేకుండా పూర్తిగా నిరుపయోగంగా పడిఉంది. దాని స్థానంలో ఒక కొత్త డీజెల్ వాహనాన్ని ఈ ఫారంకుఇస్తే తప్పుబంధ అధికారులు విస్తృతంగా ఈ ప్రాంతంలో పర్యటించి రైతులకు సకాలంలో తమ సలహాలు ఇవ్వటానికి అవకాశం కలుగుతుంది. ఇక్కడ సిబ్బంది అందరికి క్వార్టర్స్ సరిపోను లేవు. వారికి క్వార్టర్స్ సమకూర్చుట కూడా ఎంతైనా అవసరం.

— పి. వి.ఎం. ఎల్. నరసింహారావు.

బరంపురంలో జరిగిన 22 వ జాతీయ వెయిట్ లిఫ్టంగ్ పోటీలలో ఒక బంగారు పతకం, 2 రజితపతకాలు పొందిన కె. వి. రమణబాబు.

ఉస్మానియా మెడికల్ పి.జి. అసోసియేషన్

హైదరాబాద్, నవంబరు 17 ఉస్మానియా మెడికల్ కాలేజి ఆస్పత్రుల పి. జి. అసోసియేషన్ అధ్యక్షులు డా. కె. సురేష్ ఉపాధ్యక్షులు డా. లోహితబాబు ప్రధాన కార్యదర్శి డా. సి. నారాయణ ప్రసాద్ సంయుక్త కార్యదర్శి డా. బి రాజారావు కోశాధికారి డా పురుషోత్తం ప్రసాద్

శవాలను శ్మశానానికి చేర్చడానికి కార్పొరేషన్ వాన్

హైదరాబాద్, నవంబరు 17 సాంఘిక సేవాదృష్టంగా హైదరాబాదు మునిసిపల్ కార్పొరేషన్ శవవాహన శకటాన్ని (హీరుసు వాన్) ప్రజోపయోగార్థం ఏర్పాటు చేసింది. చాదర్‌ఘాట్ జంక్షన్‌లోని కార్పొరేషన్ వెస్ట్ కార్యాలయానికి పోస్ చేస్తే (పోస్ నెం. 52941) ఈ వాన్ సంపుతారు, ఆ కార్యాలయం ఉదయం 6 నుండి సాయంకాలం 6 వరకు తెరచి ఉంటుంది. శ్మశానికి గాను పోయే కి. మీ. కి ఒక రూపాయి చొప్పున చెల్లించాలి.

ప్రముఖ సంఘ సేవకులు డా. వెంకటాచారికి సన్మానం

హైదరాబాద్, నవంబరు 17 20 ఏళ్ల నుండి సాంఘిక సేవ చేస్తున్న డా. ఎం. బి. వెంకటాచారికి (హైదరాబాదు లైన్‌మెన్ క్లబ్ అంతర్జాతీయ లైన్ సంస్థ సంయుక్తంగా ల్యాగరాయ గాన సభ హాలులో సభ చేసి ఘనంగా సన్మానించారు. క్లబ్ అధ్యక్షుడు శ్రీ కె. పర్వింగ్‌రావు న్యాయమూర్తి కె. పుష్పయ్య సన్మానంలో పాల్గొన్నారు

హైదరాబాదు లైన్ క్లబ్‌వారు కావించిన సాంఘిక సేవ విస్తృతికు ప్రపంచ సంస్థలు అభినందించాయనిన్యాయమూర్తి శ్రీపుష్పయ్య అన్నారు వెనుకబడిన తరగతుల సంఘం, స్వర్ణ కార సంఘం వారు పూల మాలలు వేశారు రీజియల్ సర్వీసు డైరెక్టరు డా. కె. సత్యనారాయణ స్వామి ప్రధానాతిథులను పరిచయం చేసి సభా కార్యక్రమం నిర్వహించారు 'లైన్ 'రెన్స్ సభ్యులు శ్రీ ఎన్. శంకరరావు వందన సమర్పణ చేశారు.

చిత్రసమీక్ష

త్రివేణీ సంగమం

కథకు దర్శకుడిచ్చే ముగింపు అతడి ప్రతిభకు దర్పణం. సాధారణ చిత్రాలకు భిన్నంగావుండే 'త్రివేణీ సంగమం' ముగింపు ఈచిత్రానికి అయువుపట్టు.

తప్పుతడుగు చేసిన వో కన్నె పిల్ల విషాద జీవితకథ ప్రేమ్ ఆర్ట్స్ ప్రొడక్షన్స్ వారి 'త్రివేణీ సంగమం'. త్రివేణి కాలేజి అమ్మాయి. అందచందాలు, ఆటపాటలు, పదునైన సంధ్యలు ఆమెలో సంగమించాయి. చంద్రశేఖర్ తన మాటలతో ఆమెను ఆకర్షిస్తాడు. అతడు చేతి వన్నె పులి, తేనె పూసిన కత్తి. ఆడ పిల్లలను చేరాడటం అతడికి సరదా. చంద్రశేఖర్ ప్రతిరూపం త్రివేణిలో పెరుగుతుంది, పెళ్లి చేసుకుంటానని త్రివేణిని నమ్మిస్తాడు.ఆమె చదువు వదిలి స్వంత వూరు వస్తుంది. చంద్రశేఖర్ వలో ధనవంతుల అమ్మాయితో స్నేహం చేస్తాడు. త్రివేణి ఉత్తరాలకు అతడు జవాబు కూడా యివ్వడు. త్రివేణి పెళ్లి కాకుండానే గర్భం ధరించిందని తెలిసి ఆమె తండ్రి మరణిస్తాడు.

త్రివేణి చేసిన తెప్పరింపు వల్ల చంద్రశేఖర్ తనతో ఆమెను పట్టణం తీసుకువెళ్లి వేశ్యా గృహంలో వుంచుతాడు. నరకంలో పడ్డానని తెలుసుకొని ఆమె అక్కడినుండి తప్పించుకుంటుంది. చంద్రశేఖర్ చెప్పిన మాటలకు ఆమె మళ్లీ మోస పోతుంది. దొంగ రిజిస్టర్ పెళ్లి చేసుకుంటాడు.

ఇక్కడినుండి కథకు దర్శకుడి దివ్యసముగింపు చాల చక్కగా వుంది.

చిత్రం మొదటి భాగం కంచెంవెళ్లగా సాగినా రెండవ భాగం చక్కని మలుపులతో ఆసక్తికరంగా సాగిపోతుంది. చిత్రాన్ని అందంగా తీర్చి దిద్దటానికి దర్శకుడు కె. విశ్వనాథ్ కృష్ణమూర్తి చూపిన శ్రద్ధ ప్రతి ఫ్రేములోనూ కనిపిస్తుంది.

వయసుంచుకుని మేరలో నటన బాగా పటించాడు. కొత్త తార కవితశ్రీ అతి క్లిష్టమైన త్రివేణి పాత్రను సమర్థవంతంగా పోషించింది. చిట్టి చిట్టెయ్యగా గొల్లపూడి హాస్యాన్ని అందించాడు. పి. ఎల్. నారాయణ, గొగమ్, పి.ఎస్. రావు, సీతారా, వందిని ఇతర ముఖ్య పాత్రలనుధరించారు.

కంపెల్ల విశ్వనాథులు, టి. వి. రాఘవులు సంగీతం సమకూర్చారు.

కె. రాఘవ నిర్మించిన ఈ చిత్రానికి ఆంధ్రలో కృష్ణ ఎంటర్‌ప్రైజెస్ వారు పంపిణీదారులు.

— మధుర

ఇంతటి జౌన్నత్యము ఇప్పటి వరకు మీకు లభించలేదు

వెస్పా పియల్ 170*

ఇటలీకి చెందిన పియాజియో సహకారంతో

పరీక్షకోసం ఉత్పత్తి ప్రారంభమయింది. మార్చి 1984 నుంచి డెలివరీ



- లీటర్‌కి 60 కిలోమీటర్లు: ఇందనాన్ని ఎంతగానో సమర్థవంతంగా వినియోగించుకునే భారతదేశపు స్కూటర్
- పాస్టతో నడవబడే స్కూటర్
- తక్షణం స్టార్ట్ అవడానికి ఎలక్ట్రానిక్ ఇగ్నిషన్
- మంచి పిక్-అప్: 8 సెకన్లలో గంటకి 50 కి.మీ.
- సాటిలేని రోటరీ వ్యూయల్ డిస్ట్రిబ్యూషన్ సిస్టమ్.
- చక్కగా అమరిన, ప్రత్యేకంగా రూపొందించిన మోనోకాక్ బాడీ
- రెండు విధాల పనిచేసే షాక్ అబ్సార్బర్స్‌తో కొత్త సస్పెన్షన్ విధానం
- ముందు, వెనుక భాగాలలో బ్లింకర్స్
- ప్రకాశవంతమైన కాంతికోసం 12 వోల్ట్ హైపీలీ మాగ్నెటో
- ప్రత్యేకమైన హెల్మెట్ లాక్
- ఆకర్షణీయమైన ఆకారం. నేత్రానందకరమైన వివిధ వర్ణాలు.
- సరియైన బాలెన్స్‌కోసం క్రిందుగా గురుత్వకేంద్రం.

ఆంధ్రప్రదేశ్ స్కూటర్స్ బుకింగ్‌కి డెలివరీకి మధ్య వుండవలసిన వ్యవధిని తగ్గించింది. మొదటి ఉత్తు ప్రపంచ విజేత ఎన్నే సంవత్సరపు ప్రారంభంలో డెలివర్ చేయబడతాయి. ఆ తర్వాత అయిదు సంవత్సరాలలోనూ 4,00,000 కి పైగా డెలివర్ చేయబడతాయి.

vespa PL 170*

*బ్రాండ్ పేరుని లారత పదుత్వము ఆమోదించవలసివుంది.

ఆంధ్రప్రదేశ్ స్కూటర్స్ లిమిటెడ్ (ఆంధ్రప్రదేశ్ పరిశ్రమ నిర్వహణలోఉన్న సంస్థ)

త్వరపడండి

'ప్రపంచ విజేత'ని నేడే బుక్ చేయండి

బుకింగ్ మొదలయ్యింది: నవంబర్ 26, 1983

SAA/APS/3742/Tel

ఆంధ్రప్రదేశ్‌లో దరఖాస్తు ఫారములు ఈ దిగువ పట్టణాలలోని ఈ దిగువతెలిపిన బ్యాంకులకు చెందిన ఈపని నిర్వహించే అన్నిబ్రాంచీలలోను లభించును.

కెనరా బ్యాంక్, ఇండియన్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్, ఇండియన్ ఓవర్‌సీస్ బ్యాంక్, వైశ్యా బ్యాంక్ లిమిటెడ్

పట్టణాలు : హైదరాబాద్/సికింద్రాబాద్, విశాఖపట్నం, విజయవాడ, గుంటూరు, వరంగల్, రాజమండ్రి, నెల్లూరు, కాకినాడ, కర్నూలు, నిజామాబాద్, ఏలూరు, మచిలీపట్నం, అనంతపూర్, తెనాలి, భీమవరం, తిరుపతి, విజయనగరం, ఆదోని, ప్రొద్దుటూరు మరియు కడప.

కర్నూలు క్లబ్బులో ప్లాటినం జూబ్లీ హాలు నిర్మాణానికి రు. 1 లక్షల విరాళం ఇచ్చి, హాలుకు శంకు స్థాపన చేసిన రాయలసీమ పేపర్ మిల్స్ జనరల్ మేనేజర్ శ్రీ టి. జి. వెంకటేష్ డిప్యూటీ ఇనిస్పెక్టర్ ఆఫ్ ఫ్యాక్టరీ శ్రీ వెంకటేశ్వరరావు కార్యదర్శి శ్రీ అయ్యపురెడ్డి, శ్రీ ఏరాసు ప్రతాప్ రెడ్డి ప్రభృతులనుకూడా చూడవచ్చు.

కర్నూలులో ఇండోర్ స్టేడియం

కర్నూలు, నవంబరు 17:

రు. 5 లక్షల వ్యయంతో కర్నూలులో నిర్మింపబడుతున్న ఇండోర్ స్టేడియంకు రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షుడు శ్రీ టి. జి. వెంకటేశ్ 16 న శంకు స్థాపన చేశారు.

అన్నిరకాల క్రీడలకూ అనువుగావుండే ఈ స్టేడియం 2 సంవత్సరాలలో పూర్తి కాగలదు.

ఈ సందర్భంగా జరిగిన సభకు కర్నూలు సమితి అధ్యక్షుడు శ్రీ కె. రామచంద్రారెడ్డి అధ్యక్షత వహించారు. జిల్లా పరిషత్ అధికారి శ్రీ వేంకటేశ్వరరావు, పారిశ్రామిక పేత్త శ్రీ చంద్రకాంత్ షా ప్రభృతులు ఈ సమావేశంలో పాల్గొన్నారు. (వి)

కర్ణాటక ప్రభుత్వాన్ని దింపేందుకు ఇందిరా కాంగ్రెసు కుటిలనీతి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 17:

కర్ణాటక జనతా ప్రభుత్వాన్ని అస్థిరం చేసి, పడగొట్టాలని కాంగ్రెస్ (ఐ) అధిష్టానవర్గం ప్రయత్నిస్తున్నదని కర్ణాటక సమాచారశాఖమంత్రి శ్రీ రఘుపతి ఆరోపించారు. ప్రజాస్వామికంగా ఎన్నికైన ప్రభుత్వాలను అప్రజాస్వామిక పద్ధతుల ద్వారా పడగొట్టాలని చేసే ప్రయత్నాలు వెనుదిరిగి కాంగ్రెస్ (ఐ)నే దెబ్బతిస్తాయని ఆయన హెచ్చరించారు.

కర్ణాటకలోని జనతా సభ్యులను కొనడానికి ప్రతిపక్ష నాయకుడు శ్రీ వీరప్ప మొయిలీ చేసిన కుట్రలు బట్టబయలు అయినప్పటికీ దీనిపై కాంగ్రెస్ (ఐ) చర్య తీసుకోలేదు. ఇలా కొనడం ఇష్టం లేనివారంతో శ్రీ మొయిలీ తదితరులపై కాంగ్రెస్ (ఐ) అధిష్టానవర్గం చర్య తీసుకొని, తన కుట్రను అపి వుంచేదని ఆయన గురువారం ఇక్కడ విలేఖరులతో అన్నారు.

కాంగ్రెస్ (ఐ)లో చేరితే రు. 2 లక్షలు ఇస్తామని శ్రీ మొయిలీ తనకు ఆశజూపుతూ చెప్పిన మాటలను జనతా శాసనసభ్యుడు శ్రీ బైరేగౌడ ఈ నెల 12 న డేపరికార్డు చేశారు. ఆ టేపును శ్రీ రఘుపతి శుక్రవారం ఇక్కడి విలేఖరులకు విన్పించారు. ఇలా కాంగ్రెస్ (ఐ) కుతంత్రాలు పన్నడం ప్రజాస్వామ్యానికే అవమానకరమని, ఈ కుతంత్రాలు ఇలా నగ్నంగా బహిర్గతంకావడం దేశంటో ఇదే ప్రథమమని ఆయన అన్నారు.

కర్ణాటక ప్రభుత్వాన్ని అస్థిరంచేసి పేదలకు మేలుకలిగించే ప్రగతిశీల విధానాలు అమలును అడ్డుకోవాలని కాంగ్రెస్ (ఐ) ప్రయత్నించిందని, ప్రజలద్వేషిని ప్రక్కదారులకు మళ్లించ జాసిందని ఆయన అన్నారు.

ఎంతచేసినా తమ ప్రభుత్వం దృఢంగా స్థిరంగా వుందని, ప్రజాభిప్రాయం మేరకు ఐదేళ్ళు అధికారంలో కొనసాగితీరుతుందని ఆయన స్పష్టం చేశారు.

ప్రజా సంక్షేమ కార్యక్రమాలను ఉధృతంగా అమలుచేసి, తమ కర్తవ్యం నిర్వహిస్తామని కూడా అన్నారు.

ప్రజాస్వామ్య విలువల పట్ల గౌరవం వుంటే సత్వం పదవుల మేరకు ప్రతిపక్షనాయకుడు శ్రీ మొయిలీ బాధ్యతగా రాజీనామాచేయాలని. ప్రతిపక్ష పాత్ర నిర్వహించాలనే ప్రజల ఆజ్ఞను ఆయన ఉల్లంఘించాడని శ్రీ రఘుపతి అన్నారు.

జనతా సభ్యులను కొనడానికి కాంగ్రెస్ (ఐ)వారు ప్రయత్నించిన సంఘటనపై న్యాయవిచారణ జరిపించాలని ప్రధాన మంత్రికి, రాష్ట్రపతిని కోరామని, వారేమీ చేయకపోతే ఏ చర్య తీసుకోవాలో తాము ఆలోచిస్తామని ఆయన చెప్పారు.

పారేపల్లిలో దారుణ హత్య

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 17:

అదిలాబాదు జిల్లా పారేపల్లి గ్రామంలో శ్రీ పి. అంకగౌడ్ (55) అనే వ్యక్తిని అతని ఇంటిముందే ఇద్దరు ఉగ్రవాదులు తుపాకితో కాల్చి చంపారు.

పీపుల్స్ వార్‌గ్రూపుకు చెందిన వారిలో ఉన్న ఎం. దేవేందర్ రెడ్డి అతని సహచరుడు శ్రీ అంకగౌడ్‌ను హత్యచేసినట్లు ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి అందిన వర్తమానంవల్ల తెలిసింది. శ్రీ అంకగౌడ్ పోలీసులకు సమాచారం అందిస్తున్నాడనే అనుమానంపై ఈ హత్య జరిగినట్లు తెలిసింది.

దిన్నూరు పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. హంతకుల కోసం పోలీసులు గాలిస్తున్నారు.

హసన్‌పర్తిలో బాలికల ఆశ్రమ పాఠశాల

వరంగల్లు, నవంబర్ 17:

హసన్‌పర్తిలో బాలికల ఆశ్రమ పాఠశాలను ప్రారంభిస్తూ రవాణాశాఖమంత్రి శ్రీ నంగిరెడ్డి సత్యనారాయణ భావి భారత పౌరులను తీర్చిదిద్దటంలో ఈ పాఠశాలలు ప్రముఖపాత్ర నిర్వహించవలసి వుందన్నారు. ఈ విద్యాలయాలలోని ఉపాధ్యాయులపై గురుతర బాధ్యత వుందన్నారు.

సమాజంలోని వివిధ వర్గాలనుండి వచ్చిన విద్యార్థులు ఒకేచోట కలిసిమెలిసి జీవించటంవల్ల ఒండురుల అర్థం చేసుకొని సమైక్యతా భావాన్ని పెంపొందించుకునే అవకాశం కలుగుతుందని ఆయన అన్నారు.

సభకు అధ్యక్షతవహించిన జిల్లా కలెక్టర్ శ్రీ హరి జిల్లాలో బాలికలకు ఆశ్రమ పాఠశాలలు స్థాపించబడటం యిదే ప్రథమం అన్నారు. డి. ఇ. ఓ. శ్రీ అంజయ్య ప్రసంగిస్తూ విద్యార్థులను ఎంపిక చేసిన పద్ధతిని వివరించారు. ప్రిన్సిపాల్ శ్రీ అకంరావు వందన సమర్పణ చేశారు. (వి)

తె. దే. కు రాష్ట్రాభివృద్ధి ఆలోచన లేదు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబరు 17:

రాష్ట్రాభివృద్ధిని నిర్లక్ష్యం చేయడంలో తెలుగుదేశం ప్రభుత్వం కాంగ్రెస్(ఐ)కి ఏమాత్రం తీసి పోలేదని భారత కమ్యూనిస్టుపార్టీ రాష్ట్రసమితి ప్రధాన కార్యదర్శి శ్రీ నల్లమల గిరిప్రసాద్ విమర్శించారు. రాష్ట్రంలో ప్రాజెక్టులు, పరిశ్రమలను అభివృద్ధి చేయడంలో కాంగ్రెస్ (ఐ) ఘోరంగా విఫలం కాగా తెలుగుదేశం పార్టీకి రాష్ట్రాన్ని అభివృద్ధి చేయాలనే ఆలోచనగాని, లక్ష్యంగాని లేవని ఆయన అన్నారు. పెద్దపల్లి, మార్టూరు ఉపఎన్నికల ఫలితాలపై ఇక్కడి "ప్రెస్‌క్లబ్" ఆధ్వర్యంలో గురువారం తమ అభిప్రాయాలను తెలుపుతూ, రెండు పోట్లా తెలుగుదేశం, కాంగ్రెస్ (ఐ) లు విచ్చలవిడిగా డబ్బు గుమ్మరించాయని ఆయన ఆరోపించారు. మార్టూరులో ఇరువైపులా రూ. కోటి వరకు ఖర్చుచేయాలని ఆయన అన్నారు. శ్రీమతి ఇందిరా గాంధి సమ్మోహన శక్తి మీద, శ్రీ ఎన్. టి. రామారావు గ్లామర్ మీద నమ్మకం లేక, డబ్బు మీదే రెండు పక్షాలూ ఆధారపడ్డాయని ఆయన చెప్పారు.

పెద్దపల్లిలో కాంగ్రెస్ (ఐ) బాగా డబ్బు ఖర్చుచేయగా, తెలుగుదేశం సొంత కుమ్మరించిందని ఆయన అన్నారు కవర్లలో పెట్టి వోటర్లకు కాంగ్రెస్(ఐ) వారు డబ్బు పంచారని ఆయన చెప్పారు. రెండు పక్షాలూ కులతత్వాన్ని ప్రచారం చేశాయని, రేగడి మద్దికుంటలో ఒక కేంద్రమంత్రి తమ కులంవారితో ఫలానా వారికి వోటేయాలని చెప్పగా, ఒక రాష్ట్ర మంత్రి తన కులంవారందరినీ సమీకరించాడని ఆయన అన్నారు.

డబ్బు, సారా, కులతత్వం పనిచేయక పోతే సి. పి. ఐ. అభ్యర్థి మరో పదివేల వోట్లు తెచ్చుకొని, గెలిచివుండేవాడని ఆయన అన్నారు.

తెలుగుదేశం పార్టీ అహంభావంతో అజ్ఞానాన్ని కజ్జానమనుకొని ప్రతిపక్షాల సహకారం తీసుకోవడం లేదని ఆయన విమర్శించారు. కేంద్ర రాష్ట్ర సంబంధాల విషయంలో కూడా తెలుగుదేశం పార్టీకి స్పష్టమైన వైఖరి లేదని అన్నారు.

పరిపాలనా రూపుమాపడంలోను, సబ్సిడీ బియ్యం పథకం అమలులోను రాష్ట్ర ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఆయన అన్నారు.

తెలుగుదేశం తన తప్పులను సరిదిద్దుకుంటే కాంగ్రెస్(ఐ)కి వ్యతిరేకంగా దానికి తాము సహకరించగలమని ఆయన చెప్పారు.

భూసంస్కరణలను కాంగ్రెస్ (ఐ) మాదిరిగానే తెలుగుదేశం కూడా వెన్నుపోటు పొడుస్తున్నదని ఆయన అన్నారు. అతివాద ప్రజాస్వామ్య శక్తుల ప్రతిపత్తి, మ్యాయమే ఈ సమస్యలకు పరిష్కారమార్గమని ఆయన చెప్పారు.

పౌర సౌకర్యాలకై బి. జె. పి. ఉద్యమం

హైదరాబాదు, నవంబరు 17:

జంటనగరాలను అందంగా తీర్చిదిద్దాలనేది కేవలం నినాదంగానే ఉండిపోతోందని నగర బి. జె. పి. అధ్యక్షుడు, శాసన సభ్యుడు శ్రీ ఎ. నరేంద్ర ఒక ప్రకటనలో విమర్శించారు. అది జంటనగరాల వాసులకు కేవలం ఎండమావిగా అనిపిస్తోందన్నారు.

గతులు, గుంతల రోడ్లు, సరిగాలేని మురికినీటి పారుదల, దాలినంత వెలగివ్వని వీధి దీపాలు, మంచినీటి కొరత, పారిశుద్ధ్యంపట్ల అశ్రద్ధవల్ల జంటనగరాల పౌరుల జీవితం దుర్భరమవుతోందని ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు. ఇదంతా నగరపాలక సంస్థ అసమర్థతను, రాష్ట్ర ప్రభుత్వ అశ్రద్ధను తెలియచేస్తోందన్నారు.

ప్రజలకు ఈ విషయమై కల అసంతృప్తిని ప్రభుత్వ దృష్టికి తెచ్చేందుకు 21 వ తేదీ నుంచి నగర బి. జె. పి. ఉద్యమం ప్రారంభిస్తుందని అన్నారు. ఆరోజు ఉదయం 8 నుంచి సాయంత్రం 5 గంటల దాకా పార్టీ కార్యకర్తలు నిరాహారదీక్ష పాటిస్తారని అన్నారు. ప్రతి నియోజకవర్గంలోని ప్రధాన కేంద్రంలో ఈ దీక్షలు నిర్వహిస్తారు. అలాగే సాయంత్రం 6 గంటలకు బహిరంగ సభలు జరుపుతారు. పౌర సౌకర్యాల అవశ్యకతపై నగరపాలక సంస్థ ప్రత్యేకాధికారికి విజ్ఞప్తులు సమర్పిస్తారు. వారం రోజుల లోగా వాటిపై చర్య తీసుకోని పక్షంలో ఆందోళన ఉధృతం చేస్తారు.

21న రాష్ట్ర అభివృద్ధి మండలి సమావేశం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 17:

రాష్ట్ర అభివృద్ధి మండలి ప్రత్యేక సమావేశం ఈ నెల 21-22 తేదీలలో హైదరాబాదులో జరుగుతుందని తెలుపుతూ రాష్ట్ర అభివృద్ధి మండలి గతకొద్ది రోజుల క్రితం ఏర్పాటైంది.

తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత వివిధ శాఖలలో అమలు జరిగిన కార్యక్రమాలు, చేపట్టనున్న పథకాలు, కార్యక్రమాల గూర్చి ఈ సమావేశంలో చర్చించనున్నట్లు తెలిసింది. ఈ సమావేశానికై వివిధ శాఖల నాధించిన ప్రగతిని, చేపట్టనున్న పథకాలను గూర్చి వివరమైన ఓపేదికలను తయారు చేస్తున్నారు.

బొంబాయి, నవంబరు 17:

సహార్ విమానాశ్రయంవద్ద ప్రివెంటివ్ కస్టడ్సు విభాగం అధికారులు ఒక దారితీయ ప్రయాణీకుడి వద్దనుంచి రూ. 31 లక్షల విలువ చేసే బంగారం స్వాధీనపరచుకున్నారు.

లోక్‌సభలో ఎన్. డి. ఎ. కు చరణ్ నాయకత్వం

న్యూఢిల్లీ, నవంబర్ 17:

లోక్‌దళ్-బి, జె. పి. తో కూడిన నేషనల్ డెమొక్రాటిక్ అలయన్స్‌కు లోక్‌సభలో శ్రీ చరణ్ సింగ్ నాయకుడుగా వ్యవహరిస్తాడు.

పార్లమెంటులో ఎన్. డి. ఎ. నాయకుడు శ్రీ ఎ. బి. వాజ్‌పేయీ ఈ విషయం ప్రకటించారు. బి. జె. పి. ప్రధాన కార్యదర్శి శ్రీ ఎన్. జె. అద్వాని రాజ్యసభలో ఎన్. డి. ఎ. నాయకుడుగా వ్యవహరించగలరని కూడ ఆయన అన్నారు.

ఎన్. డి. ఎ. పార్లమెంటరీ పార్టీకి శ్రీ రషీద్ మసూద్ (లోక్‌దళ్) చీఫ్ విప్‌గానూ, శ్రీ ఎన్. ఆర్. షెట్‌వాల్‌కర్ (బి. జె. పి) కార్యదర్శిగానూ నియుక్తులైనారు. లోక్‌సభలో ఎన్. పి. ఎ. ఉపనాయకుడుగా శ్రీ సతీష్ అగర్‌వాల్ (బి. జె. పి) రాజ్యసభలో ఉపనాయకుడుగా శ్రీ షేక్ అబ్దుల్ రహమాన్ (లోక్‌దళ్) వ్యవహరించ గలరు.

హైదరాబాద్ మార్కెట్

హైదరాబాద్, నవంబరు 17

హైదరాబాద్ మార్కెట్‌లో దరలు ఈవిధంగా వున్నాయి:

బియ్యం:	
సుమతి	రు. 345.00
హంస పొడవి	రు. 260.00
కొన్నలు తల్లివి	రు. 220.00
సన్నవి	రు. 147.00
మొక్కజొన్న బొకర్	రు. 145.00
రాగులు	రు. 135.00
పప్పులు	రు. 142.00
గోధుమ పప్పు	
బియ్యి	రు. 540.00
పర్పతి	రు. 75.00
ఆముదాలు	రు. 540.00
నువ్వులు	రు. 640.00
పెసలు	రు. - - -
నిర్వ పేలిరకం	రు. 675.00
పసుపు కొమ్ములు	
పొట్టివి	రు. 1080.00
ధనియాలు	రు. 450.00
దర్జిపాయలు	రు. 160.00
ఎండుమిరపకాయలు	రు. 480.00
బెల్లం	
తనకపల్లి రకం	రు. 350.00
నిజామాబాదు రకం	రు. 290.00
కూరగాయలు 10 కేజీలకు	
హిప్పాంగిణ్	
బంగాళాదుంపలు	రు. 21.00
బీరకాయలు	రు. 20.00
బెండకాయలు	రు. 38.00
వంకాయలు	రు. 40.00
పచ్చిమిర్చి	రు. 28.00
మిరపకాయలు:	
బంగాళాదుంపలు	రు. 20.00
బీరకాయలు	రు. 22.00
బెండకాయలు	రు. 40.00
వంకాయలు	రు. 40.00
పచ్చిమిర్చి	రు. 22.00
పట్టిమండి:	
బంగాళాదుంపలు	రు. 22.00
బీరకాయలు	రు. 29.00
బెండకాయలు	రు. 39.00
వంకాయలు	రు. 44.00
పచ్చిమిర్చి	రు. 27.00
పట్టు అరటిపళ్ళు	రు. 32.00
మోండా పండు	రు. 70.00
సంత్రా పండు	రు. 80.00
మూసాంబి పండు	
రాయల్ డెలీషియస్	రు. 160.00
రాయల్ సీమా	రు. 120.00
బ్రాడ్ కేజ్ ఆపిల్‌షాహ	రు. 5.00

కోడిగుడ్ల దరలు

హైదరాబాదు, నవంబరు 17:

కొనుగోలు దర నూటికి	రు. 52-00
బోకుగా అమ్మకందర	రు. 54-00
చిల్లరగా	రు. 55-00
పొడుగువి	రు. 660.00
బంగాళాదుంపలు	రు. 21.00
గోల్డెన్ సీమా	రు. 100.00

★ సీటెక్కిన ఎం. ఎల్. ఏ.

బడిలో పిల్లలు పాటం అప్పజెప్పకపోతే పంతులు బెంచెక్కి నిలబడమని గద్దించడం అందరూ ఎరిగిందే.

అయితే తమిళనాడు అసెంబ్లీలో సభ్యులొకరు ఏ పంతులూ గద్దించకుండానే కుర్చీ ఎక్కి నిలబడ్డారట!

పమ్మల్ నియోజకవర్గం సభ్యుడు డి. ఎం. కె. సభ్యుడు తమ నియోజక వర్గంలో పమ్మల్ గ్రామంలో జరిగిన ఒక దోపిడీ విషయంలో పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవనెత్తదలిచాడు. అయితే సభాపతి శ్రీ కె. రాజారాం అందుకు అనుమతించక ఎజెండాలోని అంశాలలో సభా కార్యక్రమం పొగిస్తున్నారు.

దాంతో నల్లతంబి సభాపతి దృష్టి నాకర్షించేందుకు కుర్చీ ఎక్కి నిలబడగా, సభాపతి గట్టిగా హెచ్చరిస్తూ, సీట్లో కూర్చోకపోతే చర్య తీసుకుంటానని గద్దించారట. నల్లతంబి సీటు దిగినా తన పాయింట్ ఆఫ్ ఆర్డరు విషయం వినలేదట. పార్టీ సహచరులు కూడా కొందరాయనను సమర్థించినా సభాపతి ఏమీ పట్టించుకోకుండా సభా వ్యవహారం నడిపారట.



కర్నూలులో 7 వ జూనియర్ వాలీబాల్ పోటీలో గెలుపొందిన హైదరాబాదు జట్టుకు బహుమతి అందజేస్తున్న జానన సభ్యుడు శ్రీ డి. రాంభూపాల్ చౌదరి. జిల్లా పోలీసు సూపరింటెండెంట్ శ్రీ కె. ఆనందయ్య, సమితి అధ్యక్షులు శ్రీ రామచంద్రారెడ్డి. రాష్ట్ర ఫుట్‌బాల్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ టి. వెంకటేశ్‌గార్లను కూడా చూడవచ్చు.

ఆంధ్రసహా 10 రాష్ట్రాలలో యురేనియం

న్యూఢిల్లీ, నవంబర్ 17:

ఆంధ్రప్రదేశ్, అరుణాచల్‌ప్రదేశ్, హిమాచల్‌ప్రదేశ్, జమ్మూ-కాశ్మీర్, కర్నాటక, మధ్యప్రదేశ్, మేఘాలయ, రాజస్థాన్, సిక్కిం, ఉత్తరప్రదేశ్‌లలో అనేకచోట్ల యురేనియం నిక్షేపాలు ఉన్నట్లు అటమిక్ మినరల్స్ డివిజన్ కనుగొన్నదని రాజ్యసభకు ప్రధాని శ్రీమతి ఇందిరా గాంధి తెలియచేశారు.

మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాలలోని పవిత్రెళ్ళ చిల్లబండ-పీరబోయినపల్లి మధ్య యురేనియం నిక్షేపాలున్నట్లు కనుగొన్నారని ప్రశ్నోత్తరాల సమయంలో శ్రీ బి. ఎస్. రెడ్డి అడిగిన ప్రశ్నకు సమాధానంగా ఆమె చెప్పారు. అంతేగాక ప్రకాశం జిల్లా కనిగిరిపద, నెల్లూరు జిల్లాలోను కూడా ఈ నిక్షేపాలున్నట్లు కనుగొనబడిందన్నారు. వాణిజ్య స్థాయిలో యురేనియం, తత్సంబంధమైన ఖనిజాల త్రవ్వకం ఎంతవరకు చేపట్ట వీలవుతుందో దర్యాప్తు జరుగుతోందనిప్పారు.

ప్రకాశం జిల్లా కనిగిరివద్ద నల్లరేగడి ప్రదేశాలలో యురేనియం మిశ్రమమైన నియోబియం-టాంటలమ్ ఖనిజం కూడా కనిపించిందని ఆమె వివరించారు. ఇతర రాష్ట్రాలలో కూడా వీటి త్రవ్వకాలను వాణిజ్య స్థాయిలో చేపట్టే విషయం పరిశీలనలో ఉందన్నారు.

రాష్ట్రంలో మరో 4 అభయారణ్యాలు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 17:

రాష్ట్రంలో వన్యప్రాణుల సంరక్షణకై మరో నాలుగు అభయారణ్యాలను అభివృద్ధి చేయాలని రాష్ట్రప్రభుత్వం నిర్ణయించింది.

తిరుమల కొండలపై శ్రీ వెంకటేశ్వర అభయారణ్యాన్ని, నల్లమల కొండలలో గుడ్లపల్లి, ఖమ్మేశ్వరం, విజయవాడ సమీపంలోని కొండపల్లి అడవులలో, తూర్పు కనుమలలో గూడెంచర్లిపాకలలో అభయారణ్యాలను ఏర్పాటు చేయాలని అటవీశాఖ ప్రతిపాదించింది.

తిరుమల కొండలపై ఏర్పాటు చేసే అభయారణ్యం దాదాపు 500 చదరపు కిలోమీటర్లు ఉంటుంది. ఇందులో పులులు, చిరుతపులులు, ఆ కొండలలో మాత్రమే కనవచ్చే దేవాంగపిల్లిసురలైనవాటివి ఉంచుతారు. అంతేగాక అక్కడి అడవులలోని రక్షణనం, తుమ్మవంటి చెట్లను గూడా ఈ అభయారణ్యంలో పరిరక్షించడం జరుగుతుంది.

నల్లమలైంది కొండలలో ప్రతిపాదించిన అభయారణ్యం సుమారు 400 చదరపు కిలోమీటర్లు ఉంటుంది. ఇక్కడ కూడా పులులు, సాంబార్ వంటి జంతువులను ఉంచుతారు.

కొండపల్లివద్ద 50 కిలోమీటర్ల విస్తీర్ణంలో ఏర్పాటు చేసే అభయారణ్యంలో చిరుతపులులు, సాంబార్‌లను ఉంచుతారు. అంతేగాక జింకల పార్కును గూడా ప్రారంభిస్తారు.

గూడెం మర్రిపాకల అభయారణ్యంలో పులులు, అడవి దున్నలు, హామాయాప్రాంతంలో కనుపించే కొన్నిసర్పాలు ఉంచుతారు. ఈ రకం పక్షులు ఇప్పటికే తూర్పు కనుమలలో ఉన్నాయి.

అటవీశాఖలోని వన్యప్రాణి సంరక్షణాధికారి శ్రీ పుష్పకుమార్ పై వివరాలను తెలుపుతూ, రాష్ట్రంలో మొత్తం పెద్ద పులులు సంఖ్యను తెలుసుకొనేందుకు వచ్చే ఏడాది ఎప్రిల్ నెల మధ్యలో రెండు రోజులపాటు పులుల లెక్కల సేకరణ జరుపనున్నట్లు చెప్పారు. గతంలో రాష్ట్రంలో 1979 లో లెక్కల సేకరణ జరిపినప్పుడు 148 పులులు ఉన్నట్లు తెలిసింది.

రాష్ట్రంలో అదిలాబాదు, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, మహబూబ్‌నగర్, విశాఖపట్టణం, తూర్పు, పశ్చిమగోదావరి, గుంటూరు, ప్రకాశం, కడప, చిత్తూరు, కర్నూలు జిల్లాలలో పులులు ఉన్నాయి.

పోలీసులపై హరిజనుల లాఠీచార్జి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 17:

హరిజనులపై పోలీసుల అత్యాచారాలు పెరిగిపోతున్నట్టు ఒక వైపు వార్తలు వస్తుంటే పోలీసులపై హరిజనులు లాఠీచార్జి చేసిన ఉదంతం ఒకటి తెలియవచ్చింది.

నల్గొండ జిల్లా ఏటూరు గ్రామ మాజీ ఉపసర్పంచ్, హరిజన కులానికి చెందిన దేవి పుల్యయ్య, అతని ఇద్దరు కొడుకులు మరో హరిజనుడు కలిసి బందోబస్తు డ్యూటీపై ఉన్న అరవపల్లి పోలీస్ హెడ్ కానిస్టేబుల్‌ను, మరో కానిస్టేబుల్‌ను ఐదు వారం కర్రలతో కొట్టగా, వారికి గాయాలయ్యాయి.

ఉర్సు సందర్భంగా దర్గా వద్ద ఇద్దరు పోలీసులు ప్రజలను "క్యూలో నిలబడుకుండా నేరుగా ఒర్రాకి పోతానవగా అడ్డుకు పోలీసులు ఒప్పుకోకపోవడంతో ఆగ్రహావేశం పొందిన పుల్యయ్య తన కొడుకులతోవచ్చి కర్రలతో పోలీసులను కొట్టివట్లు ఇక్కడి పోలీసు వారు తుపాకీని, 27 తూటాలను, రెండు ప్రధాన కార్యాలయానికి అందిన సమాచారం వల్ల తెలుస్తోంది. దర్గాదగ్గర చేరిన గ్రామస్థులు కలుగజేసుకోవడంతో ఆ హరిజనులు పారిపోయారు.

ఈ నలుగురు హరిజనులకోసం పోలీసులు తీవ్రంగా గాలిస్తున్నారు. నూర్యాపేట సబ్ డివిజనల్ పోలీసు అధికారి ఆ స్థలానికి వెళ్లి పరిశోధనను పర్యవేక్షిస్తున్నారు.

ఉగ్రవాదుల అరెస్టు

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాదు, నవంబర్ 17:

అదిలాబాదుజిల్లా ఎలారం గ్రామంలో మంగళవారం రాత్రి అసిపాదాదుపోలీసులు ముగ్గురు ఉగ్రవాదులను అరెస్టు చేశారు.

అరెస్టయిన ముగ్గురిలో ఇద్దరికి వరంగల్, కరీంనగర్ జిల్లాలలో అనేక హత్యలు, దోపిడీలతోపాటు సంబంధం ఉన్నట్లు తెలిసింది. ఈ ఉగ్రవాదులనుండి దేశవాళీ తుపాకీని, 27 తూటాలను, రెండు గొడ్డళ్ళను, కమ్యూనిస్టుపార్టీ సాహిత్యాన్ని పోలీసులు స్వాధీనం చేసుకొన్నారు.

అరెస్టయినవారు కరీంనగర్ జిల్లా మాజీకాశ్యాపూర్ వాస్తవ్యుడు శనిగరపు వెంకటేశ్వర్లు (28), వరంగల్ జిల్లా ఎడకుర్తి గ్రామస్థుడు ఏకం బాలరాజు (23) అదిలాబాదుజిల్లా కన్నతబస్తీ వాస్తవ్యుడు కస్తూరి శివాజి (18).

అదిలాబాదుల కార్యకలాపాలను గూర్చి సమాచారం అందగానే అసిపాదాదు పోలీస్ సబ్ ఇన్‌స్పెక్టర్, ఇద్దరు కానిస్టేబుళ్ళతో ఎల్లారం గ్రామంవచ్చి ఒక ఇంటిపై దాడి చేయగా, పోలీసులను మావిన ఉగ్రవాదులలో పోలీసులపై ఒకరు కాల్పులు జరపగా, ఒక కానిస్టేబుల్‌కు తూటా గాయాలయ్యాయి. ఆత్మరక్షణార్థం పోలీసులు కాల్పులు జరిపినప్పటికి ఎవరూ గాయపడిలేదని చివరి పోలీసులు ముగ్గురు ఉగ్రవాదులను అరెస్టుచేసి జుడీషియల్ కస్టడీకి పంపినట్లు ఇక్కడ పోలీసు ప్రధాన కార్యాలయానికి సమాచారం అందింది.

ఎస్. వి. యూనివర్సిటీకి రు 49.43 లక్షలు మంజూరు

[ఆంధ్రపత్రిక ప్రతినిధి]

హైదరాబాద్, నవంబర్ 17:

వెంకటేశ్వర విశ్వవిద్యాలయానికి రు. 49.43 లక్షలు మంజూరుచేసే ప్రతిపాదనను ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు గురువారం ఆమోదించారు.

1982-83 సంవత్సరంలో ఆ విశ్వవిద్యాలయానికి కేటాయించిన గ్రాంట్లకు మించి విశ్వవిద్యాలయం ఖర్చు చేసిన మొత్తానికై పై మొత్తం మంజూరు చేయబడింది.

ఆ విశ్వ విద్యాలయానికి 82-83 సంవత్సరానికి రు. 52.9[illegible] లక్షలు మంజూరు కాగా, నిర్వహణకి వేతనాలు నవరించడంవల్ల ఆ పద్దు మొత్తం రు. 101.64 లక్షలు ఖర్చు అయింది. గతంలో విడుదలచేసిన మొత్తానికిమించి ఖర్చుచేసిన మొత్తాన్ని ఇప్పుడు ప్రభుత్వం మంజూరు చేసింది.

వర్క్‌చార్జ్‌డ్‌సిబ్బంది రిక్రూట్‌మెంట్‌పై నిషేధం తొలగింపు

హైదరాబాద్, నవంబర్ 17:

వర్క్‌చార్జ్‌డ్ సిబ్బంది రిక్రూట్‌మెంట్‌పై 1981 మార్చిలో విధించిన నిషేధాన్ని తొలగించే ప్రతిపాదనను ముఖ్యమంత్రి శ్రీ ఎన్. టి. రామారావు గురువారం ఆమోదించారు.

పర్మనెంట్ ప్రాజెక్టులు, మెయింటెనెన్స్ ఎస్టాబ్లిషమెంట్‌లలోని ఉద్యోగులు ఎవరైనా అనారోగ్య కారణాల వల్ల రిటైరయితే వారి పిల్లలకు లేదా భార్యకు మాత్రమే ఉద్యోగాలివ్వడానికి ఈ ప్రతిపాదన వర్తిస్తుంది.

వీరి నియమకాలకు అనుసరించే పద్ధతి మామూలే

ఇల్లు దోపిడి

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)

హైదరాబాద్, నవంబర్ 17:

బహదూర్‌పురాలో శ్రీ సంజయ్‌కౌసిక్ ఇంటి తాళాలను గతరాత్రి కొందరు పగులగొట్టి రు. 12,800 విలువచేసే వెండి, బంగారు ఆభరణాలను, సీ కో బాటి ఎత్తుకుపోయినట్లు తెలిసింది.

ఈ సంఘటన జరిగే సమయానికి శ్రీ కౌసిక్ తన కుటుంబ సభ్యులతో బయటకు వెళ్లారు. బహదూర్‌పురా పోలీసు స్టేషన్‌లో కేసు నమోదైంది.

వెరుశనగపై రవాణా నిషేధం రద్దుకు విజ్ఞప్తి

చిత్తూరు, నవంబర్ 17:

వేరుశనగపైరవాణా నిషేధం మూలంగా రైతులకు చాలా నష్టం కలుగుతుందని, మిల్లర్లు తక్కువ ధరకుముట్టజెబుతారని మాజీ మంత్రి శ్రీ అమరనాథ రెడ్డి చెప్పారు. ఇలా తక్కువ ధర ఇవ్వడం, పండుసు జాతీయ మార్కెట్‌లో అమ్మడం మూలంగా లాభం మిల్లర్లకే వస్తోందని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 10 లక్షల మంది రైతులు ఈ పంటపై ఆధారపడి వున్నారు కనుక నిషేధం తొలగించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వం ఇందుకు అంగీకరించని పక్షంలో రైతు సంఘాల ఆందోళన నేయగలవని హెచ్చరించారు. [కం]

పాకిస్తాన్ పంజాబ్‌ను కలుపుకునే ఉద్దేశం లేదు: లోంగోవాల్

అమృత్‌సర్, నవంబర్ 17:

సరిహద్దు వివాదాలపై చర్చలు జరపడానికి కేంద్రం కొత్తగా ఎటువంటి ఆహ్వానం అందించినా దాంట్లోని మంచిచెడ్డలనుబట్టి ఆ ఆహ్వానాన్ని ఆమోదించాలా వద్దా అనే విషయాన్ని అకాలీదళ్ అలోచిస్తుందని పార్టీ అధ్యక్షుడు సంత్‌హర్ చందన్‌సింగ్ లోంగోవాల్ తెల్పారు.

పంజాబు సమస్యలను పరిష్కరించాలన్న ఆసక్తి కేంద్రానికి ఎంతవరకు ఉన్నదనే విషయంపై అకాలీదళ్ జవాబు ఆధారపడి ఉంటుందని ఆయన

సింటి నగరాలలో సినిమాలు

తెలుగు :

లవకుశ - గోకుల్ 70
కృష్ణార్జునులు - బసంత్
అనురాగ దేవత - అరకరూపా
లాయర్ విశ్వనాథ్ - మీగా
పట్టం - రామ్ థియేటర్
మగమహారాజు - శ్రీకృష్ణచిత్రమందిర్
లంకె బిందెలు - దీపక్, రాజేశ్వర్, జ్యోతి
కోనార్క్, సత్యం.
చండీరాణి - సుదర్శన్ 35
మనోహర్, తిరుమల 70,
లక్ష్మీ టాకీస్. రాజ్యలక్ష్మి
మహారాణి - రేమమహల్,
ప్రపంచ సంగమం - సంధ్య 35,
పారడైజ్. మీరా డీలక్స్,
శ్రీదేవి, రాధిక, కోణార్క
ఇహ పరాలు పాటునారి - విజయలక్ష్మి
సింహపురి సింహం - సుధా 35
ధర్మాత్ముడు - మైనర్
వర్దాల్ పాపారాయుడు - సంధ్య70.
డ్రైవర్ రాముడు - మినీ పాలస్
కాలయముడు - బాలాజీ
ముక్కు పుడక - రాధ. అలంకార్
మంత్రిగారి వియ్యంకుడు - సుభాష్ అంజలి,
శుభముహూర్తం - దేవి
ఖయిది - శాంతి, ప్రశాంత్
నేటి భారతం - వెంకటేశ్, చిత్రాణి
ప్రజారాజ్యం - సంగం
శ్రీరంగనీతులు - సుదర్శన్ 70

హిందీ :

పుకార్ - పర్వీన్ 70, రాయల్
విమల్, మంజు, శ్రీరమణ70,
అల్కా, రామ్, స్కైలైన్,
కమల్, అంబ 70, సీమా,
యశోధర, రాజా డీలక్స్
హిమ్మత్ వాలా - దిలీషాద్
దాన్ - జమ్మూద్
చోటే నవాబ్ - లత, సూరజ్
లావారిస్ - ప్రకాష్
జే-వరమ్ - ప్లాజా
జిల్-ఎ-నాదాన్ - రిగల్
రోమాన్స్ - పరమేశ్వరి
కల్కి - ప్రభాత్ 35, అశా.
సన్‌రంగ్,
సన్‌హోంకా దేవతా - అశోక్
మా బాజీ - విక్రాంతి, ఆనంద్,
సుధా డీలక్స్
మజ్‌దూర్ - సంతోష్, లంకా.
మండి - సప్న, నటరాజ్
జే-అల్లా - రామకృష్ణ 35
కజియా-సుల్తాన్ - వెంకటరమణ70
జెకాల్ - మహేశ్వరి
రామ్ సే హై జమానా - పరమేశ్వరి,
తయామల్ - రామకృష్ణ 70
ఏక్‌దాన్ హై హమ్-మహేన్, ప్రకాష్

ఇంగ్లీషు :

యు వోన్లీ లివ్ ట్వయిస్ - పద్మావతి
ది మాన్ విత్ ది గోల్డెన్ గన్ - ప్రభాత్ 70
హౌస్ హోల్డ్స్ ఎ ఫ్రస్ట్రేషన్ - ప్రకాశ్-పైకి గ
దిజర్ డిస్ట్ - టివోలి
ఫ్రమ్ పీర్ - లిబర్టీ
కోమా - పద్మావతి
ది బాడీ - డ్రీంలాండ్
అవుట్ లాండ్ - శ్రీనివాస35
ది బిగ్ బాస్ - కిశోర్
హో హైన్ - అమరావతి
బ్రూటాలిటీ ఎడ్వెంచర్స్ - సంగీత్
ది అదర్ సైడ్
అప్ ది మిడ్‌నైట్ - సంగీత్
[రాత్రి 9-30]

ఉదయం సినిమాలు

తెలుగు :

సంపూర్ణ రామాయణం - మనోహర్
మంచిమిత్రులు - తిరుమల 70
శ్రీకృష్ణావతారం - బాలాజీ
చిరంజీవులు - శ్రీదేవి
రాధమ్మ పెళ్ళి - సత్యం70
అమెరికా అమ్మాయి - శాంతి
అక్కమొగుడు
జిల్లెలికాపురం - శ్రీలక్ష్మీటాకీస్
పగబట్టిస్తా - పద్మావతి
దీపారాధన - గోకుల్
పట్నం వచ్చిన పసిపాప - దీపక్
ప్రేమనగర్ - నవరంగ్
రాముడు-భీముడు - వెంకటేశ
మాంగల్య బలం - శ్రీనివాస
శివరంజని - సుదర్శన్-35
పట్టం - రాజేశ్వర్, సంధ్య-70
చండీరాణి - చిత్రాణి
మహారాణి - సుదర్శన్70, అంజలి
త్రివేణి సంగమం - సప్న 35
భార్యా భర్తలు సవాల్ - ప్రకాష్
శుభముహూర్తం - ప్రశాంత్
ఖయిదీ - విక్రాంతి, పారడైజ్
సింహపురి సింహం-వెంకటరమణ70
మూడుముళ్లు - సంగం,
నేటి భారతం - అమరావతి 70
సాగర సంగమం - దేవి,
దీపావళి - కిశోర్
మంత్రిగారి వియ్యంకుడు - లత

హిందీ :

మండి - సూరజ్
భయానక్ - ప్రభాత్70
నమక్‌హరామ్ - మీరాడీలక్స్
జి-ఎ-నాదాన్ - ప్రభాత్-35
ఎక్‌బార్-ఘూస్‌కుర్దాదో - ఆనంద్
కల్కి - సంగీత్70
హంతోలి - జమ్మూద్
జే అల్లా - నటరాజ్
డిస్కో డాన్సర్ - పరమేశ్వరి
మున్‌మేరి లైలా - దిలీషాద్
జె-జాబ్ - లంకా 70
రూంపే హై జమానా - సంతోష్ 70

ఇంగ్లీషు :

ది గాడ్ ఫాదర్ - సంగీత్ (1-45)
డి ఒమెన్ - ప్రభాత్ 70 (1-45)
గాంధీ - మహేశ్వరి

కన్నడ :

గెలవున్నదే - పద్మావతి (1-30)

మలయాళం

అలింగనం - అశోక్

తమిళం

తూరల్ విన్ను పోట్సు - టివోలి

స్వాగతోపన్యాస

ప్రకటనదారులకు మంచి అవకాశం

రోజు రోజుకు సాధిక పత్రిక చివరి తీరు తెన్నులు మారుతున్నవి. మారుతున్న భారతులకు అనుగుణంగా చివరి సంచికల కథలు తగు సమాచారము నేకదిం-చుటలో క్లిష్టత, త్రిప్పట, భయం అధికమవుచున్నవి. వధూవరుల సమాచారము పత్రిక ద్వారా అందజేసుకోవడం వల్ల కాంత ఈ సమస్యకు పరిష్కారము కాగలదు. తద్దృష్టితోనే ఆంధ్ర పత్రిక. (దిన పత్రిక) లో వధూవరులకు కూర్చిన ఒక ప్రకటనల వేదికను ప్రచురిస్తున్నాము... మామూలుగా అయ్యే ఖర్చులపై 50% రాయితీతో అంటే మామూలు సంగతి ప్రకటనలకు లైనుకు రు 6/- ఉ ఖర్చుకి బదులు ఈ ప్రత్యేక కాలంలో లైనుకు రు 3-00 వంతున ఖర్చు వస్తుంది (లైనులో సుమారు 15-16 అక్షరములు ఇమడగలవు)

నాణ్యము తైర్దను తక్కువ తేకుండా ప్రకటన వుండాలి.

పై ప్రకటన విషయము + చిత్రమును మనీ ఆర్డరు/డ్రాఫ్టు ద్వారా జతపరచి (బాక్స్ నంబరు కోరుకొను అయినంగా రు 5/-ఉ చెల్లించవలె.)

ఆంధ్రపత్రిక

గాంధీ నగరం, విజయవాడ-3
లేదా
బషీర్ బాగ్, హైదరాబాద్-29 కు పంపవచ్చును

Murali

Printed and published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao at the Andhra Patrika Press, Basheer Bagh, Hyderabad-29. Editor: S. Radha Krishna, Phones: 36992, 35867.

చలపతి-గణపతి — కళ్ళాకో



★ రక్తం బదులు ఫ్లువోసాల్

ప్రయాణాలలో గాయపడ్డవారికి, పైలటులకు, తక్కువ వికిత్సలలో రోగులకు రక్తం బదులుగా ఎక్కించేందుకు ఒక జపాను సంస్థ తయారు చేసిన ఫ్లువోసాల్ అనే పదార్థం 1985 ఆరంభంలో మార్కెట్‌లోకి వస్తుందని అమెరికన్ పత్రిక ఫార్టూన్ వెల్లడించింది.

ఫ్లువోసాల్‌కు జపాను జంపెని బ్యూక్రాఫ్ ప్రస్తుతం వైద్య పరీక్షలు జరుపుతోంది. ముగ్గురు అమెరికన్ శాస్త్రజ్ఞులు డా. రాబర్ట్ గేయర్, డా. లేటెడ్ క్వార్క్, డా. హెంక్లిస్లావిటర్ కనిపెట్టిన ఫ్లువోసాల్ కన్న మెరుగు పరచబడిన పదార్థం ఈ ఫ్లువోసాల్.

జపాన్ శాస్త్రజ్ఞుడు డా. రియోషినైటో ఈ ఫ్లువోసాల్‌ను రూపొందించారు. ఈయన 1950 లో ఒసాకాలో బ్యూక్రాఫ్ అనే వ్యాపార బ్లడ్ బాంక్‌ను వెలకార్చారు. ముగ్గురు అమెరికన్లు కనిపెట్టిన వానిని మెరుగు పరచి డా. నైటో దీనిని సాధించారు. ఫ్లువోసాల్‌కు యు. ఎస్. పేటెంట్ అధికారాలు ఈ సంస్థకు వున్నాయి.

ఫ్లువోసాల్‌ను పోలిన అమెరికన్ రెడ్‌క్రాస్ సంస్థ ఎలాక్ పదార్థం రూపొందిస్తోంది. ఫ్లువోసాల్‌లోకొన్ని లక్షణాలు లేకపోవడం వల్ల గాయపడ్డ వారికి అది ఉపయోగించగా కాస్తలు హెమోఫిలియక్స్ వంటి దీర్ఘకాలిక రోగులకు అది ఎక్కువ ఉపయోగించదని అమెరికన్ రెడ్‌క్రాస్ భావం.

మామూలు రక్తాన్ని 3 వారాలు నిల్వ ఉంచడంతో పోలిస్తే ఫ్లువోసాల్ 2 సంవత్సరాల వరకు నిలవ ఉంచవచ్చు. మామూలు రక్తం ఎక్కిస్తే రక్త దాత రోగాలు లోనికి సంక్రమించే ముప్పు ఉంది. అలాంటిది ఫ్లువోసాల్ విషయంలో లేదు. అమెరికాలో వ్యాపించిన పని కొత్త శత్రువు ఇమ్యునోడెఫిషియన్సీ(కాపర్స్) వ్యాధి రక్తం ఎక్కించడం వల్ల దాపిస్తుంది. ఫ్లువోసాల్ అవసరాలేని ఫ్లువోసాల్ తయారు చేయగల్గితే తృతీయ ప్రపంచ దాన్యాలకు బ్యూక్రాఫ్ సంస్థ విలువైన ప్రాణ రక్షకి పదార్థాన్ని అందచేసినట్లవుతుంది.

★ మంచుగడ్డల నుంచి విద్యుచ్ఛక్తి

నిటలో లేకే మంచు తండలు ఏటో ఒక రోజున విద్యుత్ ఉత్పాదనకు వినియోగించు ఎవరులు కాగలరని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. లుటీలు కాస్ బెర్రాలో జరిగిన అంటార్కిటిక్ సంధి రాజ్యాల సమావేశంలో ఆస్ట్రేలియా ప్రతినిధి వర్గం సమర్పించిన పత్రంలో ఈ విషయం పేర్కొన బడింది. మంచినీటి సరుపాయం లేని దేశాలకు మంచినీటి కోసం మంచుగడ్డలను అంటార్కిటిక్ ఖండం నుంచి లాగుకుని వచ్చే పథకాల వల్లనిట్యాదుత్పాదన కార్యక్రమం కూడా విజయవంతంగా నెరవేర వచ్చునని ఆ పత్రంలో తెలిపారు.

అరాపత్ ఆఖరి స్థావరంకూడా తిరుగుబాటు గెరిల్లాల కైవసం

డీరూట్, నవంబరు 17:

తీవ్రపోరాటం అనంతరం పాలస్తీనా విమోచన సంస్థ నాయకుడు శ్రీ యాసిర్ అరాఫత్ చివరి ఇలమైన స్థావరం కూడా పాలస్తీనా తిరుగుబాటు గెరిల్లా దళాల స్వాధీనం అయింది.

లెబనాన్ ఉత్తర సరిహద్దులోని ట్రిపోలి రేవు పట్టణంలో కొన్నాళ్ళుగా శ్రీ అరాఫత్ తలదాచుకుంటున్నారు. ఈ పట్టణం శిథిలాలలోవున్న బద్దారి పాలస్తీనా శరణార్థి శిబిరం ఒక్కటే ఆయనకు కొన్నాళ్ళుగా మిగిలిన ఇలమైన స్థావరం. సిరియా దళాల మద్దతుతో త్రిపోలిని చుట్టుముట్టిన పాలస్తీనా గెరిల్లా తిరుగుబాటుదారుల బృందం ఉదయం ఈ స్థావరాన్ని కూడా కైవసం చేసుకున్నారు.

బద్దారి శిబిరంపై విపరీతమైన బాంబు దాడి ఫలితంగా అరాఫత్ మద్దతుదారులు ట్రిపోలి పట్టణంలోకి వెనుదిరగ వేసి స అనంతరం తిరుగుబాటు దళాలు శిబిరాన్ని స్వాధీనం చేసుకున్నాయి. దాదాపు అందరు పాలస్తీనా తిరుగుబాటు గెరిల్లా దళాల స్వాధీనం అయింది.

వాలిబాల్ అసోసియేషన్ ఎన్నికలు

హైదరాబాద్, నవంబరు 17:

మెదక్ జిల్లా వాలీబాల్ అసోసియేషన్ ఎన్నికలు 20 వ తేదీ ఆదివారం 9 గంటలకు సంగారెడ్డి స్టేడియంలో జరుగుతాయని సంగారెడ్డి స్టేడియం వాలీబాల్ క్రీడాకారులు, క్రీడాభిమానులు ఒక ప్రకటనలో తెలిపారు.

24 వ తేదీన మహబూబ్‌నగర్ వెళ్ళడానికి సీనియర్ అంతర్‌జిల్లా వాలీబాల్ జట్టు ఎంపిక కూడా 20 వ తేదీ మధ్యాహ్నం 3 గంటలకు జరుగుతుంది.

పాఠశాల భవనంలేక పామిడి బడిపిల్లల అవస్థ

శింగనమల, నవంబర్ 17

పామిడి ఎలిమెంటరీ స్పెషల్ పాఠశాలకు సరైన భవనం లభించని కారణంగా పామిడిలోని భోగేశ్వరాలయంలో గత 6 సంవత్సరాల నుండి నడుస్తోంది. ఈ పాఠశాలలో సుమారు 300 మంది విద్యార్థులున్నారు.

గతంలో యీ పాఠశాల [దాదుగ] భవనంలో నడుపబడుతుండేదని ఆ భవనం పడిపోయిన కారణంగా ప్రస్తుతము గుడిలో నడుపబడుతున్నదని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు శ్రీ యం. అక్కిరెడ్డి తెలియజేశారు.

పాఠశాల నూతన భవనం గత 3 సంవత్సరములయినా పూర్తి కానట్టు తెలుస్తున్నది. అందులో నూ ఆ గదులు అవసరమున్న చోట కేవలం నాలుగుగదులు మాత్రమే నిర్మాణంలో వున్నాయి.

అంతేగాక ఉదయం, సాయంకాలం వేళల్లో గుడికి వచ్చే భక్తులు అసంఖ్యాకంగా ఉండటంతో పాఠశాలలో చదువుకుంటుపడుతోందని దీనికితోడు దేవస్థానం వారు కూడా తమ గదులను ఖాళీ చేయాలని లేనిపక్షం నెలకు మూడు వందల మేరకు వారుగా నిమ్మలని యిటీవల గుర్తు చి. డి. ఓ కి మెమొరాండం కూడా సమర్పించినట్లు ఆయన చెప్పారు.

ఈ పాఠశాల విషయమై గ్రామస్థులు అధికారులు కంట్రాక్టర్లు తగు చర్యలు గైకొని, విద్యార్థుల భవిష్యత్తు కోసం వచ్చే జూన్‌లోగానైనా నూతన గదుల నిర్మాణం పూర్తి చేయవలసిన అవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు.

హిందూపురంలో బియ్యం సరఫరా

హిందూపురం, నవంబర్ 17:

హిందూపురంలో బియ్యం సరఫరాపై ప్రజల్లో తీవ్రమైన అసంతృప్తి తలపిస్తోంది. 2 రూపాయలకు కిలో బియ్యం విషయంలో చాలా అవకతవకలు జరుగుతున్నాయని, ప్రభుత్వ అధికార్లు చాలా కిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని ప్రజలు బాధపడుతున్నారు. ఇటీవల భాస్కర వంతుల వీధిలో ఒక వైశ్యుల ఇంటిలో 2 రూపాయల కిలో బియ్యం ఐస్తాఒకటి, ఒక బండివాడు తెచ్చివేయడం. ఆ యింటి యజమాని, దాని విషయం ఏమి తెలియనట్టు ప్రవర్తించడం, ఇంతలో ప్రభుత్వ అధికారులు దాని విషయం తెలిసి తనిఖీకి రావడం యజమాని ఇంటిలో లేదని తెల్సి వెళ్ళిపోవడం చాలమంది చూశారు. మూడవరోజా ఈసంగతి పూర్తిగా సమసిపోవడం విశేషం!

మున్సిపల్ పన్నులు

హిందూపురంలో ఇటీవల ఇళ్ళపైన, ఖాళీ స్థలాలపైన విధింపబడిన పన్నుల్ని చెల్లించలేనన్ని రెట్లు ఎక్కువగా వున్నందున, ఈ విషయంపై రుద్దించి ప్రజాన్యాయానికి రాయదారం తీసుకువెళ్ళడానికి అవసరంవస్తే ప్రజలను సమైక్యపరచి, పన్నులు చెల్లించకుండా చేయడానికి ప్రయత్నాలు సాగుతున్నాయి. సామాన్యులు మొదలు ధనికవర్గం వరకు ఈ పన్నుల విషయంలో తీవ్ర అసంతృప్తి తెలియజేశారు. ఈ సమస్యల పరిష్కారానికి కంకణం కట్టిన కాంగ్రెస్ సంఘం ఒకటి ఇటీవల మున్సిపల్ కౌన్సిల్ సమావేశంలో తమ అందోళన కౌన్సిలర్లకు, చైర్మన్ తదితరులకు, తెలిపారు.

వివాహం

మహారాష్ట్రలోని దాంబివిలి కావు రస్తులు శ్రీ కారెవు బాలసుబ్రహ్మణ్యం కుమారుడు చి॥ డాక్టర్ ఆనందరావుకు, బొంబాయి నివాసస్థులు శ్రీ బిల్లా సుబ్బారావు కుమార్తె చి॥ సౌ॥ డాక్టర్ వర్ధనకు అదివారం ఉదయం 11-38 గంటలకు బొంబాయి చెంబూరిలోని అహోబిలం మఠ్ హాల్‌లో వివాహం జరిగింది. పలువురు బంధు మిత్రులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

అతివాదుల స్థావరంపై దాడి: ముగ్గురి నిర్బంధం

గౌహతి, నవంబర్ 17:

మణిపూర్ ప్రజా విమోచన సైన్యానికి చెందిన ఒక అతివాదుల స్థావరంపై భద్రతదళాలు బుధవారం తెల్లవారుజామున దాడిజరిపి ముగ్గురు అతివాదులను అరెస్టు చేశారు. మణిపూర్ ప్రజా విమోచనసైన్యం నిషిద్ధ సంస్థ కాలీపూర్‌లో ఒక కొండిపైన గల స్థావరంపై భద్రతదళాలు ఈ దాడి జరిపాయి.

ఈ సందర్భంగ జరిగిన పోరాటంలో అతివాదులు బాంబులు, తుపాకులు వాడారు. ఒక సి. ఆర్. పి. జవాన్ మరణించారు. తొమ్మిదిమంది గాయపడ్డారు.

పామిడి జూ.కళాశాల భవనాలస్థితి

పామిడి, నవంబరు 17:

పామిడి జూనియర్ కళాశాల భవనాలు వర్షం వస్తే కారతాయి. అంతేగాక యీ కళాశాలలో కొన్ని గదులకు పై కప్పుకు మంగుళాలు పెంకులు సరిచేయబడ్డాయి, కొన్నిగదుల పై పెంకులు పూడిపోయి నందున వర్షం వస్తే తరగతులను వరండాలలో నిర్వహిస్తున్నట్లుకూడా తెలుస్తున్నది.

ఈ కళాశాలయందు లైబ్రరీ వున్నప్పటికీ గ్రాడ్యుయేట్ లైబ్రేరియన్ లేకపోవటంలో, పుస్తకములు చదువదలుకు సరిగా లభించక పుస్తకాలు పాడయ్యే అవకాశం ఉంది.

ఈ విషయమై అధికారులు స్థానిక శాసన సభ్యులు తగుచర్యలు తీసుకొని అటు కళాశాల భవనాల మరమ్మత్తులు. గ్రాడ్యుయేట్ లైబ్రరియన్ ఏర్పాటు విషయమై తగు చర్యలు గైకొనాలని స్థానికులు కోరుతున్నారు.

పెనకచర్లలో ఎండిపోతున్న పైర్లు

పెనకచర్ల డ్యాంనీరు తీరాలు 8 వ డిస్ట్రిబ్యూటరీ కిందనున్న గార్లదిన్నె తిమ్మంపేట, జంబుభదిన్న, అకులేడు ఫారము గ్రామప్రాంతాలలో సుమారు 4 వేల ఎకరాలలోనున్న పైరులకు నీరు సరిగా అందని కారణంగా కాలువల క్రిందనున్న పైర్లు ఎండిపోయాయని కొన్నిచోట్ల పీట సరఫరా సరిగాలేదనీ గార్లదిన్నె గ్రామసర్పంచ్ శ్రీ అనంతగిరి రెడ్డి ఆరోపించారు.

ఈ పొలాలు పేరుకు మాత్రం లోక లైజ్ అయ్యాయి, కానీ వినియోగదారులకు లాభంలేక పోయిందని అందువల్ల అధికారులు యీ విషయమై స్వయంగా పరిశీలించి యీ కాలువను వెడల్పుచేసి 8 వ డిస్ట్రిబ్యూటరీ క్రిందనున్న ఆయకట్టు రైతుల నీటిసమస్యను తొలగించాలని ఆయన విజ్ఞప్తిచేశారు.



అనంతపురం పట్టణంలో యిటీవల డోబీఘాటాకు పురపాలక సంఘం ఛైర్మన్ శ్రీ ఏ. నారాయణ రెడ్డిగారు శంకుస్థాపన చేసినప్పటి చిత్రం. ఇందులోస్థానిక శాసన సభ్యులు శ్రీ డి. నారాయణ స్వామి మునిసిపల్ కమీషనరు శ్రీ శివశంకర్, యితర రజక కార్యకర్తలు వున్నారు.

టీవీలో ఈరోజు

ఉదయం 9 గంటలకు స్కూలు టెలివిజన్, రాత్రి 7 కు పాలు-చేలు, చివరికి మిగిలింది - నాటకం (రెండవ భాగం). తెలుగులో వార్తలు, నగరానికి బ్రిటిష్ రాణి రాకపై ఒక కార్యక్రమం. ఇండియన్ న్యూస్ రివ్యూ, చిత్రహార్, సమాచార్, కవికే ముఖీసే: పద్యపఠనం, జాతీయ సంగీత కార్యక్రమం - గులాం హైదర్ ఖాన్ కచేరీ, అంగ్లంలో వార్తలు.

దక్షిణ మధ్య రైల్వే

డివిజనల్ రైల్వేమేనేజర్ (బి.జి) కార్యాలయం,
కమర్షియల్ బ్రాంచి, సికింద్రాబాద్.

తేది: 11-11-1983

నోటిఫికేషన్

ఓడెల రైల్వేస్టేషన్ వద్ద టీ-స్టాలు కాంట్రాక్టును యిచ్చుటకై 18 నుండి 30 యేండ్ల వరకు వయసు గల షెడ్యూల్డు కులం మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థుల నుండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి. అభ్యర్థులు ఖాళీలిన పలమీన తాత్కాలిక కంపోజిట్ వార్షిక లైసెన్సు రుసుము మరియు సెక్యూరిటీ డిపాజిట్‌గా యీ క్రింది విధముగా వుండును.

క్రమ సంఖ్య	రైల్వేస్టేషన్ పేరు	కంపోజిట్ లైసెన్సు రుసుము	సెక్యూరిటీ డిపాజిట్
(1)	ఓడెల (భాజీపేట-బిలాస్ బిజి సెక్షన్ పైనున్నవి)	500.00	250.00

(2) దరఖాస్తులతో పూర్తి వివరములు అనగా, పేరు, వయస్సు, చిరునామా, విద్యార్హతలు, నివాసస్థలము, ఇదివరకటి కేటరింగ్/యితర అనుభవం, ఆర్థిక స్తోమత, కులం వివరాలు వగైరాలు తెలియజేస్తు సీలువేసిన కవరు నందుంచి

ది సీనియరు డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్,
బ్రాడ్‌గేజ్, దక్షిణ మధ్య రైల్వే,
సికింద్రాబాద్ - 500 371.

వారి చిరునామాకు 28-11-1983 (సోమవారం) నాడు లేదా అంతకుముందుగా చేరునట్లు పంపవలెను.

(3) కాంట్రాక్టుకు సంబంధించిన విధుల నిబంధనలకు సంబంధించిన పూర్తి వివరములను సీనియర్ డివిజనల్ కమర్షియల్ సూపరింటెండెంట్/బ్రాడ్‌గేజ్/ఎస్. సి. రైల్వే/సికిందరాబాద్ వారి కార్యాలయం నుండి రు. 5/- లను చెల్లించి ఏ పనిరోజునైనా ఆఫీసు పని వేళలలో పొందవచ్చును.

డివిజనల్ రైల్వే మేనేజరు [బిజి]
సికింద్రాబాద్

Pub 365/83-84

APPSC Advt. No.

ఏ. పి. ఎడ్యుకేషనల్ సర్వీసు నందు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలలో లెక్చరర్ల వుద్యోగాల యందు నియామకం - 1983

ఆంధ్ర ప్రదేశ్ ఎడ్యుకేషనల్ సర్వీసు నందు ప్రభుత్వ డిగ్రీ కాలేజీలలో లెక్చరర్ల ఉద్యోగాల యందు నియామకమునకు గాను 17-7-1983 నాడు జరిగిన వ్రాత పరీక్షకు హాజరై వుండి, యీ క్రింది రిజిష్టర్ నంబర్లు గల అభ్యర్థులు యీ క్రింద చూపిన సబ్జెక్టులకు ఓపెన్ టెస్టు (ఇంటర్వ్యూ) నకు తాత్కాలికంగా అనుమతింపబడిరి.

రిజిష్టరు నంబర్లు

(1) తెలుగు

41 211 212 237 265 565 635 676 735 815 865 1049 1069 1114 1146 1157 1199 1203 1213 1241 1300 1319 1321 1388 1427 1485 1489 1503 1591 1611 1627 1752 1792 1876 1978 1987 2046 2080 2092 2110 2148 2149 2186 2325 2405 2445 2869 2958 3162 3166 3170 3234 3306 3320 3350 3352 3354 3356 3378 3403 3498 3500 3549 3614 3689 3735 3743 3818 3912 4099 4104 4261 4293 4294 4368 4583 4605 4688 5093 5311 5372 5389 5604 మరియు 5640.

గమనిక: ఈ క్రింది రిజిస్టర్ నంబర్లు గల అభ్యర్థులు పి. జి. డిగ్రీ నందు 55% నకు పైబడిన మార్కులు/అన్‌లిమిటెడ్ మార్కు / 7-4-1983 నాటికి పొందిన ఎం. ఫిలాసఫీ / పి.హెచ్.డి / సి. జి. డిగ్రీ / రెగ్యులర్ గవర్నమెంట్ సర్వీసు నందు 3 యేండ్లకు మించి వుండే పరీక్షకు లోబడి ప్రవేశ మివ్వబడును.

రిజిస్టరు నంబర్లు

676 735 855 1146 1157 1319 1485 1752 1792 2445 3306 3356 3498 మరియు 3818.

(2) కెమిస్ట్రీ

333 525 718 785 969 1116 1281 1344 1447 1459 1464 1662 2055 2212 2352 2481 2937 2989 3029 3039 3223 4175 4251 4377 4995 5325 మరియు 5883.

గమనిక: రిజిస్టర్ నంబరు 1447 గల అభ్యర్థి యొక్క ప్రవేశం పి. జి. డిగ్రీ నందు 55% కంటే ఎక్కువ పొందివుంటే పరీక్షకు లోబడి వుంటుంది.

(3) పొలిటికల్ సైన్సు

16 17 27 43 59 163 228 251 258 260 309 395 496 555 630 772 823 866 1004 1046 1110 1126 1141 1150 1194 1243 1252 1410 1511 1667 1671 1784 1828 1984 2338 2389 2422 2671 2802 2837 2860 2960 2973 2995 3036 3353 3469 3475 3618 3629 3696 3713 3742 3756 3814 3843 3955 3978 4190 4212 4286 4351 4613 5006 5119 5245 మరియు 5487.

గమనిక: రిజిస్టర్ నంబర్లు 5006 మరియు 5119 గల అభ్యర్థుల ప్రవేశం పి.జి. డిగ్రీ నందు 55% కంటే ఎక్కువ పొందివుంటే పరీక్షకు లోబడి వుంటుంది.

(4) ఎకనామిక్స్

8 108 124 225 254 425 426 593 729 962 1037 1055 1123 1180 1229 1286 1347 1395 1542 1816 1925 1975 1982 1996 2005 2123 2201 2222 2266 2323 2501 2589 2616 2675 2824 2877 2928 2933 3040 3088 3169 3294 3333 3338 3467 3499 3644 3657 3738 3744 3885 3975 4010 4080 4181 4194 4236 4278 4541 4854 4862 4892 5336 మరియు 5450.

ఈ క్రింది రిజిస్టర్ నంబర్లు గల అభ్యర్థుల ప్రవేశం యీ క్రింది నిబంధనలకు లోబడివుంటుంది. 7-4-83 నాటికి వీరు పి.జి. డిగ్రీ నందు 55% కంటే ఎక్కువ పొంది వుండాలి/ఎం. ఫిల్/పి.జి. డిగ్రీ పొంది వుండాలి/జిల్లా పరిషత్ నందు పని ప్రభుత్వ సర్వీసుగా పరిగణించబడుతుంది.

రిజిష్టరు నంబర్లు

108 225 1123 1975 2222 2266 2501 2824 3333 3499 4080 మరియు 4892.

ఓరల్ పరీక్ష 25-11-1983 నుండి అటుపైన కమీషన్ కార్యాలయం హైదరాబాద్ వద్ద జరుపబడును. అనుమతింపబడిన అభ్యర్థులకు ఓరల్ పరీక్షకు సరియైన సమయం వగైరాలు వ్యక్తిగత నోటీసుల ద్వారా పంపబడినవి. విజయం పొందని అభ్యర్థుల నుండి పైన రిజిస్టర్ నంబర్లు లేని వ్యక్తుల వుత్తర ప్రత్యుత్తరాలు జరుపబడవు.

గమనిక: కామర్సు సబ్జెక్టు నకు చెందిన పరీక్షలు త్వరలో ప్రకటించబడును.

కార్యదర్శి

DIPR No.2045/Advt.I/C2/83

పాకిస్తాన్‌లో ప్రభుత్వవ్యతిరేక ఉద్యమానికి మరింత ఊపు

ఇస్లామాబాద్, నవంబర్ 17:
పాకిస్తాన్‌లో సైనిక పాలనకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమం మరింత బలపడుతోంది. ఇంతవరకూ ఈ ఉద్యమానికి దూరంగా ఉన్న జమాయితుల్- ఉలేమా-ఇ- పాకిస్తాన్ పార్టీ 18 వ తేదీ శుక్రవారం నుంచి ప్రత్యేకంగా సైనిక పాలకు వ్యతిరేకంగా సొంతంగా ఉద్యమం ప్రారంభించగలదని ఆ పార్టీ నాయకుడు షా అహ్మద్ నూరానీ కరాచీలో ప్రకటించారు.

ఆ రోజున నిరసన దినం పాటిస్తామని, మసీదులలో నిరసన సమావేశాలు జరుపుతారని ఆయన చెప్పారు. దీనితో 95 రోజులుగా సాగుతున్న ఉద్యమానికి మరింత మద్దతు లభించగలదు. ఈ పార్టీకి సింధ్‌లోని న్యూ సింధీలలో మంచి పలుకుబడి ఉంది. భారత్ నుంచి వలస వచ్చిన సింధీలను న్యూ సింధీలని పిలుస్తారు.

ప్రస్తుతం ఉద్యమం కొంత దన్నుతగ్గిందని సంతోషించ వద్దని, అది తుఫానుకు ముందు కనిపించే ప్రశాంతతేనని శ్రీ నూరాని అన్నారు. ఇప్పటికైనా వెంటనే ఎన్నికలు జరిపి ప్రజా ప్రతినిధులకు అధికారం బదిలీ చేసేందుకు అవకాశం లేకపోలేదని ఆయన అన్నారు. పార్టీ రహిత ప్రాతిపదికన ఎన్నికలు, జరపాలన్న ప్రభుత్వం ఉద్దేశాన్ని ఆయన విరాకరించారు. జమాయిల్- ఇ- ఇస్లాయి మతతత్వవాదులం అధికారంలోకి రావడానికి వేసిన ఎత్తే అది అన్నారు.

84 చివరలో మళ్లీ ఎఫ్-16 విమానాల సప్లయ్

1984 చివరనగాని 1985 ఆరంభంలో కాని మరో విడతగా ఎఫ్-16 విమానాలు పాకిస్తాన్‌కు అందగలవని "పాకిస్తాన్ టైమ్స్" పత్రిక తెలియచేసింది.

అమెరికా సప్లయ్ చేయడానికి అంగీకరించిన 40 ఎఫ్-16 యుద్ధ విమానాలలో ఆరు గత జనవరిలో పాకిస్తాన్‌కు చేరాయి. ఇవిగాక ఇతర యుద్ధ సామగ్రి కొనడానికి అమెరికా 3.2 బిలియన్ డాలర్ల ఋణంగా ఇస్తోంది.

పాక్‌లండ్ సార్వభౌమాధికారం: చర్చకు తావులేదట

ఐక్యరాజ్యసమితి, నవంబర్ 17
ఫాక్లండ్ (మల్వినాస్) దీవుల సార్వభౌమాధికారంపై చర్చకు అంగీకరించేది లేదని సమితి సర్వసభ్య సమావేశానికి బ్రిటన్ స్పష్టం చేసింది.

ఏవో ఖాళీ దీవుల గురించిన తగాదా కాదిది. అక్కడి ఉండే ప్రజలను అలక్ష్యం చేయడాలం. వారిపూర్వీకులు కూడా అక్కడ జీవించారనేదిమరువలేము. వారిని కాదని దానిభవిష్యత్తుపై చర్చలు జరపడం అసాధ్యం. అర్జెంటైనా వారికి గల స్వయం నిర్ణయాధికారం, ఫాక్‌లండ్ వాసులకు కూడా ఉందని అర్జెంటైనా గుర్తించాలి అని బ్రిటన్ రాయబారి సర్ జాన్ థాంసన్ స్పష్టం చేశారు.

హిందూపురం సూపర్ స్పిన్నింగ్ మిల్లు కార్మికులు ముఖ్యమంత్రి సహాయనిధికిగాను రు. 45909ల చెక్కును శాసన సభ్యుడు శ్రీ పి. రంగనాయకులకు సమర్పిస్తున్న దృశ్యం. మిల్లు కార్మిక సంఘం నాయకులు శ్రీయుతులు జాన్ భాస్కర్, జి. శ్రీనివాసులు, దానప్ప, వెంకట రాముడు, నారాయణప్ప, లక్ష్మీనారాయణ తదితరులు ఈ ఫోటోలో ఉన్నారు.

హరిజనులపై పోలీసుల దౌర్జన్యం

(ఆంధ్రపత్రిక ప్రతినిధి)
హైదరాబాద్, నవంబర్ 17:
తూర్పు గోదావరి జిల్లా ముమ్మిడివరం తాలూకా తాజే లంక గ్రామంలో అగ్రకులాల మద్దతుతో ఈ నెల 2 వ తేదీన పోలీసులు ఆ గ్రామం లోని 38 మంది హరిజనులను చితగ్గొట్టారనీ, ఈ సంఘటనపై న్యాయ విచారణ జరిపించాలని భారత రిపబ్లికన్ పార్టీ ప్రధాన కార్యదర్శి శ్రీమతి జె. ఈశ్వరీబాయ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

తాజే లంక గ్రామంలో వాస్తవ పరిస్థితులను తెలుసుకొనేందుకు శ్రీమతి ఈశ్వరీబాయ్, రిపబ్లికన్ పార్టీ ఉపాధ్యక్షుడు శ్రీ బి. హెచ్. తిరుపతి, మాజీ శాసన సభ్యుడు శ్రీ బి. వి. రమణయ్య, న్యాయవాది శ్రీ ఎన్. ఎం. రుషి, సాంఘిక సేవా కారకర్త శ్రీ కె. సత్యం ఈ నెల 8 వ తేదీన ఆ గ్రామం వెళ్ళివచ్చారు.

తాజే లంక గ్రామంలో 20 ఎకరాల విస్తీర్ణం గల కొనలంక భూమిని 1976 నుండి 42 హరిజన కుటుంబాలు సాగు చేసుకొంటూ భూమి శిస్తు ప్రభుత్వానికి చెల్లిస్తూ, వలసాయాన్ని అనుభవిస్తున్నారు.

ఆ భూమి హరిజనుల ఆధీనంలో ఉంచే ఆ భూమి నుండి హరిజనులను ఖాళీ చేయించవలదని ప్రభుత్వం 1978 లో ఉత్తర్వులు జారీ చేసింది. అయితే పందాయతీ ఎన్నికల్లో తనకు మద్దతు ఇవ్వలేదనే మిషతో, అసూయతో అగ్ర కులానికి చెందిన శ్రీ అబ్బిరెడ్డి నాగేశ్వరరావు రెవెన్యూ అధికారులను లొంగదీసుకొని ఆ భూమికి లోట రామస్వామి పి.సి.ఎస్. సొసైటీ సభ్యుల పేర పట్టాలు పొందినట్లు శ్రీమతి ఈశ్వరీబాయ్ మంగళవారం ఇక్కడ పత్రికా ప్రతినిధుల సమావేశంలో చెప్పారు.

ఈ లంక భూమిని సాగుచేసుకొనే హరిజనులను భూమి నుండి తొలగించవద్దని 1981 లో అప్పటి ముఖ్యమంత్రి కీలుపుదల ఉత్తర్వు జారీచేశారు.

ఇదిఇలా ఉండిగా ఈ ఏడాది అక్టోబర్‌లో హఠాత్తుగా రెవెన్యూ అధికారులు

అగ్రకులాల వట్టాదారులకు ఈ భూమిని స్వాధీనం చేయబోగా, హరిజనులు హైకోర్టులో పిటీషన్ వేసి స్టే ఉత్తర్వు తెచ్చుకున్నారు.

అక్టోబర్ 23 వ తేదీ నుండి ఆ గ్రామంలో పోలీస్ కాంప్ ఏర్పాటు చేశారు. ముమ్మిడివరం పోలీస్ స్టేషన్ హెడ్ కానిస్టేబుల్ హైకోర్టు ఇచ్చిన స్టే ఉత్తర్వును ఒక హరిజనుడి నుండి గుంజుకొని చింపి వేయబోగా హరిజనులు దానిని నిరోధించారు. దీనిని సాకుగా తీసుకొని అప్పుడు డ్యూటీ లేని ఆ హెడ్ కానిస్టేబుల్ హరిజనులను తన లాఠీతో చితగ్గొట్టాడని శ్రీమతి ఈశ్వరీబాయ్ తెలిపారు. దానితో పోలీసు బృందం హరిజనుల ఇళ్ళపైబడి అడ, మగ తేడా లేకుండా 20 మంది మహిళలను, 18 మంది పురుషులను విచక్షణా రహితంగా కొట్టి, ఈ నెల 2 వ తేదీ నుండి 6 వ తేదీ వరకు పోలీస్ లాకప్‌లో పెట్టారని ఆమె తెలిపారు.

ఆ గ్రామానికి పోలీసులను పంపలేదని తహసిల్దార్ చెప్పారనీ, ఈ సంఘటన గూర్చి తమకు తెలియనే తెలియదని తహసిల్దార్, అమలాపురం డి. ఎస్. పి. చెప్పారని ఆమె అన్నారు.

ఈ సంఘటనకు బాధ్యులైన రెవెన్యూ పోలీస్ అధికారులను సస్పెండ్ చేయాలనీ, పోలీస్ కిక్కెట్‌ను తొలగించాలని అలంక భూమిని భూమి లేని హరిజన పేదల పేరిట పట్టాలు ఇవ్వాలని ఆమె ప్రభుత్వాన్ని కోరారు.

ఒబెరాయ్‌కి అవార్డు

న్యూయార్క్, నవంబర్ 17
ఒబెరాయ్ హోటళ్ళ అధ్యక్షుడు, స్థాపకుడు శ్రీ ఎం.ఎఫ్. ఒబెరాయ్‌కి 1983వ సంవత్సరానికి "మాన్ ఆఫ్ ది వర్ల్డ్" అవార్డు ప్రదానం చేయబడింది. అంతర్జాతీయ హోటళ్ళ సంఘం వార్షిక సమావేశం యీ ఏడాది ఉత్తమ హోటల్ యజమానిగా ఆయనకి బహుమతినిచ్చింది.

శ్రీ ఒబెరాయ్ వయస్సు 83 సం॥లు. భారత్‌లో హోటల్ పరిశ్రమ అభివృద్ధికి ఆయన మూలపురుషుడు. సోమవారం యిక్కడి జరిగిన 68వ వార్షిక హోటల్ - హోటల్ రెస్టారెంట్ షోలో ఆయనకు క్రిస్టల్ ట్రోఫీ అవార్డు అందజేయబడింది.

అమెరికాలోని మూడు ప్రధాన నగరాలలోను, లండన్‌లోను ఒబెరాయ్ హోటళ్ళు ప్రారంభించాలనుకుంటున్నట్టు శ్రీఒబెరాయ్ తర్వాత పత్రికా గోష్ఠిలో ప్రకటించారు.

హైగె ప్రభుత్వానికి బి. జె. పి. మద్దతు: అద్వానీ హామీ

న్యూఢిల్లీ, నవంబరు 17:
కర్నాటకలో జనతా పార్టీ ప్రభుత్వానికి భారతీయజనతాపార్టీ మద్దతు కొనసాగుతుందని బి. జె. పి. ప్రధాన కార్యదర్శి ఎల్. కె. అద్వానీ అన్నారు.

అక్కడ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కాంగ్రెస్-ఐ అడుతున్న నాటకం కొనసాగుతుందా తమ పార్టీ చూస్తుందని విలేకరుల సమావేశంలో చెప్పారు. ఏ రాష్ట్రంలోనైనా ప్రభుత్వాలను పడగొట్టడాన్ని తమ పార్టీ వ్యతిరేకిస్తుందని ఆయన అన్నారు. జమ్మూ-కాశ్మీర్‌లోనైనా సరే అలా జరగరాదన్నారు.

జనతాపార్టీ అసోసియేట్ సభ్యుడు శ్రీ సి. బైరేగౌడకు పార్టీ పిరాయించి కాంగ్రెస్ (ఐ)లో చేరడానికి రూ 3 లక్షలు ఇం. కాం. ప్రతిపక్షనాయకుడు శ్రీ వీరప్ప మొయిలీ ఇరవదంపై దర్యాప్తు జరిపించవలసిందిగా, కోరుతూ రాష్ట్ర పరిషత్ ప్రధానికిరాష్ట్రపతి కర్నాటక ముఖ్యమంత్రి శ్రీ రామకృష్ణ హెగ్డే బెంగుళూరులో అన్నారు. శ్రీ బైరేగౌడ సోమవారంనాడు ఆ నోట్ల కట్టలను ప్రదర్శించడమేగాక తనకు ప్రధాని మధ్య జరిగిన సంభాషణను రికార్డు చేసిన టేపులను కూడా వినిపించారు.

తమ ప్రభుత్వాన్ని పడగొట్టేందుకు కాంగ్రెస్ [ఐ] అన్ని విధాల ప్రయత్నిస్తోందని ప్రధాని హెగ్డే ఆరోపించారు. బైరేగౌడకిచ్చిన డబ్బు ఢిల్లీలోని స్టేట్‌బాంక్ ఆఫ్ ఇండియా బ్రాంచి నుంచి డ్రా చేశారని అన్నారు.

కార్పొరేషన్ పి.ఆర్.వో.

హైదరాబాద్, నవంబర్ 17:
నగర కార్పొరేషన్ కొత్త పాలకవర్గం అధ్యక్షులుగా శ్రీ ఆర్. సత్యనారాయణ ఇటీవల ఎన్నికయిన విషయం తెలిసిందే. ఆయన తమ పి.ఆర్.వో. గా ఎ. సత్యనారాయణ అనే ఉద్యోగిని నియమించారు.

9 వ తరగతి తెలుగు పాఠ్యగ్రంథాలెక్కడ?

సత్తుపల్లి, నవంబరు 16: సత్తుపల్లి ప్రాంతంలో పాటశాల విద్యార్థులకు ఇంత వరకు 9 వ తరగతి తెలుగు పాఠ్య పుస్తకములు సప్లయి చేయలేదు. ఈ విషయములో విద్యార్థుల తల్లిదండ్రులు తీవ్రమైన ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. పుస్తకములు సప్లయి చేయలేక సత్తుపల్లి ప్రాంతంలో 9 వ తరగతి పాఠ్యాంశాలు పూర్తిగా రద్దు చేయబడినవి. స్వతంత్ర భారత చరిత్రలో ఇంతవరకు ఎన్నడూ జరుగలేదు. ఈ ప్రాంతంలో 9 వ తరగతి తెలుగు పుస్తకం ఎలా ఉంటుందో చూసిన ఉపాధ్యాయులు కాని, విద్యార్థులు కాని ఎవ్వరూ లేరు. ఒకవేళ అటూ ఇటూ ఈ సంవత్సరం లోపల సప్లయి చేసినా దానివల్ల ప్రయోజనం శూన్యం. విద్యార్థులకు జరిగిన ఈ నష్టాన్ని ప్రభుత్వం ఏ విధంగా భర్తీ చేస్తుందో ప్రజలకు సంజాయిషీ చెప్పుకోవాలి. ప్రభుత్వోద్యోగుల పదవీ విరమణ వయస్సు, కనీస జీతాలు రద్దు, జిల్లా పరిషత్తులలో అధికారం చేజిక్కించుకోవాలని, సంజాయితీలు పట్టం కూర్చు మొదలైన విన్యాసాలు చేయటంలో ప్రభుత్వం చూపించిన శ్రద్ధ విద్యార్థులకు పాఠ్య పుస్తకాలు సప్లయి చేయటంలో చూపించక పోవటం చాలా శోచనీయమైన విషయం.

తెలుగుదేశం, తెలుగు యువత, తెలుగు మహిళ, తెలుగు బాల మొదలైన తెలుగు పేర్లు పెట్టుకుని కాలం వెళ్ళబుచ్చుతూ తెలుగు పాఠ్య పుస్తకాలు సప్లయి చేయలేక పోవటం ఈ రాష్ట్ర ప్రజల దుర్గతి మాత్రమే అని చెప్పుకోవాల్సి వస్తుంది.

(కె)

బాలల చలన చిత్రోత్సవాలు: డా. శాంతారామ్

కలకత్తా, నవంబరు 16: బాలల చలన చిత్ర ఉత్సవాల ద్వారా జాతీయ సమైక్యత సాధించవలసిన అవసరాని బాలల చలన చిత్ర సంఘం అధ్యక్షుడు డా. వి. శాంతారామ్ చెప్పారు.

ఈ ఉత్సవంలో నవయువకి సంఘం ఉండడం జాతీయ సమైక్యతకు దోహదం చేస్తున్నదన్నారు. ఇందు పాల్గొన్న నవయువతి తాను ఒకే కుటుంబ నికిచెందిన వారమన్న అభిప్రాయాన్ని పెంపొందించుకున్నారని శ్రీ శాంతారామ్ పత్రికా విలేకరుల గోష్ఠిలో వివరించారు.

తమ తమ రాష్ట్రాలకు వెళ్లి జాతీయ సమైక్యతా సందేశాన్ని అందజేయడానికి వారు బద్ధకంకణులయి వున్నారు.

నేడు 58 వ రోజు
రోజూ 3 ఆటలు
2-30 6-00 9-00
శృంగారమంత్రి
సుదర్శన్ 70 ఎంఎం
ఏ/సి- హైదరాబాద్
కిన్నెరసాని
ఏ/సి
రోజు ఉదయం ఆట
విజయభాస్కర్
భద్రాచలం
బాలకృష్ణ ఏ/సి -కరీంనగర్

నేడు 64 వ రోజు
రోజూ 3 ఆటలు
2-30 6-00 9-00
ధర్మాత్ముడు
అమర్
చిలకలగూడ
సీతారామ
ఏ/సి—వరంగల్
- నైజాం: శ్రీ కాయికృష్ణ

ఆలిండియా ప్రీమియర్
నేడే బ్రహ్మాండమైన విడుదల
అమితాబ్ అత్యద్భుతంగా నటించిన చిత్రం!
AMITABH BACHCHAN
ZEENAT AMAN
RANDHIR KAPOOR
TINA MUNIM
PREM CHOPRA
RAMESH BEHL'S
PUKAR
R. D. BURMAN GULSHAN BAWRA
"పుకార్"
॥ అమితాబ్‌బచ్చన్, జీనత్‌అమన్, రందీర్‌కపూర్, టీనామునీం, ప్రేమ్‌చోప్రా,
నేటి నుండి ఆదివారం వరకు రోజు 4 ఆటలు,
పర్వీన్ 70 ఎంఎం 11-15 2-30 5-45 9-00
రాయల్ శ్రీరమణ అల్కా విమల్ షామ్ మంజు
11-15 2-30 5-45 8-45
స్కైలైన్ కమల్ షమా యశోధర అంబా రాజాడీలక్స్
11-45 3-00 6-15 9-15

అడ్వాన్స్ బుకింగ్ ముమ్మరంగా సాగుతున్నది. ఉ. 11 నుండి 1 గం, వరకు. &సా. 4 నుండి 5-30 వరకు. ముందుగా బుక్ చేసుకోండి. —వందనా రిలీజు

రేపే ఉదయం ఆటతో బ్రహ్మాండమైన విడుదల!
రేపు మరియు ఆదివారం వరకు రోజూ 4 ఆటలు
తారకప్రభు ఫిలిమ్స్ సమర్పించు,
తెలుగు చిత్ర కర్ణధార్
దాసరి నారాయణరావు
కర్తవ్యం
సంగం ఏ/సి-హైదరాబాద్ | తిరుమల 70 ఎంఎం ఏ/సి-ఛాదర్‌ఘాట్ | మిరా డీలక్స్ ఏ/సి-హైదరాబాద్ | శోభన బాలానగర్
ఉ. 11-00 2-15 6-00 9-00
అలంకార్ ఏ/సి-సికింద్రాబాద్ | సత్యం 70 ఎంఎం ఏ/సి-అమీర్‌పేట | కోణార్క్ 70ఎంఎం ఏ/సి-మిర్యాలగూడ | రాజ్యలక్ష్మి ఏ/సి-ఉప్పల్ | శ్రీదేవి ఏ/సి-చిలకలగూడ
11-45 3-00 6-45 9-30
రాధిక ఏ/సి- కాప్రా | వెంకటరమణ 70 ఎంఎం కాచిగూడ - రోజూ ఉ. 10-30 గం॥ | శ్రీ గిరిజ ఏ/సి-వరంగల్ | శ్రీదేవి ఏ/సి-చూసుమర్రికొండ
— శ్రీ లింగరాజ వాయాచిత్ర.



ప్రకాశం బ్యారేజి దిగువనగల పెడ్లన్లాయిస్‌కి పగుళ్లుపడినదృశ్యం